


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-2-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 07 పేజీలు: 12 వెల: 6.50






7-2Pg3exHMNWJQEV 3 ONG_7-2Pg3exHMNWJQEV.qxd 07/Feb/26 12:54 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు

fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-2-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 07 పేజీలు: 12 వెల: 6.50


## చర్చలు విఫలమైతే బలప్రయోగమే

9లో

## కీలక వడ్డీరేట్లు యధాతథం: ఆర్బీఐ గవర్నర్

# ఎపిలో 3 విద్యుత్ డిస్కంలకు రూ.24,420కోట్ల నష్టం

## ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ ప్రశ్నకు కేంద్రం జవాబు

**విజయవాడ,ఫిబ్రవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని 3 డిస్కంలకు 2025 మార్చి 31 నాటికి రూ.29,420 కోట్ల నష్టాలు ఉన్నట్లు కేంద్ర విద్యుత్తుశాఖ సహాయమంత్రి శ్రీపాద యశోనాయక్ తెలిపారు. అప్పటికి డిస్కంల అప్పులు రూ.77,583 కోట్ల మేర ఉన్నట్లు చెప్పారు. లోక్ సభలో అడిగిన ఒక ప్రశ్నకు ఈ మేరకు ఆయన సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలోని డిస్కంల సగటు సరఫరా, వాణిజ్య నష్టాలు 7.87 శాతం ఉన్నట్లు చెప్పారు. 2021 జులైలో రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం ని ప్రారంభించారు. దీన్ని అనుసరించి 28 రాష్ట్రాల్లోని 45 డిస్కంలకు స్మార్ట్ మీటరింగ్ పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి 1 నాటికి దేశ వ్యాప్తంగా 4.19 కోట్ల స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏపీలో 56,08,846 మీటర్లకు గాను 22,88,414 మీటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో 20202024 మధ్య కాలంలో 1,629 బస్సు ప్రమాదాలు జరిగినట్లు కేంద్ర రహదారి, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ప్రైవేట్ బస్సు ప్రమాదాల పై ఏలూరు లోక్‌సభ సభ్యుడు పుట్టా మహేష్‌కుమార్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులు ఇచ్చారు. ఇదే సమయంలో దేశ వ్యాప్తంగా 58,987 ప్రమాదాలు జరిగినట్లు చెప్పారు.ఏపీలో గత 6 ఏళ్లలో 3,443 కిలోమీటర్ల నేషనల్ హైవేల నిర్మాణం జరిగిందని మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్రంలో కొత్తగా 34 టోల్ ప్లాజాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఇదిలా ఉండగా మరోవైపు జాతీయ రహదారి విస్తరణ మొదట ప్రతిపాదనల ప్రకారం మల్కాపురం నుంచి విజయవాడ శివారులోని గొల్లపూడి దగ్గర పశ్చిమ బైపాస్ వరకు ఇప్పుడు ఉన్న 226 కిలోమీటర్లు 4 లైన్ల నుంచి 6 లైన్లుగా విస్తరించాలి. దీనికి రూ.8 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసి, డీపీఆర్ సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గొల్లపూడి వరకు కాకుండా అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు క్రాస్ అయ్యే కంచికచర్ల వరకే విస్తరించే ప్రతిపాదనను హైవే అథారిటీ అధికారులు లేవనెత్తారు.



శుక్రవారం అండర్-19 వన్‌డేలో ఇంగ్లండ్‌పై గెలిచిన భారత్ జట్టు విజయోత్సవ హేల

# అండర్-19 వన్డే వరల్డ్ కప్ భారత్‌దే

### ఆరోసారి గెలిచిన ఇండియా

### 80 బంతుల్లోనే 175 పరుగులు తీసిన వైభవ్ సూర్యవంశీ

### 2022లోనూ ఇంగ్లండ్ జట్టును ఓడించి టైటిల్‌ను సాధించిన భారత్



**న్యూఢిల్లీ:** అండర్ 19 ప్రపంచకప్ 2026లో టీమిండియా విజేతగా నిలిచింది. అద్వితీయమైన ప్రదర్శనతో ఆరో టైటిల్‌ను ముద్దాడింది. ఇంగ్లండ్‌తో గురువారం జరిగిన ఫైనల్లో సమష్టిగా రాణించిన భారత్ 100 పరుగుల తేడాతో గెలుపొం దింది. బ్యాటింగ్‌లో వైభవ్ సూర్యవంశీ, బౌలింగ్‌లో

>>2

## ప్రవాసాంధ్రుల కోసం కొత్త బీమా పథకం



### విదేశాల్లో పనిచేస్తున్న తెలుగువారికి ఆర్థికభద్రత లక్ష్యం: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఫిబ్రవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** విదేశాలల్లో ఉండే ప్రవాసాంధ్రులకు అండగా ఉండేందుకు కొత్త బీమా పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చినట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు.సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా ప్రవాస ఆంధ్రా భరోసా పేరిట ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. విదేశాల్లో పనిచేస్తున్న ఆంధ్రులకు ఆర్థిక భద్రత, పూర్తి భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు.ఇది ప్రవాసాంధ్రుల కుటుంబాలకు భీమా తో ధీమాను, భరోసాను అందించి రక్షణ కవచంలా పనిచేస్తుంది. ఈ పథకం ద్వారా ఉద్యోగం, విద్య లేదా వ్యాపారం కోసమైనా విదేశాలకు వెళ్లిన ఆంధ్రప్రదేశ్ నివాసితులకు బీమా రక్షణ లభిస్తుంది. ప్రవాసాంధ్ర భరోసా భీమా పథకం ప్రధాన లక్ష్యం ఇదే ముఖ్యంగా, విదేశాల్లో చదువుకునే వారికి, పని చేసేవారికి ఊహించని ఆకస్మిక సంఘటనలు ఎదురైనప్పుడు, వారి మరణం సంభవించినప్పుడు ప్రవాసాంధ్రుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా నివారించడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం. పథకంలో నమోదైన వ్యక్తికి ప్రమాదవశాత్తు మరణం సంభవించినా లేదా శాశ్వత అంగవైకల్యం ఏర్పడినా, వారి కుటుంబానికి రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం ఇస్తారు. ఈ పథకం పొందటానికి వీరే అర్హులు ఇది రాష్ట్ర

>>2

# ఇక డిజిటల్ పాస్‌బుక్‌లు



రైతులకు పాస్‌బుక్‌లు అందచేస్తున్న సిఎం చంద్రబాబు

### రైతుల భూములకు పూర్తి భద్రత

### 2027 జూన్‌లోపే పోలవరం పూర్తి చేస్తాం

### ఉద్యానహబ్‌గా రాయలసీమ

### నేను 1995 నాటి చంద్రబాబునే: ముఖ్యమంత్రి

**ఎమ్మిగనూరు క్రైం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** రైతుల భూములకు సంపూర్ణ భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కు ఎవరైనా భంగం కలిగిస్తే తాట తీస్తానని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చ రించారు. ఎమ్మిగనూరు మండలం కలుగట్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మీ భూమిమీ హక్కు కార్యక్రమంలో భాగంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన విస్తృతంగా ప్రసంగించారు. రాజముద్రతో, విశిష్ట భద్రతా ఫీచర్లతో కూడిన భూ యాజమాన్య పత్రాలను రైతులకు అందించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. భూమి రైతుకు నమ్మకం, విశ్వాసం, అమ్మతో సమానమని ముఖ్యమంత్రి అన్నారు. తాతలు, తండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములపై ఎవరూ అక్రమంగా హక్కు చెలాయించకుండా భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గతంలో భూ రికార్డులను తారుమారు చేసి రైతులను ఇబ్బందులకు గురి చేసిన ఘటనలు చోటుచేసుకున్నాయని విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా వివాదాస్పద భూములపై పెత్తనం చేయడానికి ప్రయత్నాలు జరిగాయని ఆరోపిస్తూ, ఆ చట్టాన్ని రద్దు చేసి పారదర్శక వ్యవస్థను అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం క్యూఆర్ కోడ్ సహా పలు భద్రతా ఫీచర్లతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నామని

>>2

## వెంకన్న లడ్డూ నెయ్యి బాత్‌రూమ్ రసాయనాలతో తయారీ?

తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై గత ప్రభుత్వంపై ముఖ్యమంత్రి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల పాలనలో శ్రీవేంకటేశ్వర స్వామి వారి ప్రతిష్టను దెబ్బ తీసేలా అపవిత్ర పనులు చేశారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా భక్తులు ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదం తయారీలో రసాయనాలతో కూడిన కల్తీ నెయ్యిని వాడటం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి నాణ్యతపై వివరిస్తూ, బాత్రూంలను శుభ్రపరిచేందుకు ఉపయోగించే ప్రమాదకరమైన రసాయనాలతో ఆ నెయ్యిని తయారు చేయించారని ముఖ్యమంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల పాటు ఇలాంటి కల్తీ నెయ్యితోనే

>>2

## జగన్ పర్యటనలో అపశ్రుతి ఇద్దరు మృతి

**విజయవాడ.ఫిబ్రవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ అధినేత జగన్ ఇబ్రహీంపట్నం పర్యటనలో అపశ్రుతి చోటు చేసుకుంది. ఆయనను చూసేందుకు వచ్చిన ఒక యువ కార్యకర్త, నాయకుడు మరణించారు. ఇబ్రహీంపట్టణంలో జోగి రమేష్‌ను పరామర్శించేందుకు ఆయన వచ్చారు.ఈ కార్యక్రమానికి వచ్చిన వైఎస్సార్సీపీ నాయకుడు డి. రాంబాబు జోగి ఇంటి సమీపంలో మృతి చెందాడు. జగన్ ఇబ్రహీంపట్నం పర్యటన దృష్ట్యా జోగి రమేష్ ఇంటికి వెళ్తున్న రాంబాబు ఇంటి సమీపంలోనే పల్స్ పడిపోయి కుప్పకూలాడు. సమీప ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధరించారు. ఇబ్రహీంపట్నంలోని చిల్లకల్లు వైఎస్సార్సీపీ గ్రామ అధ్యక్షుడిగా డి. రాంబాబు ఉన్నారు. ఈ విషయంపై టీడీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని,రాంబాబు హృద్రోగ సమస్యతో ఉన్నారని,జగన్‌పై అభిమానం కార్యక్రమానికి వచ్చారని వైకాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. రాంబాబు ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నామని,ఆయన కుటుంబానికి అండగా నిలుస్తామని తన్నీరు తెలిపారు.ఇక జగన్ వస్తున్నారనే ఉత్సాహంతో బైక్ పై స్టంట్ చేస్తూ రోడ్డుపై బార్ గేట్ ను గుద్దుకుని ఒక యువకుడు మృతి చెందారు.అతన్నియువకుడు భార్గవ్ గా గుర్తించారు.ఇబ్రహీంపట్నం కొత్తగేట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు

>>2



శుక్రవారం అవగాహన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి

# స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు నిర్మాణమే లక్ష్యం

### ప్రతి ఉద్యోగి భాగస్వామికావాలి: మంత్రి డోలాబాల వీరాంజనేయస్వామి

**విజయవాడ,ఫిబ్రవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047లక్ష్యసాధనలో ప్రతి ఉద్యోగి భాగస్వాములవ్వాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, స్వర్ణ వార్డు స్వర్ణ గ్రామ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శుక్రవారం జిల్లా, మండల, స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు అధికారులకు, అర్బన్ స్వర్ణ వార్డు అధికారులకు రెండు రోజుల అవగాహన కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగుల, సీనియర్ సిటిజన్ల సంక్షేమ, స్వర్ణ గ్రామ,వార్డు శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మంత్రి మాట్లాడుతూ స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు, స్వర్ణ మండల, స్వర్ణ జిల్లాల ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడమే లక్ష్యమని అని అన్నారు. ముఖ్యమంత్రి నారా

>>2

## మచిలీపట్నం పోర్టు అనుసంధాన హైవేకి

# 573 కోట్లు మంజూరు

### విజయవాడ-మచిలీపట్నం ఎన్‌హెచ్65 ఆరులేన్లుగా విస్తరణ: కేంద్రమంత్రి గడ్కరీ



**విజయవాడ.ఫిబ్రవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్‌హెచ్ నెట్‌వర్క్ అభివృద్ధికి నిరంతర నిధులు కేటాయిస్తున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పార్లమెంటులో తెలిపారు.తన సామాజిక మాధ్యమంలోను కీలకం ఈ విషయం వెల్లడించారు. మచిలీపట్నం పోర్టుకు ఎన్‌హెచ్ 65, ఎన్‌హెచ్ 216 జంక్షన్ నుంచి ఆరు వరుసల రోడ్డు నిర్మాణానికి రూ.573.77 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ట్వీట్‌లో నితిన్ గడ్కరీ వివరించారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా ఫ్రైట్ టర్న్‌అరౌండ్ టైమ్ సహా ట్రాఫిక్ కంజెస్టన్ తగ్గుతుందని కేంద్రం వెల్లడించారు. విజయవాడ వైపు నుంచి వెళ్లే వాహనాలు నేరుగా మచిలీపట్నం పోర్టుకు రాకపోకలు సాగించేందుకు వీలుగా అనుసంధాన హైవే నిర్మాణానికి రూ.573.77 కోట్ల మేర నిధులు మంజూరయ్యాయి. దీంతో 8 కి.మీ. మేర ఆరు వరుసలతో దీనిని నిర్మించనున్నారు. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వశాఖ (మోర్త్)

>>2



## ఇస్లామాబాద్‌లో భారీ పేలుడు

9లో

### 31మందిపైగా దుర్మరణం

### 160మందికిపైగా గాయాలు

వార్త

ఆపదలు రెండు రకాలు. ఒక రకం మనకు దురదృష్టాన్ని తెచ్చిపెడితే, ఇంకోరకం ఇతరులకు అదృష్టాన్ని ఆర్జించిపెడుతుంది.

-ఆంబ్రోస్ బియర్స్

# కాలుష్యం కట్టడికి దారేది?

పంచభూతాలు కాలుష్యమౌతున్న ఈ రోజుల్లో ఊరేమిటి? పేరేమిటి ఎక్కడైనా కాలుష్యమే. ఇటీవలి కాలం వరకు దేశ రాజధాని న్యూఢిల్లీ కాలుష్యం గురించి బాగావినపడేవాళ్లం. అంతకుమించిన కాలుష్యం హైదరాబాద్ లో ఉందంటే నమ్మాల్సిందే. ఢిల్లీ కాలుష్య లెక్కలు ఢిల్లీవి. హైదరాబాద్ లో లెక్కలు హైదరాబాద్ వి. జల, వాయు, నీటి కాలుష్యాలతో పోటీ పడిన చాలా విషయాలు ఆశ్చర్యం గొల్పుతాయి. దక్షిణ భారతదేశంలో హైదరాబాద్ ఇప్పుడు కాలుష్య రాజధానిగా నిర్ధారితమైంది. ముంబయి నగరంతో పోల్చిచూసుకున్నా తెలంగాణలో పారిశ్రామికకాలుష్యం గురించిన హెచ్చరికలు బాగా వెలుగు చూస్తున్నాయి. గత రెండు మూడేళ్లుగా జంట నగరాల్లో కాలుష్యం ఈప్రాంత ప్రజల ఆరోగ్యాలను కబళిస్తోంది. ఆరోగ్యపరమైన వాతావరణం కోసం ప్రభుత్వాలు పరిశ్రమల తరలింపు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ వార్తలు వినిపిస్తున్నా వాటికి నిర్దిష్టమైన రూపం వెలుగు చూడలేదు. హైదరాబాద్ నగరంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు బాగా పడిపోవడంతో తీవ్ర వాయు కాలుష్య సంక్షోభంలో అల్లాడుతోంది. గత యేడాది ఈ రోజుల్లోనే అనేక ప్రాంతాలలో గాలి నాణ్యతా సూచి (ఏక్యూ) 150కి దాటింది. పిఎం 2.5, పిఎం 10, నైట్రోజన్ ఆక్సైడ్ల హానికర కాలుష్య కారకాల సాంద్రతలు బాగా పెరిగాయి. కొన్ని ప్రాంతాలలో ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన పరిమితుల కన్నా100రెట్లు అధికంగా హానికర కాలుష్యంనగరమంతా వ్యాపించి ఉంది. క్షీణిస్తున్న గాలి నాణ్యత కారణంగా శ్వాసకోశ వ్యాధుల తీవ్రత పెరిగింది. నగరమంతటా శ్వాస రోగగ్రస్తుల సంఖ్య తక్కువేమీ కాదు. పైగా వారికి దీర్ఘకాలిక దగ్గు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కేసులు విపరీతంగా పెరిగాయి. యేడాది పొడవునా కాలుష్యస్థాయి పెరిగితే అందులో శీతాకాలంలో అనారోగ్య ప్రభావాన్ని తీవ్రతరమౌతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రమాణాల కంటే రెట్టింపు స్థాయిలో సూక్ష్మ ధూళికణాలు వ్యాప్తి చెందినందున ప్రధాన ట్రాఫిక్ కారిడార్లన్నీకాలుష్య కేంద్రాలుగా మారిపోయాయి. ఢిల్లీ, ముంబయి వంటి నగరాలతో పోల్చి చూసినా గాలి నాణ్యతను బట్టి కాస్త మెరుగ్గా ఉండనిపించినా ఎప్పుడు ప్రమాదకర పరిస్థితిని సమీపిస్తుందోనని కాలుష్య నియంత్రణ మండలిఆందోళన పడ్డది. ఈ మధ్య కాలంలో హైదరాబాద్ లో నిర్వహించిన 'ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్' సదస్సులో విడుదల చేసిన నాణ్యతా గణాంకాలు నగర వాసులనుఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల మేరకు 40మైక్రోగ్రాములు ఉండాల్సిఉంది. కానీ హైదరాబాద్ లో 82 నుంచి 88 ఎంజీల వరకు ఉంటోంది. రెట్టింపు కాలుష్యాన్ని పీలుస్తున్నామన్న మాట. కేంద్ర కాలుష్య మండలి పరిమితి60ఎంజీతో పోల్చిచూస్తే హైదరాబాద్ లో 35 శాతం అధిక కాలుష్యం ఉంది. గతంలో ఒక్కరోజు కూడా గాలినాణ్యతా సూచీలు(ఏక్యూఐ)సంతృప్తి స్థాయిలో ఉన్న దాఖలాలు లేవు.స్వచ్ఛమైన గాలి పీలుస్తామనుకున్న సందర్భాలు లేవు. ఈ యేడాది అనవరతంలో పిఎం-10 స్థాయి గరిష్టంగా 105ఎ.జి వరకు చేరుకుంది. అంటే గాలిలో విషతుల్యత పెరుగుతోందన్న విషయం స్పష్టమౌతోంది. వీటికి కారణమేంటని పరిశీలిస్తే పారిశ్రామిక కాలుష్యానికి తోడుగా వాహన కాలుష్యం స్థాయి కూడా పెరిగింది. ఢిల్లీలో మాదిరిగానే హైదరాబాద్ లోనూ కాలుష్య సమస్య పరిష్కారానికి ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టడమొక్కటేనన్న సూచనలు అందుతున్నాయి. జంటనగరాల మొత్తం కాలుష్యంలో సగం కన్నా ఎక్కువ వాహన కాలుష్యానిదేనన్న దృఢమైన నిర్ధారణతో ఎలక్ట్రిక్ వాహనాలకి రాజమార్గాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. కాగా హైదరాబాద్ నగరంలో ఇటీవల 20వేల సిఎన్జి, ఎల్పిజి ఆటోలకు అనుమతి దొరికింది.సిఎన్జి వాహనాలలో కార్బన్ డైఆక్సైడ్ విడుదలవుతుంది.2008-2020ల మధ్య హైదరాబాద్ ఏటా5552 మంది వాయు కాలుష్యానికి బలికాగా,2023లో మాత్రం 1597 మరణాలను నమోదుచేసింది. ఆ లెక్కన ఇండియాలోనే హైదరాబాద్ ప్రమాదకర వాయిల్ని కలుగ చేసే ఆరో నగరంగా నమోదైంది.నగరంలో పాశమైలారం,బొల్లారం పారిశ్రామిక ప్రాంతం,సనత్నగర్ లు కాలుష్యస్థాయిలు అధికంగా ఉండే ప్రాంతాలుగా అందరికి తెలిసిందే. కొంపల్లి, కుకట్పల్లి, ఖైరతాబాద్, కోఠి, మెహదీపట్నం, హైటెక్ సిటీల్లో ట్రాఫిక్ రద్దీ ఉండే ప్రాంతాలు. ఈ ప్రాంతాల్లో పిఎం 25, పిఎం 10లు గుర్తించారు. అంటే కాలుష్య వర్గాలు వెలువడే ప్రాంతాలుగా ఉన్నాయి. ఈ యేడాది తొలినాళ్ళ సగటున 339పాయింట్లు కాలుష్య ఇండెక్స్ లో నమోదైంది. కోవిడ్ సమయంలో ట్రాఫిక్ లేనేలేదు. జనం రద్దీలేదు అలాంటప్పుడు కాలుష్యం ఇప్పుట్లో ఏక్యూఐ స్థాయి 98 నుంచి 100వరకు తగ్గింది. ఒకవైపు విద్యుత్ వాహనాల అవసరాన్ని నిపుణులు నొక్కిచెబుతున్న పరిస్థితుల్లో మరో పక్క కాలుష్యకారక వాహనాలకు అనుమతినివ్వడం ఎవరూ జీర్ణించుకులేకపోతున్నారు. 30నుంచి 40 శాతంగా ఉన్న వాహన కాలుష్యాన్ని కట్టడిచేయాలంటే విద్యుత్ వాహనాలను ప్రోత్సహించే పూర్తిబాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. మరో విషయమేమిటంటే హైదరాబాద్ వంటి నగరాల్లో రానురాను వేసవిలో జలకాలుష్యం కూడా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ఇటీవలే మధ్యప్రదేశ్ లో ఇండోర్ లో కొన్నిమరణాలు నమోదయ్యాయి. నగరంలో వాయుకాలుష్యం పెరగడానికి నగర శివారు ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులు, పారిశ్రామిక ఉద్గారాలు కూడా ప్రధాన కారణమే. వీటి వలన గాలి నాణ్యత పడిపోకుండా చూడాలి. జల, వాయు కాలుష్యాలు పోటీ పడి ప్రభావం చూపుతున్నప్పుడే అప్రమత్తత అవసరం.

జీవితంలో తృప్తి పడటం నేర్చుకున్న వ్యక్తి ఎన్నడూ విచారానికి గురికాడు. అది చేతకాని వ్యక్తి ఎప్పుడూ దు:ఖానికి గురౌతూనే ఉంటాడు.



జార్జి ఇలియెట్

మనం ఇష్టపడినది దక్కనప్పుడు, మనకు దక్కిన దానినే ఇష్టపడాలి.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## సెల్‌ఫోన్లకు బానిసలవుతున్న యువత

సెల్‌ఫోన్లకు విపరీతంగా బానిసలై పోతున్నారు ఈనాటి యువత. ఈఊబిలో చిక్కుకుని ప్రాణాలు కోల్పోతున్నవారి సంఖ్య రానురాను పెరుగుతోంది. దీనికి విరుగుడు కనుచూపుమేరలో కనిపించడంలేదు. అందరూ సాంకేతికత పెరుగుదలను పొగుడుతున్నారేకాని ఆప్రక్కనే ఉన్న అపాయాలను ఊహించలేదు. ముఖ్యంగా విద్యార్థుల చేతులలో పుస్తకం బదులు సెల్‌ఫోన్లే కనిపిస్తున్నాయి. మొన్నీమధ్య ఘజియాబాద్‌లో ముగ్గురు బాలికలు కొరియన్ గేములకు బానిసలై బడికి వెళ్ళకపోతే తల్లిదండ్రులు మందలించగా ఈపిల్లలు తొమ్మిదోఅంతస్తు నుండి దూకి ప్రాణాలు తీసుకున్నారు. ఎంతసేపు లేకఎంతకాలంపిల్లలనుకాపు కాయాలి? ఆత్మహత్యలు బహుతేలికైపోయాయి. కొన్ని దేశాలలో మైనారిటి దాటని పిల్లలను ఫోన్లువాడడం నిషేధించింది. వీటిలో అర్థం పర్థం లేని సమాచారాన్ని వీడియోలను చట్టపరంగా నిషేధించాలి.

- ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

## దేవుడు లేనిదెక్కడ?

మన్నులో,రాయిలో,కొమ్మలో,రెమ్మలో, ఆకులో, పువ్వులో ప్రతిమనిషిలోసర్వజీవుల్లో అణువణువుల్లో భగవత్ స్వరూపం నిండి ఉంది. ఆ స్వరూపాన్ని దర్శించుకోవాలి. అయితే ఇలాంటివి తెలియక దేవుడు గుడిలో, చెర్చిలో, మసీదులో ఉంటాడనుకుని అమాయకంగా భక్తజనంవ్యయ ప్రయాసల కోర్చి దేవుడి కోసం ఎక్కడికక్కడ వెళుతుంటారు. మరికొంత మంది రాజకీయవేత్తలు రాముడే దేవుడంటారు. ఆయన భజన చేస్తున్నారు. ఓట్లకోసం రాముడి పేరును ఉపయోగిస్తున్నారు. పథకాలకు కూడా ఆరాముడి పేరే పెడుతున్నారు. రామభక్తులు ఎప్పుడూ ఇలా చేయరు.

- మిథునం, హైదరాబాద్

## భూమి అభివృద్ధి లోనే..అసలు ఉపాధి

భూమి అభివృద్ధి చేసిన తరవాత వాటిని వినియోగంలోకి తెమ్మని ఆ దిశగాఅడుగులు వేయమని చెప్పాల్సిన బాధ్యత పంచాయితీ కార్యదర్శుల మీద ఉంటుంది. ఇక్కడ రెండు అంశాలను పరిశీలిస్తే ఎక్కువ మంది కూలీలకు ఒకేదగ్గర పనిచేసే అవకాశం దొరుకుతుంది. సగటు వేతన రేట్ కూడా ఎక్కువ. ప్రభుత్వం నుండి రావాల్సిన రైతు భరోసా నిధులు సమాకూరుతాయి. అంతమాత్రమే కాదు పీయం కిసాన్ యోజన కూడా అదనం.

-భారత అవినాష్, జనగాం

## అవుట్ సోర్సింగ్ కీలకపాత్ర

నేటి ఉపాధి రంగంలో అవుట్‌సోర్సింగ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, కొన్నిఏజెన్సీల అక్రమధోరణులు కార్మికులకు శాపంగా మారుతున్నాయి. నిరుద్యోగుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంస్థలు భారీ మోసాలకు పాల్పడుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వం లేదా ప్రైవేట్ సంస్థల నుండి వచ్చే నిధులను కార్మికులకు పూర్తిస్థాయిలో అందించకుండా మధ్యలోనే దారి మళ్లిస్తున్నాయి. సరైన వేతనాలుచెల్లించకపోవడంతో పాటు చట్టబద్ధంగాఅందాల్సిన ప్రయోజనాలను కాలరాయడం ఆందోళన కలిగించే అంశం. నిబంధనల ప్రకారం ప్రతి ఉద్యోగికి ప్రావిడెంట్ ఫండ్, ఉద్యోగుల రాష్ట్ర బీమా, గ్రాట్యుటీ, వైద్య సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది. కానీఅనేక ఏజెన్సీలు కార్మికుల వేతనాల నుండి పీఎఫ్ వాటాను కోత విధిస్తున్నప్పటికీ, ఆ సొమ్మును వారి ఖాతాల్లో జమ చేయడం లేదు. అలాగే వైద్య అత్యవసర సమయాల్లో ఆదుకోవాల్సిన ఈఎస్ఐ సౌకర్యాన్ని కూడా గాలికి వదిలేస్తున్నాయి. దీనివల్ల ప్రమాదాలు జరిగినప్పుడు లేదా అనారోగ్యం బారిన పడినప్పుడు కార్మికులు ఆర్థికంగా చితికిపోతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## గంజాయి సరఫరా

దేశంలో చట్టాలు కఠినమవుతున్నాయన్న భావన ఉన్నప్పటికీ, గంజాయి సరఫరామాత్రం అడ్డుకట్టలేకుండా విస్తరిస్తోంది. పట్టణాల నుండి పల్లెలవరకు ఈనిషేధిత మత్తుబారిన పడుతున్నది ముఖ్యంగా యువత. ఇది చట్టసంబంధ సమస్యమాత్రమే కాదు సమాజంపై పాకుతున్న మహమ్మారి. సరిహద్దు రాష్ట్రాల నుండి భారీగా రహస్య రవాణా, పట్టణాల్లో చిన్న నెట్‌వర్క్‌ల ద్వారా విక్రయంఇవన్నీ సంఘటిత నేరవ్యవస్థగా మారాయి. అరెస్టులు జరిగినప్పటికీ, డిమాండ్ పెరగడంవల్ల ఈ వ్యాపారం ఆగట్లేదు.

-కె.రామారావు, నల్గొండ

## ప్రతిభను ప్రోత్సహించాలి

తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివిపైకి రావాలని ఆశించడం సహజమైనప్పటికీ వారికి ఏ రంగంలో ఆసక్తిగలదో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకు ఉపాధ్యాయులు విలువగల విద్యను అందించి విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి. చిన్నచిన్న తప్పులను క్షమించి మరో సారిపునరావృతం కాకూడదని గట్టిగాహెచ్చరించాలి. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ విద్యార్థుల భవిష్యత్‌కు కీలకం కావాలి.

-ఆర్.వెంకటేష్, బెంగళూరు

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఇంకెన్నాళ్లీ కంచి గరుడ సేవ?

**పార్టీనే నమ్ముకుని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండాలు మోస్తూ పార్టీకి, ప్రజలకు సేవ చేస్తున్న కార్యకర్తలను విస్మరించకూడదు. ఏ కోణంలో చూసినా ధర్మం కాదు. కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి. నామినేటెడ్ పదవులకు కూడా కప్పదాట్లకు పాల్పడినవారినో, వారసులనో అందలంఎక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితిఎలా ఉంటుందో ఆలోచించాలి. కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీ పరి స్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియందికాదు. క్రమేణ క్షేత్రస్థాయిలో పార్టీకి అంకితభావంతో పనిచేసే కార్యకర్తలు దూరమైపోతున్నారు. కూలీకి తీసుకువచ్చి డబ్బులతోపాటు, బిర్యాని ప్యాకెట్, మద్యం సీసా ఇచ్చి కార్యకర్తలుగా చూపించుకోవాల్సిన దౌర్భాగ్యపరిస్థితులు దాపురించాయి. ఒక్కటిమాత్రం వాస్తవం కార్యకర్తలు లేని పార్టీ, పునాదులు లేని భవనాల్లాగా కూలిపోయి కనుమరుగుకాక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

'కూడు గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతాం' అన్నట్టుగా ఉంది కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి. ధర్నాలంటారు, రాస్తారోకోలంటారు, పార్టీ సమావేశాలంటారు, కార్యకర్తల మీటింగ్‌లంటారు, శిక్షణాతరగతులంటారు, పార్టీ విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలంటారు, బహిరంగ సభలకు జనాన్ని తరలించుకు రావాలంటారు. ఇలా ఒక్కటేమిటి యేడాది పొడుగునా ఏదో కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూనే ఉంటారు. పైకి ఏమనలేక పోయినా జీతభత్యం లేని ఈ కంచిగరుడ సేవ ఇంకెన్నాళ్లనుకునేవారి సంఖ్య ఎక్కువైపోతున్నది. ముఖ్యంగా దిగువ శ్రేణి నాయకులకు ఆర్థికభారం ఎలా భరించాలన్నదే సమస్యగా పరిణమిస్తున్నది. కొందరు కార్యకర్తలు ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటున్నారు. ఏనాటికైనా తమ సేవలను గుర్తించకపోతారా? ఏదో పదవి రాకుండాపోతుందా? అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనే ఉన్నారు. గతంలో ఇలా రాజకీయ కార్యకర్తలుగా జీవనం ప్రారంభించిన వారెందరో సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా, ఎమ్మెల్యేలుగా, పార్లమెంటు సభ్యులుగా, కేంద్ర మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీ విడిపోయి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు కార్యకర్తలే నాయకత్వం వహించి పెద్దపెద్ద పదవులను అధిష్టించారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో నూతన నాయకులు పుట్టుకొచ్చారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆనాడు వెనుకబడిన తరగతుల వర్గాల నుంచి ఎందరినో నాయకులుగా తీర్చిదిద్దింది. అలా నాయకులుగా ఎదిగిన వారెందరో అటు పాలనలోనూ, ఇటు ప్రజాభిమానం పొందడంలోనూ గుర్తింపు కలిగిన స్థానం సంపాదించుకోగలిగారు. మొన్నటి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఎందరో కార్యకర్తలు మంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎదగడమేకాదు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకున్నారు. ఇలాంటివారిని ఆదర్శంగా తీసుకొని కొందరు కార్యకర్తలు ఏళ్లతరబడి జెండాలుమోస్తూ నాయకత్వం ఇచ్చినఆదేశాలను తు.చ తప్పకుండా పాటిస్తూ అవిరామంగా కృషిచేస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడుతమ సేవను గుర్తించకపోతారా? అవకాశం ఉన్నప్పుడు నామి నేటెడ్ పదవుల్లో తమతమ స్థాయిని బట్టి నియమించక పోతారా? అనేదే వారి ఆశ, తపన, ఆరాటం. కానీ పరిస్థితులు మారిపోయాయి. దాదాపు అన్నిపార్టీల్లోనూ క్షేత్రస్థాయి లో అహర్నిశలు పనిచేస్తున్న కార్యకర్తలను విస్మరిస్తున్నారే మోననిపిస్తున్నది. పార్టీలపరంగా సిద్ధాంతాలు ఏర్పరుస్తున్నా అందులో తమకు ఎలా లాభం, అవకాశాలు దక్కించుకోవాలనే ఆరాటం అధిక శాతం నేతల్లో కన్పిస్తున్నది. అందుకే యువతకు ప్రాధాన్యత అంటే కుమారులనో, అల్లుళ్లనో కొందరు నేతలు ముందు పెడుతున్నారు. మహిళలు అంటే కుమార్తెలనో, భార్యల పేర్లనో చెబుతున్నారు. రానురాను రాజకీయ వారసులు ఎక్కువైపోతున్నారు. చివరకు సర్పంచ్ పదవులను కూడా వదిలిపెట్టడంలేదు. ఇలాంటి పరిస్థితుల్లో సామాన్య కార్యకర్తలకు భవిష్యత్‌లో కూడా కనుచూపు మేరలో అవకాశాలు కన్పించడం లేదు. పెద్దపెద్ద పదవుల సంగతి దేవుడెరుగు. వార్డుమెంబర్లు లాంటి చిన్న పదవులకు కూడా ఈ సంప్రదాయం విస్తరిస్తున్నది. అందరికి పదవులుఇవ్వడం అనేది సాధ్యమయ్యేపనికాదనేది వాస్తవం కావొచ్చు. అసలు ప్రజాసేవ, ప్రజాభిమానం వంటి కొలమానంతో పదవులు ఎంపిక చేసే రోజులకు కాలం చెల్లిపోయింది. దాదాపు ప్రతి పార్టీ కూడా గెలుపు గుర్రాలకోసమే అన్వేషణ. ఆర్థిక స్తోమత

## ఒక్క మాట

ఉందా? ఖర్చు పెట్టగలిగే శక్తిఉందా? కుల బలం ఏమిటి? ఏ నాయకుడికి తోకగా, భాకాగా వ్యవహరిస్తున్నారని చూస్తున్నారే తప్పప్రజలకు, పార్టీకి అంకితభావంతో పనిచేసే వారిని పట్టించుకునే రోజులు పోయాయి. రాజకీయమే ఒక ఖరీదైన వ్యాపారంగా రూపుదాల్చింది. పెట్టుబడులుపెట్టడం, ఎన్నికల్లో గెలవడం, తిరిగి రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా మారి ఆర్థిక, అంగబలం ఉన్నవారే ఈ విషవలయంలోకి రాగలుగుతున్నారు. సామాన్యులెవరూ ఆవైపు కన్నెత్తిచూసే ధైర్యం చేయలేకపోతున్నారు. ప్రజలతో సంబంధం లేనివారు నేరుగా మంత్రులైపోతున్నారు. ఇక్కడా, అక్కడా అనికాదు. దేశవ్యాప్తంగా ఇవేపరిస్థితులు నెలకొన్నాయి. సర్పంచ్ పదవికూడా లక్షలాది రూపాయల డబ్బు, మద్యం వెచ్చించాల్సిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఇదేదో కొత్తవిషయం కాదు. అందరికి తెలిసిందే. కానీ ఈ సంప్రదాయం రానురాను శృతిమించిపోతున్నది. 2004లో లోక్‌సభకు ఎన్నికైన వారిలో కోటీశ్వర్లు ముప్పైశాతంఉంటే, 2024 నాటికి తొంభైమూడు శాతా నికి పెరిగింది. ఇక దేశవ్యాప్తంగా 492 మంది ఎమ్మెల్యేల ప్రమాణపత్రాలను ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం (ఎడిఆర్)గత యేడాది పరిశీలిస్తే మూడువేల మూడువందల ఎనభైఎనిమిది మంది శాసనసభ్యులు కోటీశ్వరులు కాగా, మరో ఆరువందల తొంభైనాలుగు మంది లక్షాధికారులని ఎన్నికల సమయంలో వారు ఇచ్చిన అఫిడెవిట్‌లోనే వెల్లడించారు. ఇక రాత్రికిరాత్రి పార్టీలు మార్చే దుస్సంప్రదాయం కూడా విస్తరిస్తున్నది. ప్రత్యర్థిపార్టీలో ఉండి విమర్శలు కురిపించి తెల్లవారేసరికి పార్టీ మార్చి అధికారం వైపు మొగ్గుచూపుతున్నారు. ప్రజాసేవ కోసమే తాము అధికార పార్టీలోకి మారుతున్నట్లు చెప్పుకుంటున్నారు. ఈ శిక్షణలు, సిద్ధాంతాలు, మానిఫెస్టోలు ఎందుకు అనే అనుమానాలు రాకతప్పదు. ఒకవేళ పార్టీ సిద్ధాంతాలను, క్రమశిక్షణ, ప్రజా సేవల గురించి శిక్షణ ఇవ్వాల్సి వస్తే ముందుగా పదవులు వెలగబెడుతూ పార్టీపరువు, ప్రతిష్టను బజారున పెడుతున్న పెద్దలకు ఇవ్వాలి. పార్టీలోనే ఉంటూ గోతులుతవ్వే నాయకులకు ఇవ్వాలి. కేవలం అధికారంకోసం కప్పదాట్లకు సిద్ధపడే నేతలకు ఇవ్వాలి. ఎన్నిశిక్షణలు ఇచ్చినా, ఎన్ని నిబంధ నలు పెట్టుకున్నా పాటించేవారే లేకుండా పోతున్నారు. దశాబ్దాల పాటు రాజకీయాల్లో ఉండి ప్రజాభిమానం చూరగొని పార్టీ ద్వారా పదవులు, సకలసౌకర్యాలు అనుభవించి తరతరాలకు సరిపోయే సంపద కూడబెట్టుకొన్నవారు కూడా కప్పదాట్లకు పాల్పడుతుండడం అత్యంత దురదృష్టకరం. కొందరునేతలు తమవ్యాపారాల రక్షణ, విస్తరణ కోసం, మరికొందరు వారసులపై వాత్సల్యంతో వారిని ఎన్నికల్లో దింపేందుకు ఒక వ్యూహం ప్రకారం అడుగులు వేస్తున్నారు. ఇలా రకరకాల కారణాలతో పార్టీల మార్పిడికి తెగబడుతున్నారు. ఈపార్టీ, ఆపార్టీ అనికాదు అన్ని పార్టీలోనూ దాదాపు ఇదేపరిస్థితి నెలకొన్నది. ఇక క్రమశిక్షణ అన్నది చాలా పార్టీలు ఏనాడో మరచిపోయాయి. పార్టీకి నష్టం తెచ్చే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా మనవాడేకదా అని సర్దుకుపోతే మళ్లీమళ్లీ ఇలాగే జరుగుతుంటుంటాయి. ప్రజల దృష్టిలో పార్టీచులకన అవుతుంది. ఇంటి దీపమే కదా అని ముద్దు పెట్టుకుంటే మూతికాలక తప్పదనే విషయాన్ని విస్మరించకూడదు. క్రమశిక్షణలో విఫలమై, ప్రజలకు దూరమైన పార్టీలు, నేతలు ఎందరో ఉన్నారు. ప్రజల్లో ఎంతోచైతన్యం వచ్చింది. ప్రతినాయకుడి కదలికల ను, ప్రవర్తనా శైలిని ప్రజలు వెయ్యి కళ్లతో గమనిస్తున్నారు. ముఖ్యంగా కష్టం కలిగినప్పుడు పార్టీని వదిలివెళ్లి, ఇష్టం వచ్చినప్పుడు తిరిగి రావొచ్చనే దుస్సంప్రదాయానికిఅడ్డుకట్ట వేయాలి. అధికారంలో ఉన్నప్పుడు సకలసౌకర్యాలు అనుభ వించి ఆర్థికంగా స్థిరపడి, అధికారం కోల్పోగానే అంతవరకు తామువిమర్శించిన, వ్యతిరేకించిన పార్టీలోకి దూకేది కార్యకర్తలుకాదు. కొందరు నేతలే. పేర్లురాసి వారిని ఇబ్బందిపెట్టడం ఎందుకు కానీ, వారెవరో?వారి చరిత్ర ఏమిటో? ప్రజలకు తెలియంది కాదు. ఇప్పటికైనా రాజకీయ పార్టీల నేతలు మనసుపెట్టి ఆలోచించాలి. పార్టీనే నమ్ముకుని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండాలుమోస్తూ పార్టీకి, ప్రజలకు సేవచేస్తున్నకార్యకర్తలను విస్మ రించకూడదు. ఏ కోణంలో చూసినా ధర్మం కాదు. కార్యకర్త లకు ప్రాధాన్యత ఇవ్వాలి. నామినేటెడ్ పదవులకు కూడా కప్పదాట్లకు పాల్పడినవారినో, వారసులనో అందలం ఎక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితిఎలా ఉంటుందో ఆలోచించాలి. కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీపరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియందికాదు. క్రమేణా క్షేత్రస్థాయిలోపార్టీకి అంకితభావంతో పనిచేసే కార్యకర్తలు దూరమైపోతున్నారు. కూలీకి తీసుకువచ్చి డబ్బులతో పాటు, బిర్యాని ప్యాకెట్, మద్యంసీసా ఇచ్చి కార్యకర్తలుగా చూపించుకోవాల్సిన దౌర్భాగ్యపరిస్థితులు దాపురించాయి. ఒక్కటిమాత్రం వాస్తవం కార్యకర్తలు లేని పార్టీ, పునాదులు లేని భవనాల్లాగా కూలిపోయి కనుమరుగుకాక తప్పదు. ●

# ధరల భారంతో కుంగుతున్న సామాన్యుడు..

లాడెల చిన్న ఈరన్న

ఆం సామాన్యుడి జీవితంలో 'నెల ఎలా గడిచింది?'అనే ప్రశ్న ఇప్పుడు 'నెల ఎలా గడపాలి?'అనే ఆందోళనగా మారింది. ఆదాయం స్థిరంగా ఉన్నా, ఖర్చులు మాత్రం ఆకాశాన్ని తాకుతున్నాయి. కూరగాయలు, బియ్యం, పప్పులు, పాలు, వంట నూనె వంటి నిత్యావసరాల ధరలు ప్రతి వారం కొత్త రికార్డు సృష్టిస్తున్నాయి. దీనికితోడు సామాన్యులు తమ పుత్ర,రత్నాలకు తమకు తోచిన విధంగా పెండ్లిల్లు చేయాలంటే బంగారం, వెండి వస్తువుల వైపు చూడాల్సి వస్తుంది. అవి కూడా ఆకాశాన్ని తాకుతూ వస్తున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో నిపుణులకే అర్థం కావడం లేదు. సరే ఇదే రేట్లు రైతులు పండించిన పంటల్లో ఉన్నాయా అంటే అలా లేదు. వారి దగ్గర ఏమో తక్కువ రేటు ఇక్కడేమో ఎక్కువ రేటు కొనబోతే కొరివి అమ్మ బోతేఅడివి అన్నచందంగా తయారైంది ప్రస్తుత సామాన్యుల పరిస్థితి. ఒకప్పుడు మార్కెట్కు వెళ్లిన కుటుంబాలు, ఇప్పుడు జాబితా చేతిలో పెట్టుకుని ఒక్కో వస్తువు తీసుకునే ముందు రెండు సార్లు ఆలోచించే పరిస్థితికి చేరుకున్నాయి. ధరల పెరుగుదల సామాన్యుడి జీవనశైలినే మార్చేస్తోంది. అవసరాలు తగ్గించుకోవడం, కోరికలను వాయిదా వేయడం, కొన్నిసార్లు అవసరాలకే తాళం వేయడం నేటి వాస్తవంగా మారింది. ధరల భారంతో కుటుంబ బడ్జెట్ పూర్తిగా కుదేలైంది. జీతం వచ్చిన రోజే అద్దె, విద్యుత్ బిల్లు, గ్యాస్ ఖర్చులు పోయి చేతిలో మిగిలేది చాలా తక్కువగా ఉంటోంది. పిల్లల చదువు ఖర్చులు, వైద్యఅవసరాలు, అదనపు భారం అవుతున్నాయి. మధ్యతరగతి కుటుంబాల్లో పొదుపు అనేమాట దాదావు కనుమరుగవుతోంది. పేద కుటుంబాల పరిస్థితి మరింత కఠినంగా మారింది. రోజు కూలీపై ఆధారపడే కుటుంబాలు పనిదొరికినా, వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని నడపలేనిస్థితికి చేరుతున్నాయి. ఈ పరిస్థితి కేవలం ఆర్థిక సమస్యగానే కాదు, మానసిక ఒత్తిడిగా కూడా మారుతోంది. ధరల పెరుగుదల వెనుక కారణాలు ఎన్నోఉన్నా, వాటిని నియంత్రించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. సరఫరా వ్యవస్థలో లోపాలు, దళారుల ఆధిపత్యం, నిల్వలపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వంటి అంశాలు ధరలను పెంచుతున్నాయి. కానీ వీటిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన చోటప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ధరల నియంత్రణపై స్పష్టమైన వ్యూహం లేకపోవడం సామాన్యుడిలో అసంతృప్తిని పెంచుతోంది. ప్రజల జీవన వ్యయం పెరిగితే, పాలనపై విశ్వాసం తగ్గడం సహజమే అనే భావన బలపడుతోంది. ధరల భారం నుంచి సామాన్యుడికి ఊరట కల్పించాలంటే కఠిన నిర్ణయాలు అవసరం. నిత్యావసర వస్తువుల ధరలపై కట్టుదిట్టమైన నియంత్రణ, మార్కెట్ వ్యవస్థలో పారదర్శకత, దళారులపై కఠినచర్యలు తీసుకోవడం అత్యవసరం. అదే సమయంలో ఆదాయ వర్గాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను మరింత ప్రభావవంతంగా అమలు చేయాలి. సామాన్యుడి జీవితం సులభమైతేనే సమాజం స్థిరంగా ఉంటుంది. ధరల భారం తగ్గిన రోజే సామాన్యుడి ముఖంలో ఆశ, భవిష్యత్తుపై నమ్మకం మళ్లీ కనిపిస్తుంది. ధరల నియంత్రణ ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అయినప్పటికీ, ఆ బాధ్యత సరిగ్గా నిర్వర్తించబడుతోందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మార్కెట్లో ధరల పెరుగుదలపై పర్యవేక్షణ లేకపోవడం, దళారుల ఆధిపత్యం, సరఫరా వ్యవస్థలో లోపాలు సామాన్యుడిపై అదనపు భారాన్ని మోపుతున్నాయి. అవసరమైతే తక్షణ చర్యలు తీసుకోవాల్సిన చోట, ప్రకటనలకే పరిమితమవుతున్న పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. ధరల భారం నుంచి సామాన్యుడికి ఊరట కల్పించాలంటే మాటలు సరిపోవు, కార్యాచరణ అవసరం. మార్కెట్ నియంత్రణను బలోపేతం చేయడం, నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించే విధానాలను కఠినంగా అమలు చేయడం, ఆదాయవర్గాలకు అనుగుణంగా సంక్షేమ చర్యలు తీసుకోవడం అత్యవసరం. ●

# పెరుగుతున్న జిడిపి ఎవరి పాలు?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ఇనీక్వాలిటీ రిపోర్ట్ ప్రకారం మనదేశంలో మొత్తం 100 రూపాయలు జీడీపీ ఉత్పత్తుల్లో పై వర్గానికి, 60 రూపాయలు మధ్యతరగతికి, దిగువన ఉన్నవారికి 15 రూపాయలు పొందుతున్నారు. ప్రపంచ అసమానతల నివేదిక చూస్తే పైనున్న10 శాతం మంది కుబేరుల జాతి ఆదాయంలో 58శాతం సంపాదిస్తున్నవైపరీత్యాన్ని చెబుతున్నది. ఇది 2022 లో కన్నా అధికం అయితే మరోవైపు అడ్డఅడుగున 50 శాతం మంది కేవలం 15 శాతంమాత్రమే పొందగలుగుతున్నారు. 2025 సెప్టెంబర్‌లో చూస్తే పన్ను మినహాయింపు తర్వాత పెట్టుబడి లాభాల నిష్పత్తి 1.47 శాతంగా ఉంటుందని అంతులేని దోపిడీతో పోగుబడినహద్దు మీరిన లాభాల ప్రత్యక్షదృశ్యం ఇది. గత కొన్ని సంవత్సరాలుగా దేశంలో ప్రవేట్ పెట్టుబడులో పెరగకపోగా విదేశీ పెట్టుబడులు కూడా దేశంలోకి రావడం తగ్గిపోయాయి. మన పెట్టుబడిదారులు విదేశాల్లోపెట్టుబడులు పెట్టడంఎక్కువైంది. అధిక ఆదాయం పొందుతున్న వారు అధిక పన్ను కట్టాల్సి ఉండగా ఈ వర్గాన్ని ముట్టుకునే సాహసం నేటి ప్రభుత్వాలు చేయడం లేదు. కార్పొరేట్ రంగానికి లక్షల కోట్లు రాయితీలు ఇచ్చారు. వీరు ఈ దేశంలో పెట్టుబడులు పెట్టకుండా ఇక్కడ సంపాదించుకున్న డబ్బులు పోగుచేసుకునే విదేశాల్లో పెట్టుబడులు పెట్టుటకు పరుగులెత్తుతున్నారు. 2014 నుంచి 2025 వరకు 26500మంది మన సంపన్నులు వేరే దేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకువెళ్లిపోయారు. ఫలితంగా జిడిపిలో పారిశ్రామిక ఉత్పత్తిగణనీయంగా తగ్గిపోయింది. మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో పనిచేసే కార్మికులు కూడా ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. దీనికితోడు మేక్ ఇన్ ఇండియా ఆత్మనిర్భర భారత్ ఉత్పత్తి అనుబంధ రాయితీలు మొదలైనవి ఉద్యోగ కల్పనలో విజయవంతం కాలేదు. సీఎంఒ డేటా ప్రకారం కార్పొరేటర్‌లు తాముపెట్టిన పెట్టుబడిపై పొందుతున్న లాభాలు గత 14ఏళ్లలో ఎన్నడూ లేనంత ఎక్కువగా పొందుతున్నారు. నూతన ఆర్థిక విధానాలు చేపట్టిన తరువాత ప్రపంచీకరణ పుణ్యమా అని, పేదలకూ సంపన్నులకూ మధ్యపూడ్చలేనంత వ్యత్యాసం ఏర్పడింది. ఆర్థికసంస్కరణల వల్ల సృష్టించబడే సంపద అట్టడుగున ఉన్న పేదల వరకూ చేరుతుందనీ ఆర్థికవేత్తలు, పాలకులు పేర్కొన్నారు. అయితే, సంస్కరణల పేరుతో సాగిన ప్రైవేటీకరణ కారణంగా సృష్టించబడిన సంపదలో సింహభాగం పైస్థాయి ఉన్నత ఆదాయ వర్గాల వారికి చేరింది. పెరిగిన జీడీపీలో నామమాత్రపు భాగం మాత్రమే కింది వర్గాలకు చేరుకుంది. దేశం తలసరి ఆదాయం ప్రస్తుతం 3000 డాలర్లు ఉండగా ఉన్న





త ఆదాయ వర్గాల పైభాగంలో ఉన్న పది శాతం ధనికుల తలసరిఆదాయం 14వేల మిలియన్ డాలర్లుగా ఉంది. ఫలితంగా, ఆర్థిక అసమానతలు అంతకుముందెన్నడూలేనంతగా దేశంలో పెరిగిపోయి, నేడు దేశంలో 10శాతం ప్రజల వద్ద 77శాతం దేశ సంపద పోగుపడింది. కింది స్థాయిలో ఉన్న 50శాతం మంది ప్రజల వద్ద నామమాత్రంగా 4.1శాతం సంపద మాత్రమేఉంది. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం2022-23 ఆర్థిక సంవత్సరంలో 22.3శాతం జాతీయాదాయాన్ని 1శాతం మంది ఎగరేసుకుపోయారు. ఇది ఒకప్పటి రాచరిక వ్యవస్థలో అసమానతల కంటే ఎక్కువ. ఇంకా విపులంగా చెప్పాలంటే, ప్రముఖ అమెరికన్ పత్రిక ఫోర్బ్స్ కథనం ప్రకారం, 1991లో భారతదేశంలో ఒకే ఒక్క బిలియనీర్ ఉన్నాడు. 3దశాబ్దాల కాలంలో అమలైన సంస్కరణల ఫలితంగా, బిలియనీర్‌ల సంఖ్య నేడు దేశంలో 350కు చేరుకున్నారు. ఈ 350మంది నయాకుబేరుల సంపద జాతీయాదాయం పెరుగుదలలో 25శాతంగాఉంది! ఆర్థిక సంస్కరణల ప్రయోజనాల్ని కొందరు పారిశ్రామికవేత్తలు పొందుతున్న తీరు, అందుకు కొందరు పాలకులు సహకరిస్తున్న విధానం, వారికి లబ్ధి చేకూరేలా తీసుకుంటున్న పాలసీల కారణంగాసంపన్నులు మరింత సంపన్నులు అవుతున్నారు. ముఖ్యంగా, కార్పొరేట్లకు పన్ను విధానాలను అవలంబించడంవల్ల జాతీయాదాయానికి భారీగా నష్టమవుతున్నది ఫలితంగా ఆర్థిక అసమానతలు భారీగా పెరిగాయి. ఫలితంగా, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులు చేయాల్సిన దుర్గతిపట్టింది. స్థూలజాతీయ ఉత్పత్తిలో ప్రభుత్వం అప్పుల శాతం80శాతానికి పైబడింది. సహజవనరుల్ని కొద్దిమందికి ధారాదత్తం చేయకుండాఉంటే, ప్రభుత్వాల ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. అప్పుడు ప్రజలు ఉచితాలతో బతికే అవసరం ఉండదు. నిరుద్యోగం, పేదరికం, అప్పుల కారణంగా దేశంలో బలవన్మరణాలకు పాల్పడుతున్న వారి సంఖ్య కూడా అంతకంతకూ పెరిగిపోతోంది. భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటున్నదని వేసుకొంటున్న లెక్కలు నిజమే కావచ్చు. ఆర్థిక వ్యవస్థలోని అసమానతల్ని తగ్గించకుండా, కేవలం జీడీపీ లెక్కలతో మురిసిపోతే ప్రయోజనం ఏమిటి? ఆకలి చావుల సూచికల్లో ప్రపంచ దేశాలలో మన దేశం 123 దేశాలలో 102వ స్థానంలోఉంది. ఆర్థికఅసమానతలు లేకుండా ప్రపంచంలోని ఏ దేశమూ ఉండదన్న మాటనిజమే. అగ్రరాజ్యాలుగా చెప్పుకుంటున్న అమెరికా, ఫ్రాన్స్, జపాన్, జర్మనీ వంటి దేశాల్లో కూడా ఆర్థిక అసమానతలు ఉన్నాయి. మన దేశ ఆర్థికవ్యవస్థలో అంతర్గతంగా ఇమిడిఉన్న పలు బలహీనతలను సవరించకుండా, పెరుగుతున్న స్థూల జాతీయాభివృద్ధి ఫలాలు అందరికీ చెందేలా చర్యలు తీసుకోకుండా, భారత్ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తోందని చాటుకోవడం ఆత్మవంచనే అవుతుంది. ఇది ప్రజాశ్రేయస్సు మాత్రం కాదు. ఒకమాటలో చెప్పాలంటే మనది ఉచితాల ఆర్థిక వ్యవస్థ. అప్పుల ఊబిలోఉన్న ఆర్థికవ్యవస్థ. విపరీతమైన ఆర్థిక అసమానతలు ఉండటమే దేశంలో ప్రధానమైన సమస్య. దీనిని నివారించకుండా ప్రజా శ్రేయస్సును పెంపొందించలేం. ఇది పాలకుల వైఫల్యమే. దేశంలో పాలకులు, ప్రభుత్వాలు, కార్పొరేట్‌లు ప్రజల ఆదాయాలు పెరిగే విధానాన్ని అవలంబించితే తప్పజిడిపి పెరుగుదల సాధ్యంకాదు. ●

ong-5_ong-5.qxd 2/7/2026 12:02 AM Page 1



## ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం

**చీమకుర్తి, ప్రభాతవార్త**



ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం, మన ఊరి బడిని కాపాడుకుందాం నినాదంతో యూటీఎఫ్ ఆధ్వర్యంలో బృహత్తర కార్యక్రమంను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఎంఈఓ లు డివిఎల్ నరసింహారావు, కే శివాజీలు ఆవిష్కరించారు. శుక్రవారం స్థానిక ఎం ఆర్ సి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడం, ప్రత్యేక క్యాంపియన్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి నర్రా చిన్నస్వామి, జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు టి రోజా రావు ,చలువాది శ్రీనివాసరావు కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, సహాధ్యక్షుడు మన్నం శ్రీనివాసరావు ,మహిళా అధ్యక్షురాలు వై ఉమాదేవి, యుటిఎఫ్ నాయకులు నాగార్జున, ఎస్.కె సిలార్, పి బ్రహ్మయ్య, పల్లెల రమేష్,పర్వతం భాస్కర్, పుత్తూరు రమేష్, ఏడుకొండలు, పీరు సాహెబ్, ముప్పూరి వెంకటేశ్వర్లు, ఎస్.కె అక్బర్, పాపారావు, చల్లా పద్మావతి, మాధురి, విజయలక్ష్మి, తుమ్మ శ్రీదేవి, ప్రసాదు, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ స్కీం గడువు మరో మూడు నెలలు పొడిగింపు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఎల్ ఆర్ ఎస్ స్కీం గడువు జనవరి 23తో ముగియనుండగా ఆ గడువును మరో మూడు నెలలు అనగా ఏప్రిల్ 23 వరకు పొడిగించడం జరిగిందని ఒంగోలు నగరపాలక కమిషనర్ కే వెంకటేశ్వరరావు తెలిపారు శుక్రవారం ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ ఛాంబర్ లో ఎల్ పి ఎస్, ఎల్ ఆర్ ఎస్ మరియు బి పి ఎస్ స్కీమ్ ల గురించి సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ కిమ్ గడువు పెంచినందున ఆ ప్రక్రియ ను ఎల్టిపీలు అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరణ చేయించుకుని బిల్డింగును క్రమబద్ధీకరణ చేయించాలని కోరారు అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించుకొని వారిని బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు అలాగే బీఆర్ఎస్ కి మార్చి 11 తేదీతో గడువు ముగుస్తున్నందున ప్లాట్లు క్రమబద్ధీకరించుకొని వారు వెంటనే ఆ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు ఎల్టిపిలు అందరూ బిపిఎస్ స్కీమ్ ప్లాట్ ఓనర్స్ అందరికీ అవగాహన కల్పించి బిఆర్ఎస్ స్కీం లో క్రమబద్ధీకరణ చేయించుకొని వాళ్లను వారికి అవగాహన కల్పించి వారి పేరు బ్లాక్లిస్టులోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కోరారు ఒంగోలు నగరపాలక సంస్థలో ఇప్పటివరకు బీఆర్ఎస్ స్కీం ద్వారా 7.0 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ఒంగోలు నగరపాలక సంస్థ ప్రగతి సాధించడంలో ఎల్టిపీలు అందరూ తమ వంతు కృషి చేసినందుకు వారికి కమిషనర్ ధన్యవాదాలు తెలియజేశారు ఈ సమీక్ష సమావేశంలో కమిషనర్ తో పాటు టీపీఎస్ రసూల్ మరియు ఎల్టిపీలు పాల్గొన్నారు.

## 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికుల సంఘీభావం

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు అందరూ పాల్గొనాలని మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి కోరన్నపాటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సానిటరీ విభాగం నాలుగో డివిజన్ 5 డివిజన్ మస్టర్ పాయింట్లు గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నేపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ వాడి స్థానంలో నాలుగు లేబర్ కోళ్లను నవంబర్ 21వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని ప్రకటించింది ఈ ప్రకటన వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12 జరిగేది దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు జి నరసింహం, కే వెంకటేశ్వర్లు, రాజశేఖర్, ఆనంద్, యు రత్నకుమారి. కే మోహన్ రావు. రాగి రాములు. కే సుజాత సంతోషమ్మ. బి కోటేశ్వరరావు. దార్ల లక్ష్మి. ఎస్ మరియమ్మ కార్మికుల పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు

- ఏ.పీ.ఎం. సి.హెచ్. కోటేశ్వరరావు

**జె. పంగులూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



మండలంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం సి.హెచ్. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ సంఘం లోని ఆరోగ్య ఉప కమిటీ సభ్యులకు పౌష్టికాహారం, చేతులు శుభ్రపరచుకోవడం గురించి సీ.సీ.లు శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.పీ.ఎం సి.హెచ్. కోటేశ్వరరావు మాట్లాడుతూ పోషకాహారం, ఆరోగ్యం అయోడిన్ లోపం వలన కలిగే అనారోగ్యాల గురించి సమతులఆహారం, తీసుకోవడం, చిరుధాన్యాల ఉపయోగాల వలన కలిగే ప్రయోజనాలు గురించి, ఆహారపదార్థాలలో పోషకాల నాణ్యత పెంచడానికి చిట్కాలు, ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్ గురించి, చిన్న పిల్లల్లో నులి పురుగుల నివారణ గురించి, చేతులు శుభ్రపరచుకోవడం గురించి, ఆరోగ్య ఉప కమిటీ సభ్యులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీసీలు సల్మాన్, సురేష్, చంద్రశేఖర్ శిక్షణ అందించారు.

## మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు అరికట్టాలి

- మహిళల ప్రాథమిక స్వేచ్ఛ హక్కును కాపాడాలి
- పోలీసులు హెచ్చరికలు

**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలను కట్టడి చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. మహిళల ప్రాథమిక స్వేచ్ఛ హక్కును హరించే విధంగా ఎలాంటి చర్యలకు తావివ్వబోమని స్పష్టం చేశారు. మార్కాపురం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో పోలీసులు ప్రజలను చైతన్యపరుస్తున్నారు. మహిళలను, బాలికలను లక్ష్యంగా చేసుకుని వేదింపులు, బెదిరింపులు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తత పెంచారు. మహిళల భద్రత, గౌరవం, స్వేచ్ఛ, రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులని గుర్తు చేశారు. బహిరంగ ప్రదేశాలు, విద్యాసంస్థలు, పని చేసే ప్రాంతాలలో మహిళలను కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. చిన్నారులపై నేరాలకు పాల్పడిన వారిపై ఫోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు విధించబడతాయి. మహిళలు, చిన్నారులు ఎవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రక్షణ సహాయం కొరకు మహిళా హెల్ప్ లైన్ 181, 112, 1930, 1098 వంటి నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. అనుమానస్పద వ్యక్తులు, ఘటనలను వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరి సహకారంతోనే మహిళలు, చిన్నారులపై నేరాలను పూర్తిగా అరికట్టగలం. భద్రమైన సమాజ నిర్మాణంలో పౌరుల పాత్ర కీలకమని పోలీసులు అభిప్రాయపడుతున్నారు.




# ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త


## విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

**ఉలవపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

వీరేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, రోడ్డు భద్రత, మహిళలపై జరిగే నేరాలు, వాటి గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఉలవపాడు ఎస్ఐ సుబ్బారావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఒంగోలు గనులు భూగర్భశాఖ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

- ఆదాయానికి మించి ఆస్తుల కేసులో సర్వేయర్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**







ప్రకాశం జిల్లా ఒంగోలులోని మంగమూరు రోడ్ లో ఉన్న గనులు మరియు భూగర్భ వనరుల ఉప సంచాలకుల కార్యాలయంలో పనిచేస్తున్న మైన్స్ సర్వేయర్ షేక్ అబ్దుల్ ఆసిఫ్ పై ఏసీబీ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు సర్వేయర్ షేక్ అబ్దుల్ ఆసిఫ్ ఆదాయానికి మించిన ఆస్తులు నమోదు చేసి విచారణ నిమిత్తం విజయవాడ ఆఫీస్ కు తరలించారు నెల్లూరు ఏసీబీ డీఎస్పీ పి రామచంద్రుడు ఒంగోలులోని కెనరా బ్యాంక్ ఎదురుగా ఉన్న గనులు మరియు భూగర్భ వనరుల కార్యాలయంలో పనిచేస్తున్న సర్వేయర్ అబ్దుల్ ఆసిఫ్ పై కేసు నమోదు చేశారు సర్వేయర్ ఆసిఫ్ స్వస్థలం మార్కాపురం పట్టణం మరియు అతని అత్తమామల నివాసం కనిగిరిలో ఉంది ప్రస్తుతం విజయవాడ ఒంగోలు మార్కాపురం కనిగిరి మరియు నెల్లూరులో సోదాలు జరుగుతున్నాయి సర్వేయర్ ఆసిఫ్ విజయవాడలో నివాసం ఉంటున్నారు సోదాల అనంతరం అధికారులు సర్వేయర్ ను విజయవాడ తరలించారు తనదైన చేతివాటంతో అవినీతికి పాల్పడుతూ భారీగా వివిధ ప్రాంతాలలో అక్రమ ఆస్తులు సమకూర్చుకున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి ఈ ఫిర్యాదులతో ఏసీబీ అధికారులు అతనిపై మెగా ఉంచి దాడి జరిపి అదుపులోకి తీసుకున్నారు సర్వేయర్ ఆసిఫ్ అవినీతి సొమ్ముతో మార్కాపురం కనిగిరి విజయవాడ తదితర ప్రాంతాలలో అక్రమ ఆస్తులు కొనుగోలు చేసినట్లు ఏసీబీ అధికారులకు ప్రాథమిక సమాచారం అందింది అవినీతి అధికారులతో నిండిపోయిన గనులు భూగర్భ శాఖ అవినీతి అధికారుల గుండెల్లో ఈ దాడి గుబులు రేపుతోంది గనులు భూగర్భ వనరులు పుష్కలంగా లభించే ఈ ప్రాంతంలో ఈ శాఖ అధికారుల చేతివాటం అధికంగా ఉంది ముఖ్యంగా చీమకుర్తి బల్లికురవ మార్కాపురం ప్రాంతాలలో వీరి అవినీతి కార్యకలాపాలు విపరీతంగా కొనసాగుతున్నాయి గ్రానైట్ క్వారీ ఓనర్లను బ్లాక్ మెయిల్ చేస్తూ అక్రమ సంపాదనకు ఆలవాలంగా మారిపోయారు సర్వేయర్ ఆసిఫ్ ను అదుపులోకి తీసుకోవడంతో ఆ శాఖ ఉద్యోగుల్లో గుబులు రేగుతోంది అక్రమార్కులు ఎవరికి వారే తమ తమ తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో నిమగ్నమై ఆందోళన చెందుతున్నట్లు సమాచారం.మైనింగ్ ఆఫీస్ పై దాడి చేసిన ఏసీబీ అధికారులు కార్యాలయంలో కూడా విస్తృత తనిఖీలు చేపట్టారు అక్కడ ఉన్న అధికారులను సిబ్బందిని ప్రశ్నించినట్టు తెలిసింది.

## ఆంధ్రప్రదేశ్ నూతన రైల్వే లైన్ల ఏర్పాటుపై మాగుంట ప్రశ్న

**ఒంగోలు, ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్ గత 5 సంవత్సరాలలో మంజూరైన, పూర్తయిన, నిర్మాణంలోని రైల్వే ప్రాజెక్టులు, నిధులు గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి, అశ్విని వైష్ణవ్ సమాధానమిస్తూ.. రైల్వే ప్రాజెక్టుల పరిధి పెచ్చు కనుక, వాటి ఏర్పాటు రాష్ట్రాలను బట్టికాక, రైల్వే జోన్లను బట్టి, ఆదాయం, రద్దీ భూసేకరణ, అనుమతులు, రాష్ట్రాల ఎంపీల కోరికలు, రైల్వే అవసరాలు ,కొనసాగుతున్న ప్రాజెక్టులు, నిధుల లభ్యత మొదలగు అంశాలపై ఆధారపడి మంజూరు చేయబడునని తెలిపారు. మౌలిక, భద్రతా పనులకు 2తెలుగు రాష్ట్రాలో 2019-14 సంవత్సరాలలో బడ్జెట్ కేటాయింపు రూ.886 కోట్లు చేయబడగా, 2014-25 ఆంధ్రప్రధప్రదేశ్‌కు రూ.9,417 కోట్లు కేటాయింపే జరిగింది. 2009-14లో 363 కి.మీ, 2014-25లో 1,582 కి.మీ కొత్త రైల్వే లైన్లు నిర్మించబడ్డాయని తెలిపారు. 01-04-2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో రూ.6,413 కోట్లతో 12 నూతన లైన్లు, రూ.21,626 కోట్లతో 27 లైన్లు డబ్లింగ్ పనులు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. విజయవాడ- మచిలీపట్నం, భీమవరం- నిడదవోలు, రాయచూర్- గుంతకల్, గుంతకల్- కల్లూరు, యెలహంక- పెనుగొండ, గుత్తి- ధర్మవరం, కొత్తవలస- కోరాపుట్, గుంతకల్- గుంటూరు, పెనుగొండ- ధర్మవరం, గుత్తి- పెండేకల్లు, గుంటూరు- గుంతకల్ లైన్ల లైన్లు డబ్లింగ్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. విజయవాడ- గూడూరు, విజయనగరం- నేర్గుండి, కొత్తవలస, దువ్వా- సింహాచలం, గూడూరు- రేణిగుంట మధ్య 3-4 లైన్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. నంద్యాల- యర్రగుంట్ల, జగ్గయ్యపేట-జన్ పహాడ్, ఓబులవారిపల్లె- కృష్ణపట్నం- ,కోటిపల్లి-నర్సాపూర్, నడికుడి- శ్రీకాళహస్తి, ఆయదుర్గ్- తుంకూర్, మరికుప్పం- కుప్పం, మలుగూరు- పాలసముద్రం, మల్కనగిరి- పాండురంగాపురం, ఎర్రుపాలెం- అమరావతి,నంబూరు నూతనలైన్లు నిర్మాణంలో ఉన్నాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## అక్షర కేంద్రాలను పరిశీలించి అధికారుల బృందం

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



సంతనూతలపాడులోని అంబేద్కర్ నగర్, నాయి బ్రాహ్మణ బజార్ నందు గల ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన అక్షర కేంద్రాలను శుక్రవారం సాయంత్రం మండల నోడల్ ఆఫీసర్ ఎంపీడీవో డి.సురేష్‌బాబుతో కూడిన అధికారుల బృందం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు అక్షర కేంద్రాల ద్వారా అభ్యసకులను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఈ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అభ్యాసకులకు ఇస్తున్న శిక్షణను అధికారులు బృందం పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం టి.బాబురావు, పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులు, పంచాయతీ ప్రతినిధి మణి, వెలుగు సీసీ శ్రీనివాసులు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూనెలు సలసల..

- 15రోజుల్లో లీటరుకు రూ.15లు పెరుగుదల - ప్యాకింగ్ మార్పు
- 910 గ్రాముల నుంచి రూ.750కు తగ్గింపు - జనం జేబులకు చిల్లు

**ఒంగోలు, ప్రభాతవార్త**




ఒక పక్క డాలర్‌తో రూపాయి మారక విలువ పడిపోవడం, వేరుశనగ దిగుబడి తగ్గిపోవడం కారణంగా వంట నూనెలు సలసల కాగుతున్నాయి. సంక్రాంతి పండుగ వరకు ధరలు భాగానే అదుపులో ఉన్నాయి. 15 రోజులుగా 2,3,5, ఇలా కిలోకు రూ.10లు చొప్పున వంట నూనెల ధరలు పెరుగుతున్నాయి. ప్రధానంగారష్యా, ఉక్రెయిన్‌ల నుంచి క్రూడాయిల్ సముద్ర మార్గం ద్వారా రవాణా కావాల్సి ఉన్నప్పటికి నిల్వలకు దొంగల భయం వలన సరుకు పెద్దగా దిగుమతి కావడం లేదు. ఈ నేపథ్యంలో ధరల పెరుగుదల సంతరించుకుందని చెబుతున్నారు. ఒంగోలు మార్కెట్‌లో పండుగ ముందు వరకు సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.155 లీటరు ప్యాకెట్ అమ్మకాలు సాగగా, అది రూ.165కు చేరింది. వేరుశనగ నూనెది అదే దారి. శనగల ధరలు ఇటీవల కేజీ వంద నుంచి రూ.185కు చేరడంతో ఈ రేటుకు ప్యాకెట్ రూ20వరకు పెరిగింది. రూ.170 ఉండే ఈ నూనె ధర రూ.190కి చేరింది. విజయ ఫ్రీడం బ్రాండ్‌లు ఎక్కువగా వినియోగంలో ఉన్నప్పటికి స్టాక్ కొరత కారణంగా కొన్ని చోట్ల రేట్లు పెంచి అమ్ముతున్నారు. ఒంగోలులో హోల్ సెల్ ధరలతో పోల్చిన నూనెల ధరలు పెరిగిపోయాయి. ప్రస్తుతం పామాయిల్ ధర ప్యాకెట్ హోల్‌సేల్‌గా రూ.116 నుంచి రూ.125కి పెరిగాయి. పచ్చళ్ల కోసం వినియోగించే వేరుశనగ ధర రూ.160నుంచి రూ.180కి ఎగబాకింది. సన్‌ఫ్లవర్ రూ.165 నుంచి రూ.175కి విక్రయిస్తున్నాయి. పామాయిల్ రూ.115నుంచి రూ.123కు పలుకుతుంది. ఒకప్పుడు అరకిలో, కిలో లీటర్లలో ప్యాకెట్లలో విక్రయించే పామాయిల్ ధర రూ.15లకు పైగా పెరిగింది. వివిధ కంపెనీలు పోటీ పడి కిలో లీటరు ప్యాకెట్ తయారీని ఎత్తేశాయి. కంపెనీలు మాయాజాలంతో వారు ఏప్యాకెట్ ఇప్పిస్తే అదే కొనుగోలు చేయాల్సి వస్తుంది. గతంలో 910 గ్రాములు ఉండే ప్యాకెట్లు ఇప్పుడు 750 నుంచి 800 గ్రాములకు దించాయి. రాబోయేది పచ్చళ్ళ సీజన్ కావడంతో నూనెల వినియోగం భారీగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు.

## బాబా మందిరంలో వార్షికోత్సవ వేడుకలు

**ఉలవపాడు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**



మండలంలోని రాజుపాలెం రత్న సాయి మందిరంలో 24వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా ప్రారంభమైన క్విస్ ఫెస్ట్ - 2026

- జాతీయస్థాయి వివిధ కాలేజి నుంచి విద్యార్థులు
- అలరిస్తున్న వివిధ రకాల స్టాల్స్
- ఉత్సాహంగా సాగిన డీజే నైట్








**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో క్విస్ ఫెస్ట్ 2026 శుక్రవారం ఘనంగా ప్రారంభమైందని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. క్విస్ ఫెస్ట్ 2026 కి ఈ ఏడాది స్పందన అద్భుతంగా ఉందని ఈ సందర్భంగా వాళ్లు తెలియజేశారు. ఈ ఏడాది క్విస్ ఫెస్ట్ కి వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 1200 మంది విద్యార్థులు టెక్నికల్, స్పోర్ట్స్, పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చినట్లు వెల్లడించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇస్రో ఐపీఆర్ సీ యూనిట్ మాజీ డైరెక్టర్ బదరీ నారాయణ మూర్తి, స్పెషల్ గెస్ట్‌గా బ్యాంక్ ఆఫ్ బరోడా రీజనల్ మేనేజర్ కృపా కిరణ్ రెడ్డి సారెళ్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా బదరీ నారాయణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం టెక్నాలజీ పరుగులు పెడుతోందని, దానికి తగ్గట్లుగా అందరూ అప్‌డేట్ అవ్వాలని విద్యార్థులకు సూచించారు. తాము చదువుకునే రోజుల్లో ఇన్ని ఫెసిలిటీస్ లేవని, ఇప్పుడు సరికొత్త టెక్నాలజీలు అందుబాటులోకి వచ్చాయని ప్రతి ఒక్కరు దాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. క్విస్ విద్యాసంస్థల్లో టెక్నికల్ ఎక్స్ పోని సందర్శించిన ఆయన విద్యార్థుల ప్రాజెక్ట్ లు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. అనంతరం మాట్లాడిన బ్యాంక్ ఆఫ్ బరోడా రీజనల్ మేనేజర్ కృపా కిరణ్ రెడ్డి సారెళ్ల ప్రకాశం జిల్లా నుంచి ఎంతోమంది అద్భుతమైన విద్యావంతులు వచ్చారని క్విస్ విద్యాసంస్థల నుంచి అద్భుతమైన ఇంజనీర్లు తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల మొత్తం తిరిగి చూశానని, అద్భుతమైన ల్యాబ్‌లు, సౌకర్యాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ, ఇంటర్నెట్ ని సరైన పద్ధతిలో వాడితే కచ్చితంగా జీవితంలో సక్సెస్ అవుతారని ఆయన అన్నారు. అనంతరం మాట్లాడిన నిడమానూరి శ్రీ గాయత్రి దేవి క్విస్ వరుసగా మూడో ఏడాది క్విస్ ఫెస్ట్ ని నిర్వహిస్తోందని అన్నారు. ఈసారి టెక్నికల్ కి, ప్రాజెక్ట్స్ ఎక్స్ పోకి ప్రాధాన్యతను ఇస్తూ నాలుగు రోజులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వికసిత భారత్ 2047 లక్ష్యాలతో ముందుకు వెళ్తున్నామని దాని ఆధారంగానే థీమ్ ఎంచుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు అద్భుతమైన ప్రాజెక్ట్ లు చేస్తున్నారని, సాంస్కృతిక కార్యక్రమాలు సైతం అలరిస్తాయని అన్నారు. వెనుకబడిన ప్రకాశం జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించిన నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి గారు అద్భుతమైన విద్యావిధానంతో, ప్రాజెక్ట్ లపై శ్రద్ధచూపి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని గాయత్రి దేవి అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సాయంత్రం జరిగిన డీజే నైట్ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆడిపాడి చిందులేశారు. ఈ కార్యక్రమంలో క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి. సుబ్బారావు పాల్గొన్నారు. కార్యక్రమానికి డాక్టర్ సమీర్ కుమార్ కన్వీనర్ గా, డాక్టర్ లక్ష్మీ వర ప్రసాద్, డాక్టర్ అరుణ్ నంబి కో కన్వీనర్లుగా వ్యవహరించారు.

## డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్‌ను పరిశీలించిన ఎంపీడీవో సురేష్‌బాబు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం కామేపల్లివారిపాలెం గ్రామంలో శుక్రవారం నాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాన్ని ఎంపీడీవో సురేష్‌బాబు మొదట సందర్శించి వాని పనితీరును పరిక్షించారు. తదుపరి కామేపల్లివారిపాలెం ఎస్టీ కాలనీని సందర్శించి మహిళలతో ఆయన మాట్లాడారు. పిల్లలను బడికి పంపించి బాగా చదివించాలని ఎంపీడీవో సురేష్‌బాబు ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి తెలియజేశారు. గర్భవతులు, బాలింతలు ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆయన వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ది అధికారి ఎన్.శ్రీకళ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కొత్త చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ

### 12న జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయండి



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దరించాలని, విబిజి రాంజీ పేరుతో తెచ్చిన కొత్త చట్టం ను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 12న జరిగే జాతీయ సమ్మెలో కష్టజీవులంతా పాల్గొనాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం నాడు సంతనూతలపాడు మండలంలోని చంద్రపాలెం, పి.తక్కెళ్ళపాడు, ఎం.వేములపాడు, మద్దులూరు, మైనంపాడు, గురవారెడ్డిపాలెం తదితర గ్రామాలలో కూలీల వద్ద సమ్మెకు సంబంధించిన కరపత్రాలను వారు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక శతాబ్దాల పాటు సమరశీల పోరాటాలు చేసి, స్వాతంత్రానికి పూర్వమే సాధించుకున్న 29 చట్టాలను కేంద్ర ప్రభుత్వం కోడ్లుగా మార్చి నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. తద్వారా ఫలితంగా కార్మిక వర్గం తమ హక్కులు నిలబెట్టుకుని శక్తిని కోల్పోతారని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రకృతి వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతుందని అన్నారు. సామాజిక న్యాయం, రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించి వేస్తుందని, వాటి రక్షణ కోసం కార్మిక వర్గం జాతీయ సమ్మెకు పేనుకుందని తెలిపారు. మరొక వైపు కనీస మద్దతు ధరల చట్టం కావాలని, వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి కాపాడాలని పోరాటాలు చేస్తున్న రైతు సంఘాలు కలిసి కార్మిక కర్షక ఐక్యతతో ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మెలకు పిలుపునిచ్చాయని తెలిపారు. ఎటువంటి షరతులు లేకుండా అమెరికా నుంచి వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులు, దిగుమతులు చేసుకోవడం ద్వారా భారత వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు కుదేలవుతున్నాయని వారు తెలిపారు. పేదలకు ఆసరాగా ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసి పేదల పొట్ట కొట్టేలా కొత్త చట్టాన్ని తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కిలారి పెద్దబ్బాయి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాలేటి ఆనందరావు, కొండ్రు అంజయ్య, అడ్డగొట్టు నరసయ్య, ప్రేమల సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

### అక్షర కేంద్రాలు అభ్యున్నతిపై అధికారులతో సమీక్షించిన ఎంపీడీవో సురేష్‌బాబు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం నాడు మండలంలోని అక్షర కేంద్రాల్లో అభ్యున్నతిపై ఎంపీడీవో సురేష్‌బాబు అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం 5గంటల 30నిమిషాల నుండి 7గంటల వరకు ఖచ్చితంగా పని చేయాలని ఎంపీడీవో సురేష్‌బాబు సూచించారు. పీడీఓలు, క్షేత్ర స్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఆన్‌లైన్ అటెండెన్స్ తప్పక సబ్మిట్ చేయాలని ఎంపీడీవో సురేష్‌బాబు ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో ప్రసూన, వెలుగు ఏపీఎం టి.బాబురావు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో వాసంతి, వెలుగు సీసీలు రామాంజనేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిని

## మర్యాదపూర్వకంగా కలిసిన వీఆర్‌ఓ సంఘ నాయకులు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిని జిల్లా వీఆర్వో సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీఆర్వోల సంఘం ప్రధాన కార్యదర్శి ఏసీ ఆదిరెడ్డి, ఒంగోలు మండల అధ్యక్షులు ఎస్‌కేఎస్ దాని, జిల్లా నాయకులు వినోద్, మహిళా సంఘం నాయకులు జయలక్ష్మీ, అరుణ, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



**దర్శి, ఫిబ్రవరి 6, ప్రభాతవారక్త**
దర్శి నియోజకవర్గ స్థాయిలో దర్శి ఈఆర్వో ఎస్.జాన్సన్ అధ్యక్షతన మీటింగ్ నిర్వహించారు. టీడీపీ పార్టీ తరుపున ఎం.వెంకటేశ్వర్లు, ఐఎన్‌సీ తరుపున పాలేసు, వైఎస్సార్‌సీపీ తరుపున ఈ.శ్రీనివాసులురెడ్డి, దర్శి తహసీల్దార్ ఎం.శ్రావణ్ కుమార్, ముండ్లమూరు డిప్యూటీ తహసీల్దార్ ఫణీంద్ర, దొనకొండ ఆర్ఐ రామారావు, దర్శి ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ టి.దేవప్రసాద్, ఎలక్షన్ ఎస్‌ఏ టీవీఎంఎస్ ప్రసాద్ పాల్గొన్నారు. సదరు సమావేశంలో ఓటర్ల మార్పులు, చేర్పులు, తొలగింపులు నిరంతర ప్రక్రియ అవుతుందని, ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రానికి ఒక బీఎల్‌ఓని నియమించియున్నామని, అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు బీఎల్‌ఏలను నియామకానికి జాబితాను సమర్పించాలని, ఏమైనా సలహాలు అభ్యంతరాలు ఉన్న యెడల తెలియజేయాలని ఈఆర్వో తెలియజేశారు. బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో ఎలక్ట్రోల్స్ మ్యాపింగ్ 2002 వర్సెస్ 2025 తక్కువ ప్రోగ్రెస్ చేసిన వారిని, ఓటరు జాబితాలో వైట్ కలర్ ఫోటోలు స్థానంలో కలర్ ఫోటోలను సేకరించాలని ఫోటోలు సరిలేనివి ఓటరు జాబితాలో అన్ని రకాలైన సవరణలకు సంబంధించి ఫారం 8లు అప్లై చేయాలని ఈఆర్వో తెలియజేశారు.

## జడ్పీహెచ్‌ఎస్‌ను సందర్శించిన ఎంఈఓ-1



**ముండ్లమూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండల ఎంఈఓ-1 షేక్ కాలేషావలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముండ్లమూరును సందర్శించి 100 రోజుల ప్రణాళికలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు జరుగుతున్న సోషల్ స్టడీస్ స్టడీ అవర్‌ను పరిశీలించారు. ఈ సమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్టడీ అవర్‌కు హాజరై ఉన్నాఉ. తదుపరి పాఠశాల హెచ్‌ఎం లోకసాని మాధవిలతతో కలిసి స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి పదవ తరగతి విద్యార్థులు రాసిన స్లిప్ టెస్ట్ పేపర్లను పరిశీలించి, విద్యార్థుల విద్యా ప్రమాణాల గురించి ఆరా తీశారు. బాగా వెనుకబడిన విద్యార్థుల విషయంలో తగు సూచనలు జారీ చేశారు. ఆడ పిల్లలకు కేజీబీవీ ముండ్లమూరు నందు, మగ పిల్లలకు ఏపీ గురుకుల పాఠశాల దర్శి నందు సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేయడానికి జిల్లా విద్యాశాఖాధికారి ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు.

## విజన్ మాడ్యూల్ 3 కార్యాచరణ ప్రణాళికపై శిక్షణ



**త్రిపురాంతకం, ఫిబ్రవరి 6,ప్రభాతావార్త**
మండల కేంద్రంలోని వెలుగు ఆఫీస్ నందు ఏపీఎం ఎడ్వర్డ్ పాల్గొని మహిళా సమైక్య మోడల్ కమ్యూనిటీ లెవెల్ ఫెడరేషన్‌గా రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో మండలాన్ని మోడల్‌గా ఎంచుకొని పనిచేయుటలో భాగంగా విజన్ మాడ్యూల్3 నాలుగో రోజు శిక్షణ కార్యక్రమంలో మండల సమాఖ్య ఈసి సభ్యులకు, సభ్యురాలు యొక్క వ్యక్తిగతముగా, కుటుంబపరంగా, మరియు గ్రామ పరంగా ఇప్పటి వరకు సంఘం ద్వారా వారి వారి జీవితాల్లో వచ్చిన మార్పులు, పొందిన ప్రయోజనాలు, సాధించిన విజయాలు, సమకూర్చుకున్న ఆస్తులు, మరియు రాబోవు ఐదు సంవత్సరాల కాలంలో ఇంకా ఎలా మరింత అభివృద్ధి చెందాలో పలు అంశాలపై ఈ రోజు శిక్షణ కార్యక్రమంలో అందరు ఈసి సభ్యులు టీమ్‌లుగా ఏర్పడి ఒకరికొకరు చర్చ ద్వారా తెలిసుకోవటం జరిగిందని పలు విషయాల మీద చర్చించి శిక్షణలో పాల్గొన్నవారికి తెలియజేశారు. ఈరోజు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఏపీఎం ఎడ్వర్డ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు బి.ప్రభావతి, సిసిలు ఆంజనేయులు, జ్యోతి అకౌంటెంట్ కృష్ణవేణి, విఒఎలు, మండల సమాఖ్య ఈసి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హసనాబాద్ గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు

### అన్నం పెద్ద అంకయ్య అనారోగ్యంతో మృతి

### - మృతుడి భౌతిక కాయానికి నివాళులర్పించిన

### యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు





**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలం హసనాబాద్ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ఉన్నం పెద్ద అంకయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పార్టీ శ్రేణులు, నాయకులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పెద్దదోర్నాల మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిన వ్యక్తిగా, పార్టీ వీరాభిమానిగా సేవలందించారు. ఎన్టీఆర్ పై అభిమానంతో మండల కేంద్రమైన దోర్నాల్లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు 1 లక్ష 50 వేల రూపాయలు విరాళంగా అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఉన్నం పెద్ద అంకయ్య మృతి సమాచారం అందుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు హసనాబాద్ గ్రామాన్ని సందర్శించి మృతుడు పెద్ద అంకయ్య భౌతిక కాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉన్నం అంకయ్య తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పని చేసిన నాయకుడని, ఆయన లేని లోటు టీడీపీకి తీరని నష్టం. మృతుడి కుటుంబానికి టడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు హామీ ఇస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబుతో పాటు టీడీపీ మండల కన్వీనర్ షేక్ మాబు, పార్లమెంట్ టీడీపీ జిల్లా సహాధ్యక్షుడు ఇరికసాని దేవయ్య, టీడీపీ కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై విచారణకు రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యుడు రాక



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దేవరా యాధిత్యాపై వచ్చిన ఆరోపణలపై విచారణ నిమిత్తం వచ్చిన జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యుడు పాకనాటి గౌతంరాజు శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని పర్యటించారు. తొలుత ఎస్సీ సంఘాలు ఎస్సీ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ దావాఖానాలోని సూపరింటెండెంట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రభుత్వ దావాఖానాలో పనిచేస్తున్న సిబ్బందితో పరిచయ కార్యక్రమం జరిగింది. అనంతరం సూపరింటెండెంట్ యాధిత్యపై వచ్చిన పలు అభియోగాలపై గంటల తరబడి సుదీర్ఘ విచారణ జరిగింది. ఆ తరువాత ఫిర్యాదు దాఉలైన మహిళ పారిశుధ్య కార్మికులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ ఏడుగురు పారిశుధ్య మహిళా కార్మికుల నుంచి వారు చెప్పిన వివరణ అంతా సేకరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య కార్మిక ఉద్యోగాల పేరుతో మహిళలమైన మమ్మల్ని నియమించుకొని మా నుంచి భారీ వసూళ్ళకు పాల్పడి 3 సంవత్సరాల పాటు మాతో వెట్టిచాకిరి చేయించుకుని జీత భత్యాలు నయాపైసా ఇవ్వకుండగా ఉద్యోగాల నుంచి నిర్ధాక్షణ్యంగా తొలగించాడని, ఉద్యోగాల పేరుతో మా నుంచి డబ్బులను దోచుకున్న సూపరింటెండెంట్‌పై చర్యలు గైకొనాలని, ఆ దళిత మహిళలు వేడుకున్నారు. బాధిత పారిశుధ్య మహిళ కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికులుగా నియమించుకునేందుకు నియమించుకునేందుకు మధ్యవర్తుల ద్వారా ఇక్కడి సూపరింటెండెంట్ మనిషికి లక్ష రూపాయలు చొప్పున 7 మందికి కలిపి ఇచ్చారని ఆ విధంగా నియమితులైన వారు మూడేళ్ళుగా జీతభత్యాలు లేకుండగా పని చేశారని, చివరకు ఆ పారిశుధ్య కార్మికులకు పోస్టులు లేవని నిర్ధాక్షణ్యంగా తొలగించారని దాంతో ఈ నెల 2వ తేదీన విజయవాడలోని రాష్ట్ర ఎస్సీ కమీషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆ మహిళ బాధితులు తెలిపారు. విచారణ అనంతరం రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యుడు పాకనాటి గౌతంరాజు మాట్లాడుతూ బాధితుల ఫిర్యాదు మేరకు విచారణకు యర్రగొండపాలెం వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ యాధిత్య, అలాగే ఆ పారిశుధ్య మహిళ ఫిర్యాదుదారులతో వేరువేరుగా చర్చించినట్లు పేర్కొన్నారు. న్యాయ అన్యాయాలను గ్రహించినట్లు, ఆ విచారణ పూర్తి నివేదికను రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ అయిన కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌కు నివేదిస్తానని, ఎస్సీ పేద మహిళలకు జరిగిన అన్యాయంపై తప్పక చర్యలు గైకొంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మంజునాథరెడ్డి, జిల్లా అధికారి లక్ష్మా నాయక్, ఆరోపణలు ఎదుర్కొంటున్న సూపరింటెండెంట్ డాక్టర్ యాధిత్య ఉన్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



**మార్టూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సు మేరకు దుద్దుకూరు గ్రామానికి చెందిన ముప్పాళ్ళ ప్రసాద్‌కు అత్యవసర చికిత్స కొరకు ఎల్‌ఓసీ ద్వారా 12 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం అందజేశారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ బహుకరణ

**దర్శి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
శివరాజ్‌నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఎల్ఐసీ మేనేజర్ హనుమంతరావునాయక్ వారి తండ్రి వర్థంతి సందర్భంగా పాఠశాల పిల్లలకు రూ.2500 విలువ గల నోట్ బుక్స్, క్రేయాన్స్, పెన్సిల్స్ ప్రధానోపాధ్యాయులు ధనిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. వారు మాట్లాడుతూ ధనిరెడ్డి వెంకటరెడ్డి పాఠశాలలో చేస్తున్న కార్యక్రమాలు నచ్చి ఆయన ఇచ్చిన పిలుపు మేరకు అన్నదానం చేస్తే ప్రాణం నిలబెడతారు, కాని విద్యాదానం చేయటం వలన ఒక తరం మానవాళిని ప్రగతిపథంలోకి తీసుకెళ్తుందని చెప్పగా విని నేను విద్యా దానం చేయాలని అనుకొని ఇస్తున్నాను. ఈ కొద్ది సాయం పిల్లలకు ఉపయోగపడితే చాలు అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ ఏజెంట్స్ ఎం.వెంకటేశ్వరరెడ్డి, బిక్షాలురెడ్డి, వైవీ రెడ్డి లు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు ఎస్సెస్పీ కాలనీలోని గురుకుల పాటశాల నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్ధినీ, విద్యార్థులకు 125 మందికి ఎగ్జామ్ మెటీరియల్ అందజేశారు. ఈ మెటీరియల్‌ను దేవత వరప్రసాదరావు, పొదిలి పెద్దిరాజు, సీహెచ్ వి.రోశారావులు ఇవ్వడమైంది.

## గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం ధ్యేయం

### - సిసిరోడ్లకు భూమి పూజ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి





**రాచర్ల, ఫిబ్రవరి 6 ,ప్రభాతవార్త**
గ్రామాల అభివృద్ధే ఎన్డీయే కూటమి ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈనెల 14, 15 తేదీల్లో సింగరాయకొండ మండలం పాకలలో జరగనున్న బీచ్ ఫెస్టివల్ లోగోను శుక్రవారం ఆయన రాయల్ రీసార్ట్‌లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, కలెక్టర్ పి రాజబాబులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని గౌతవరం గ్రామానికి రూ.73 లక్షలతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అందులో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి, ఎమ్మెల్యేలకు రాష్ట్ర జిబిసి డైరెక్టర్ కటిక యోగానంద్ ఆధ్వర్యంలో మండల కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి శివరామిరెడ్డి, పిఆర్ డిఈ ఎన్ వి సుబ్బారెడ్డి, ఎంపీడీవో ఎస్ వెంకటరామిరెడ్డి, తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు, ఏఈలు రంగస్వామిరెడ్డి, సుబ్బారావు, నాయకులు జి జీవనేశ్వరరెడ్డి, ఏ శ్రీనివాసరెడ్డి, బి పుల్లారెడ్డి, వై సంజయ్, మాజీ జెడ్పిటిసి రంగసాయి, స్థానిక నేతలు ఎస్ వెంకటపతి, శ్రీహరి రామకోటయ్య, శ్రీనివాసులు, ఉలాపు శంకర్ నాయుడు, గోన కాశయ్య, మహిళ సమైక్య ప్రతినిధులు విజయలక్ష్మి, నిర్మల, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ముండ్లమూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
ముండ్లమూరు ఎమ్మార్సీలో ఎంఈఓ కాలేషావలి,ఎంఈఓ-2 ఎస్.వెంకట సుబ్బయ్య తో యుటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న స్టేట్ కౌన్సిలర్ గోగుల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.తిరుపతి రెడ్డి, జిల్లా కౌన్సిలర్ ఎస్‌కే మస్తాన్‌వలి, పనిదం శ్రీనివాసరావు, ముద్దపాటి శ్రీనివాసరావు, తొలుచరి శ్రీనివాసులు, దినేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రంగనాయక స్వామి ఆలయంలో వేలం పాటలు



**రాచర్ల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
మండలంలోని జెపిచెరువు అటవీ ప్రాంతంలో వెలసియున్న శ్రీ నెమలిగుండ రంగనాయక స్వామి దేవస్థానంలో ఉదయం 11 గంటలకు ఈ ప్రొక్యూర్మెంట్ సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో మల్లవరపు నాగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలనీలాలు, టెంకాయలు అమ్ముకొనుట, కొబ్బరి చిప్పల ప్రోగు, కాఫీ, టీ, టిఫిన్, క్యాసెట్లు, ఫోటోలు, గాజులు, బొమ్మలు, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్, గుండం వద్ద ఫోటోలు, తదితర వ్యాపార కార్యక్రమాలు సంవత్సరం పాటు నిర్వహించుకునేందుకు ఈ వేలం పాటలు నిర్వహిస్తున్నామని ఆసక్తిగల వారు ధరావత్ చెల్లించి వేలంపాటల్లో పాల్గొనాలన్నారు. ఈ వేలంపాటలు దేవాదాయ ధర్మదాయ శాఖ నిబంధనలకు లోబడి క్రయవిక్రయాలు జరపవలసి ఉంటుందని, ఆలయంతో సంబంధం, ఆలయానికి బకాయి ఉన్నవారు పాల్గొన రాదని తెలిపారు. వివరాలకు 9603322656 నంబర్ సంప్రదించాలని ఆయన కోరారు.

## పన్నులను ఆన్ లైన్ ద్వారా చెల్లించాలి : ఎంపీడీవో అజిత



**తాళ్లూరు,ఫిబ్రవరి6,ప్రభాతవార్త**
ఇంటి పన్నులను ఆన్ లైన్ ద్వారానే చెల్లింపులు జరపాలని ఎంపీడీవో పి. అజిత సూచించారు. మండలంలోని కొర్రపాటివారిపాలెంలో సచివాలయం సిబ్బంది చేపడుతున్న ఇంటి పన్నుల వసూళ్లను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పన్నుల వసూలు ఆన్ లైన్ ద్వారానే నిర్వహించాలని సూచించిందని చెప్పారు. ఇంటి పన్నులు చెల్లించే వారి మొబైల్ ఫోన్ ద్వారా ఎక్కడి నుంచైనా డిజిటల్ చెల్లింపులు జరుపుకోవచ్చని తెలిపారు. డిజిటల్ చెల్లింపులపై పంచాయతీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. పన్నుల వసూలులో నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం యూనిఫైడ్ ఫ్యామిలీ, అక్షరాంధ్ర సర్వేను, చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్ల పూడి వేణు బాబు, పంచాయతీకార్యదర్శి శేషమ్మ,సచివాలయంసిబ్బంది పాల్గొన్నారు.

### రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు : అద్దంకి ఆర్డీవో లక్ష్మి ప్రసన్న





**తాళ్లూరు,ఫిబ్రవరి6,ప్రభాతవార్త**
రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందజేస్తుందని, మీ భూమి మీ హక్కు అని అద్దంకి ఆర్డీవో లక్ష్మి ప్రసన్నపేర్కొన్నారు. శుక్రవారం బొద్దికూరపాడు గ్రామ సచివాలయంలో శంకరనారాయణపురం రెవిన్యూలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ రైతుల భూమిపై సర్వహక్కులు రైతులకే ఉంటుందని, దరఖాస్తు చేసిన వెంటనే రెవెన్యూ అధికారులు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తారని చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. రీ సర్వే పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికీ పాస్‌పుస్తకాలు అందజేస్తారని తెలిపారు. తహసీల్దార్ బచ్చల వెంకటరమణారావు మాట్లాడుతూ రీ సర్వే పూర్తయిన రైతులకు సంబంధిత పత్రాలను పరిశీలించి పాస్ పుస్తకాల మంజూరు చేస్తా మన్నారు. వీటి పై క్యూ ఆర్ కోడ్ ను ముద్రించిందన్నారు. దీని ద్వారా భూమి వివరాలను రైతులు తెలుసుకోవచ్చన్నారు. కొత్తగా పంపిణీ చేసే పాస్ పుస్తకాలలో ఏమైనా తప్పులు ఉంటే అర్జీలు సమర్పించాలన్నారు. రెవిన్యూ సిబ్బంది పరిశీలించి సరిచేస్తారని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మందా శ్యాంషన్, సొసైటీ మాజీ అధ్యక్షులు, ఉప సర్పంచ్ పులి ప్రసాదురెడ్డి, ఎంపీటీసీ బాల కోటయ్య,రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్,ఆర్ఐ ఎంవీఎస్ సుధీర్ కుమార్,టీడీపీ నాయకులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి, వీఆర్వో టి. చిన్ని కృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

## వికసిత్తు భారత్‌లో విద్యార్థులు భాగస్వాములు కావాలి

### - కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలమణి



**ఒంగోలు,ఫిబ్రవరి6,ప్రభాతవార్త**
ఈరోజు ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి విశ్వవిద్యాలయ రిజిస్టర్ హరిబాబు ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయంలోని సెమినార్ హాల్ నందు ప్రధానమంత్రి మోడీ మంత్రా కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు భాగస్వామ్యులు అయినారు ప్రధానమంత్రి మాట్లాడుతూ భారతదేశంలోని విద్యార్థిని విద్యార్థులు దేశ చరిత్రను అవగాహన చేసుకోవాలని స్త్రీ సాధికారతను సాధించుకోవాలని విద్యార్థులు ప్రొఫెషనల్ స్కూల్స్ లోను లైఫ్ స్కిల్స్ లోనూ ప్రాధాన్యతను పెంపొందించుకోవాలని స్ట్రాంగ్ కమ్యూనికేషన్స్ అలవర్చుకోవాలని రియల్ కాన్ఫిడెన్స్ను విద్యార్థులు నేర్చుకోవాలని టైం మేనేజ్మెంట్ వేద కాలం నాటి మ్యాథమెటిక్స్‌ను నేర్చుకోవాలని ఆటలలో వ్యక్తిగత పోటీలు పెంపొందించుకోవాలని రైట్ డైరెక్షన్లో జరుగుతున్న పరీక్షల్లో ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలని బిగ్ డ్రీమ్స్ కనాలని కలలను సహకారం చేసుకోవాలని స్కిల్ డెవలప్మెంట్ చేసుకోవాలని దీనితో పాటు టెక్నాలజీని నేర్చుకోవాలని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వికసిత్ భారత్ 2047 నాటికి విద్యార్థిని విద్యార్థులు భాగస్వాములు కావాలని ప్రధానమంత్రి నిర్దేశించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఈ కార్యక్రమా నిర్వహణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్‌కుమార్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమమును జయప్రదం చేయడం జరిగింది

## నాణ్యమైన విద్యుత్ సరఫరాకు రూ.6 వేల కోట్లతో అభివృద్ధి పనులు

### - రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





**కొమరోలు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
రాష్ట్రంలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడానికి రూ.6వేల కోట్లరూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం కొమరోలు మండలం కశినపల్లి గ్రామంలో రూ.3.60 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కేవి సబ్ స్టేషన్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి 200 సబ్ స్టేషన్లను నిర్మించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. పనులు ప్రారంభించిన సబ్ స్టేషన్లు పూర్తి చేసి ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచబోమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చార్జీలు తగ్గించామని ఆయన అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన ఆర్‌డిఎస్ పనులను మార్చి నాటికి పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. గిద్దలూరు నియోజకవర్గం పరిధిలో అవసరమైన విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేయడానికి మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గిద్దలూరు నియోజకవర్గ కేంద్రంలో గిద్దలూరు డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొనివెళ్తామని పేర్కొన్నారు. గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఈసందర్భంగా ఆయన మంత్రిని కోరారు. గిద్దలూరు నియోజక వర్గంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, నియోజక వర్గ పరిధిలో మరో 5విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని ఆయన మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే విద్యుత్ విద్యుత్ సౌకర్యం చాలా అవసరమని అన్నారు. విద్యుత్ సౌకర్యాలు ఉంటే పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఈ గ్రామంలో నాలుగు నెలల క్రితం విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకు స్థాపన చేశారని కేవలం 4నెలల్లోనే నిర్మాణం పూర్తి చేయడం చేయడం చాలా గొప్ప విషయ మని అన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలు మంత్రి చొరవతో వేగవంతంగా పనులు జరుగుతున్నాయన్నారు. మార్కాపురం జాయింట్ కలెక్టర్ పిశ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, విద్యుత్ శాఖ ఆపరేషన్ సర్కిల్ ఎస్‌సి కట్టా వెంకటేశ్వర్లు, ఇఇ లు పి నాగేశ్వరరావు, ఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### సోపిరాల శివాలయం తిరునాళ్లకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**మార్టూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
చిన్నగంజాం మండలం సోపిరాల శివాలయం వద్ద ఈనెల 15న జరిగే మహాశివరాత్రి తిరునాళ్ళను పురస్కరించుకుని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కలిసి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ టీఎస్‌ఆర్ ఆంజనేయులు, గ్రామ పెద్దలు ఆహ్వానించారు.

7_7.qxd 2/7/2026 12:18 AM Page 1



# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## - మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**మార్కాపురం, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త**



మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మార్కాపురం మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందని పేర్కొన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో క్రింది స్థాయి నుంచే పార్టీని బలోపేతం చేయాలని, భవిష్యత్తులో జరిగే ప్రతి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగులుప్పలపాడు ఎస్సైగా మహేంద్రనాయక్

**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు నూతన ఎస్సైగా బీవీ మహేంద్రనాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై షేక్ రజియా సుల్తానా బేగం మెడికల్ లీవ్‌పై వెళ్లారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ ఉత్తర్వుల మేరకు బీవీ మహేంద్రనాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై మహేంద్ర నాయక్ గతంలో కందుకూరు, నెల్లూరు జిల్లాలో ఎస్సైగా విధులు నిర్వహించారు.

## విధుల్లోకి తీసుకోవాలంటూ నూతన ఎస్సైకు పోలీసులు వినతి

**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు పోలీసు స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది తిరిగి విధుల్లోకి వచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మహేంద్రనాయక్‌కు వినతి అందిస్తున్నారు. గతంలో పని చేసిన సిబ్బంది ఎక్కువ మంది సెలవులు, వివిధ శాఖలలో డిప్యూటేషన్‌పై వారి పలుకుబడి ప్రాధాన్యతను బట్టి వెళ్లారు. స్టేషన్‌లో జరుగుతున్న పరిణామాలపై అధికారులకు చెప్పలేక, ఏమి చేయలేక ఈ నిర్ణయం తీసుకున్నట్లు సిబ్బంది బాహాటంగానే తెలుపుతున్నారు. స్టేషన్‌కు పట్టిన అమావాస్య చీకట్లు తొలగిపోయాయని సిబ్బంది భావిస్తున్నట్లు వినికిడి. గతంలో రూరల్ సీఐ స్థానిక ఎస్సై ఇరువురు సిబ్బంది పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుపుతున్నారు. వారికి తోడు సచివాలయం మహిళా పోలీసులు మరింత ఆనందంతో వారి ఆనందాన్ని మిగతా సచివాలయ సిబ్బందితో పంచుకోవడం గమనార్హం.

# సకాలంలో సర్వే కార్యక్రమాలను పూర్తి చేయాలి

## - ఎంపీడీవో శంకరరావు

**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సిబ్బందిని ఎంపీడీవో వై.శంకరరావు ఆదేశించారు. మండలంలోని చుండి సచివాలయంను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. సకాలంలో సర్వేలను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూపు - 2 పరీక్షల్లో ఉద్యోగాలు సాధించిన సురేష్ , జయసూర్యలకు ఘన సన్మానం

**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



విద్య జీవితాన్ని మార్చింది అనడానికి పరుసు సురేష్, దమ్ము జయసూర్యలే నిదర్శనమని నల్లదలపూరు ప్రధానోపాధ్యాయులు బీరకాయల మాధవరావు అన్నారు. ఈ మధ్య విడుదలైన గ్రూపు-2 కందుకూరు నియోజకవర్గానికి చెందిన పరుసు సురేష్ సబ్ రిజిస్టర్‌గా,దమ్ము జై స్యూ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికయ్యారు. వీరిరువురు నల్లదలపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బీరకాయల మాధవరావు ఆధ్వర్యంలో వీరిని ఘనంగా సన్మానించారు. గ్రూపు 2 లో ఉద్యోగాలు సాధించిన సురేష్ జయ సూర్య మాట్లాడుతూ తాము పేదరికంలో ఉన్న కుటుంబం నుంచి వచ్చి కష్టపడి చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించామని, పాఠశాల విద్యార్థులు కూడా కష్టపడి చదివి మంచి ఉన్నతస్థితికి ఎదగాలని, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలని వారు సూచించారు. అనంతరం వారిరువురును పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

# 12న జాతీయ సమ్మెకు స్వచ్ఛందంగా తరలిరండి

**లింగసముద్రం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



లింగసముద్రం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్‌కి ఆశా వర్కర్లు అందరూ కలిసి 12వ తేదీన జాతీయ సమ్మె నిర్వహించడం జరుగుతుందని, కాబట్టి ఈ సమ్మెలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొంటున్నారని కాబట్టి 12వ తేదీన మేము మా డ్యూటీలు చేయకుండా మా సమస్యలపరిష్కారం కోసం సమ్మెలో పాల్గొంటున్నామని, ఈ విషయాన్ని ముందుగా తమరికి నోటీసు ద్వారాతెలియపరుస్తున్నామని ఆశావర్కర్లు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానానికి వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12వ తేదీన జాతీయ సమ్మె నిర్వహించడం జరుగుతుందని, కార్మిక సంఘం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల స్థానంలో కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ, ఈ జాతీయ సమ్మెను నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షులు టీవీవీ ప్రసాద్ తెలియజేశారు. కాబట్టి ప్రతి ఆశా వర్కర్ ఈ సమ్మెలో పాల్గొనాల్సిందిగా తెలియజేశారు.

# శక్తియాప్‌తో మహిళలకు రక్షణ

## - ఎస్సై మాధవరావు

**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



శక్తి యాప్ మహిళలకు కొండంత రక్షణగా ఉంటుందని ఎస్సై మాధవరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మండల వీఓఏలకు నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళలు, పిల్లలపై జరిగే నేరాల నియంత్రణకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా శక్తియాప్‌ను మహిళలకు వజ్రాయుధంగా అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రతి మహిళా ఆండ్రాయిడ్ ఫోన్లో శక్తి యాప్‌ను పొందు పరుచుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అప్రమత్తత కల్పిస్తూ వీఓఏలు ప్రముఖ పాత్ర వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీఎం ఎం.లక్ష్మీనారాయణ, సీసీలు తిలకమ్మ, సునీత, దానియేలు, వీఓఏలు, మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులకు జనసేన శుభాకాంక్షలు

**మార్కాపురం, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త**



మార్కాపురం జిల్లా ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సెక్రటరీగా చినమన గుండ్ల జనార్దన్ రావు, జిల్లా పబ్లిసిటీ సెక్రటరీగా పెద్దిశెట్టి శేఖర్ నాయుడు ఎన్నికైన సందర్భంగా జనసేననాయకులు కంభంవెంకటరమణరావు వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంభం వెంకటరమణ రావు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణలో యూనియన్ నాయకులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. కార్మికుల సంక్షేమానికి కట్టుబడి పని చేయడమే కాకుండా, సంస్థ అభివృద్ధికి కూడా తమ సేవలు అందించాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన నాయకులు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్‌పై చీటింగ్ కేసు

**కందుకూరు పిబ్రవరి 6,ప్రభాతవార్త**

కందుకూరు ఎల్ఐసీ కార్యాలయంకు సంబంధించిన పూజల శ్రీనివాసులు అనే ఏజంటు పలు అక్రమాలకు అవినీతికి పాల్పడ్డారంటూ ఇటీవల మీడియాలో పలు ఆరోపణలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కందుకూరు టౌన్ పిఎస్ నందు కందుకూరు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ సైతం ఫిర్యాదు చేశారు.పూజల శ్రీనివాసులు అనే వ్యక్తి గతంలో కందుకూరులో ఎల్ఐసి ఏజెంట్‌గా పని చేస్తూ కొన్ని పాలసీల్లో పాలసీదారులు యొక్క నకిలీ డెత్ సర్టిఫికెట్స్ పెట్టి సుమారు రూ.6,83,650లు చీటింగ్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో కందుకూర్ టౌన్ పిఎస్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుంది

## - అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో మంత్రి గొట్టిపాటి

**కంభం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**





గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని తురిమెళ్ళ, ఎల్ కోట గ్రామాల్లో శుక్రవారం అభివృద్ధి పనులకు ఆయన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు నోచుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టి అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని అన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో శుక్రవారం రూ.11కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో రూ.6.50 కోట్లతో చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించారు. మొదట తురిమెళ్ళ గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించిన పలు సిమెంటు రోడ్లను, అలాగే నర్సిరెడ్డిపల్లి గ్రామంలో కోటి రూపాయలతో నిర్మించబోతున్న బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, ఎల్ కోట గ్రామంలో రూ.5 కోట్లతో నిర్మించిన రోడ్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజాబాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రా భివృద్ధికి చేస్తున్న కృషిని గురించి వివరించారు. కార్యక్రమంలో మార్కాపురం జిల్లాకు చెందిన పలువురు అధికారులు, తురిమెళ్ళ, ఎల్‌కోట గ్రామాల టిడిపి, బిజెపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జరిమానాల సూచిక బోర్డు ఏర్పాటు చేసిన ఎస్ఐ నాగరాజు

**కొమరోలు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



మార్కాపురం జిల్లా కొమరోలు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద శుక్రవారం ఎస్ఐ నాగరాజు జరిమానాల సూచిక పట్టిక ఏర్పాటు చేశారు. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వాహన యజమానులకు హెచ్చరికగా ఎస్పీ హర్షవర్ధన్ రాజు గారి ఆదేశాలతో సూచిక బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఇందులో మైనర్ల కు వాహనాలు ఇస్తే జరిమాన విధించడంతో పాటు వాహన యజమానికి జైలు శిక్ష పడుతుంది అని తెలిపారు. అలానే మద్యం తాగి వాహనం నడిపితే భారీ జరిమానా జైలు శిక్ష పడుతుందని హెల్మెట్ లేకపోవడం, కారు డ్రైవర్ సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం, రాష్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ సరిగా లేకపోవడం త్రిబుల్ రైడింగ్ తదితర అంశాలపై విధించే జరిమానా వివరాలు తెలియచేస్తూ సూచిక పట్టిక ఏర్పాటు చేశారు. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు జరిమానా తప్పదని ఎస్ఐ నాగరాజు వాహనదారులను హెచ్చరిస్తున్నారు.

## గ్రామ స్థాయి నుండి పార్టీ పటిష్ఠతకు కుందూరు నాగార్జున రెడ్డి పటిష్ట అడుగులు

**కొమరోలు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



గిద్దలూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి గ్రామస్థాయిలో వైఎస్సార్‌సీపీ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టే విధంగా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని,గ్రామస్థాయి నుంచి ప్రజలతో బలమైన అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా అల్లినగరంలో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేస్తూ, భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కొమరోలు జడ్పీటీసీ సారె వెంకట నాయుడు, కొమరోలు మండల వైసీపీ నాయకులు నాదెళ్లవెంగయ్య చౌదరి, బెస్తవారిపేట ఎంపీపీ ఓసురారెడ్డి, మండల వైసీపీ నాయుకులు చేదుళ్ల రమణ రెడ్డి, వి మోహన్ రెడ్డి, మండల వైకాపా అధ్యక్షులు వి రవి కుమార్, సర్పంచ్ బంగారు రత్నాలు, వైస్ సర్పంచ్ పోతుగంటి మాబు, వైస్ ఎంపీపీ షేక్ మోలాలి (నన్ను), ఎంపీటీసీ జాజం వెంకట రమణ, మాజీ ఎంపిటిసి బంగారు వెంకటసుబ్బమ్మ, అల్లినగరం పంచాయతీ వైసీపీ నాయకులు బంగారు విశ్వరూపం, గోల్కొండ చాంద్ భాష, గోల్కొండ అబ్దుల్ సుభాన్, గోల్కొండ నాయబ్ రసూల్, వైఎస్సార్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం భరోసా

**మార్కాపురం, ఫిబ్రవరి 6 ,ప్రభాతవార్త**



మార్కాపురం జిల్లా కేంద్రంలోని గడియార స్తంభం సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు పీవీ కృష్ణారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కార్మికులకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిధులు విడుదల చేయడంతో కార్మికుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని తెలిపారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సాయం, ప్రమాద బీమా, ప్రసూతి, వివాహం, వైద్య సహాయ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో రఫీ టీ స్టాల్, కూల్ డ్రింక్ షాపుల ప్రారంభం

**మార్కాపురం, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త**



మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన రఫీ టీ స్టాల్ మరియు రఫీ కూల్ డ్రింక్ షాప్‌లను శుక్రవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రయాణికులకు అవసరమైన మౌలిక సౌకర్యాల కల్పనకు ఇటువంటి వ్యాపార సంస్థలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూడా ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యాక్సిడెంట్‌చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు - సీఐ అన్వర్ బాషా

**కందుకూరు పిబ్రవరి 6,ప్రభాతవార్త**



రోడ్డుప్రమాదాలకు కారకులైన వాహనచోదకుల డ్రైవింగ్‌లైసెన్స్ రద్దవుతుందని కందుకూరు సీఐ షేక్ అన్వర్‌బాషా తెలిపారు.కావున వాహనచోదకులంతా నిబందలనమేరకు వాహనాలను నడపాలని ఆయన సూచించారు.శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని డ్రైవర్లకు సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని,మరియు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే నిబందనలమేరకు వారి వాహనాలు జప్తు చేయడం జరుగుతుందన్నారు.ఇందులో బాగంగా మద్యంసేవించి వాహనాన్ని నడిపిన సంఘటనలో బాధ్యుడైన పోలినేనిపాలెం నివాసి చింతకుంట మాధవ అనే డ్రైవరు లైసెన్స్ రద్దయినట్లు తెలిపారు.గత మార్చి 24న మాచవరం వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన ముగ్గురిలో ఒకతను మృతిచెందినట్లు తెలిపారు.ఈ నేపద్యంలో కందుకూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తెలిపారు. దర్యాప్తు అధికారుల సూచన మేరకు ఆర్టీవో సదరు మాదవ లైసెన్సును ఆరు నెలలపాటు రద్దుపరచినట్లు సీఐ అన్వర్‌బాషా తెలిపారు.కావున వాహన చోదకులంతా నిబందనలు,జాగ్రర్తలు పాటించాలని సూచించారు.

## వాహనాలపై బ్లూ లేదా తీవ్రమైన వైట్‌లైట్లు నిషేదం - కందుకూరు ఆర్టీవో నాగలక్ష్మి

**కందుకూరు పిబ్రవరి 6,ప్రభాతవార్త**



వాహనాలకు తీవ్రమైన కాంతిగల అనధికారిక లైట్ల వినియోగం చట్టరీత్యానేరమని కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారిణి టీవీ నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె స్దానిక ఆర్టీవో కార్యాలయ ఆవరణలో పలు వాహనాలను తనిఖీచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలకు అమర్చుకున్న ఎల్‌ఈడీ లైట్స్ (డ్యాజిలింగ్ లైట్స్) వలన ఎదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. తద్వారా అనేక ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. బ్లూ లేదా తీవ్రమైన వైట్ లైట్లు వినియోగం నిషేధించినట్లు తెలిపారు.ఇతరులకు ఇబ్బంది కలిగించే తీవ్ర కాంతిగల బ్లూ లేదా వైట్ లైట్లు నిషేధించినట్లు తెలిపారు.తెల్లటి లేదా పసుపు రంగులో లైట్లు మాత్రమే చట్టబద్ధమన్నారు.నిబంధనలకు విరుద్ధంగా లైట్లు వాడితే రూ.5వేలు వరకు జరిమానా విధించవచ్చున్నారు. ఈ తనిఖీలో భాగంగా అనధికారిక లైట్లు వినియోగిస్తున్న 4ఆర్టీసీ హైర్ వెహికల్స్‌ను, 12ఆటో రిక్షాలను., 10మోటార్ సైకిల్స్.3కాలేజి బస్సులును, 12ఎల్జీవి వాహనములు., 4మాక్సీ క్యాబ్‌లుకు గల ఎల్‌ఈడీ లైట్లును తొలగించారు.ఈకార్యక్రమంలో పలువురు వాహనచోదకులు పాల్గొన్నారు.

# వెలిగొండకు నిధులు కేటాయించాలి హామీలు నిలబెట్టుకోవాలి

## - అఖిలపక్ష రౌండ్ టేబుల్ డిమాండ్ - 9న కలెక్టరేట్ వద్ద నిరసన

**మార్కాపురం, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త**



పశ్చిమ ప్రాంత ప్రజలకు జీవనాధారమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు వచ్చే రాష్ట్ర బడ్జెట్లో రూ. 2వేల కోట్ల నిధులు కేటాయించాలని అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఎన్నికల ముందు ఎన్‌డీఏ కూటమి ఇచ్చిన హామీ మేరకు 2026 జూన్ నాటికి కృష్ణ జలాలను ప్రజలకు అందించాలని స్పష్టం చేసింది. అలాగే ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీని వెంటనే మంజూరు చేయాలని కోరింది. ఈ మేరకు శుక్రవారం మార్కాపురంలోని పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో అఖిలపక్ష నాయకులు అందే నాసరయ్య, డి సోమయ్యల అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎం శ్యాంప్రసాద్ మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం దశాబ్దాలుగా అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని, ఉపాధి లేక ప్రజలు వలస బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తికాకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రాజెక్టు పూర్తైతే 4.32 లక్షల ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మందికి తాగునీరు అందుతుందని తెలిపారు.ప్రాజెక్టుపై ప్రభుత్వ నిరక్ష్య ధోరణిని నిరసిస్తూ ఈ నెల 9న కలెక్టరేట్ కార్యాలయం వద్ద అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని డాక్టర్ శ్యాంప్రసాద్ ప్రకటించారు.కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె. సైదా మాట్లాడుతూ పోరాటాల ద్వారానే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి సాధ్యమని అన్నారు. ముంపు గ్రామాల బాధితులకు ఇప్పటికీ ఆర్ఆర్ ప్యాకేజీ అందకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి సుదర్శన్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం మాటల్లోనే కాదు, చేతల్లోనూ చిత్తశుద్ధి చూపాలని కోరారు. సీపీఐ, సీపీఎం నాయకులు అందే నాసరయ్య, డి సోమయ్యలు మాట్లాడుతూ రైతులు పంట నష్టాలతో తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని, రూ.4వేల కోట్లు కేటాయిస్తే పూర్తయ్యే ప్రాజెక్టుపై ప్రభుత్వం ఎందుకు నిరక్ష్యం వహిస్తోందో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్, రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని వెలిగొండ ప్రాజెక్టు పూర్తయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# దేశవ్యాప్తసమ్మె- గోడపత్రిక ఆవిష్కరణ

**కందుకూరు పిబ్రవరి 6,ప్రభాతవార్త**



పలు అసంఘటిత కార్మిక సమస్యల పరిష్కారం నిమిత్తం ఈ నెల 12వ తేదీన సీపీఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సమ్మె జరుగనుంది.ఇందులో బాగంగా కందుకూరు పట్టణంలో ప్రదర్శన సభ జరుగుతుందని సీఐటీయూ పట్టణ అధ్యక్షకార్యదర్శులు రమేష్,సల్మా, మహేష్‌లు తెలిపారు. ఈ సభలో జిల్లా నాయకులు పాల్గొంటారన్నారు. ఇందునిమిత్తం కందుకూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుకృవారం గోడపత్రిక ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నేతలు దాసరి మహేష్ బాబు సహాయ కార్యదర్శి ఎస్ఏ గౌస్ డి.ఎం.రాయుడు పాల్గొన్నారు.సభను జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు.

## దెబ్బతిన్న వంతెనపై భారీ వాహనం

## ఇరుక్కొని రెండు గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**





సంతనూతలపాడు మండలం ఎండ్లూరు డొంక వద్ద గల దెబ్బతిన్న ఆర్‌అండ్‌బి వంతెనపై భారీ వాహనం ఇరుక్కొని ఒంగోలు - కర్నూలు రహదారిపై శుక్రవారం ఉదయం రెండు గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఒరిస్సా నుండి బల్లారికి భారీ మిషన్లతో భారీ వాహనం ఈ ప్రాంతం నుండి వెళ్తూ ఈ దెబ్బతిన్న వంతెన వద్ద ఇరుక్కొని ఆగిపోయింది.దీంతో ఒంగోలు- కర్నూలు రహదారిపై రెండు వైపులా ట్రాఫిక్‌కు శుక్రవారం 7 గంటల నుండి 9గంటల వరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. తదుపరి పోలీసు, ట్రాఫిక్ పోలీసులు లారీ గొలుసులతో ఆయా నిలిచిపోయిన పెద్ద వాహనాన్ని బయటకు తరలించి ట్రాఫిక్ అంతరాయంను తొలగించారు. సంతనూతలపాడు, చీమకుర్తి, ఒంగోలు తాలూకా, మద్దిపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు, కృష్ణయ్య, హరిబాబు, వెంకట సూర్య, ఏఎస్సైలు ప్రసాదు, వెంకట్రావు, ట్రాఫిక్ పోలీసు, పోలీసు సిబ్బంది దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకొని ట్రాఫిక్‌ను పునరుద్దరించారు.

## ఎట్టకేలకు పశువులు సంతను ప్రారంభించిన

## మద్దిపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి ప్రసాద్

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



సంతనూతలపాడులోని మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రధాన కార్యాలయం నందు శుక్రవారం నాడు గతంలో ఆగిపోయిన పశువుల సంతను ఎట్టకేలకు మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ ప్రారంభించారు. పశువుల సంతను పునరుద్దరించి మార్కెట్ కమిటీ ఆదాయం పెంపుకు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, పర్యవేక్షణలో మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రతి శుక్రవారం ఈ మార్కెట్ కమిటీలో పశువుల సంతను మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ ఖాజావలి, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ పి.దానమ్మ, కమిటీ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరక్టర్లు రమణమ్మ, వెంకాయమ్మ, పఠాన్ పర్వీన్, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారికట్లలో రేషన్ దుకాణం తనిఖీ చేసిన మార్కాపురం జేసీ పులి శ్రీనివాసులు

### - రేషన్ దుకాణంలో రికార్డులు పరిశీలన

**కొనకనమిట్ల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



మండలంలోని చిన్నారికట్లలో చౌక ధరల దుకాణాన్ని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు శుక్రవారం తనిఖీ చేశారు. లబ్దిదారులకు సక్రమంగా పంపిణీ చేయడం లేదన్న సమాచారం రావడంతో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. బియ్యం, ఇతర నిత్యవసర సరుకులు పరిశీలించగా, తేడాలు ఉన్నట్లు వెల్లడైంది. పంపిణీ సక్రమంగా చేయట్లేదని కార్డుదారుల ఫిర్యాదు మేరకు తనిఖీలో నిర్ధారణ కావడంతో 6ఏ కేసు నమోదు చేశారు. జేసీతో పాటు తహసీల్దార్ ఆవుల సురేష్, వీఆర్వో కే.రాజశేఖర్‌రెడ్డిలు ఉన్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ప్రజలకు సేవలను అందించాలి - ఎంపీడీవో వై.శంకరరావు

**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



ఆధార్ కేంద్రానికి వచ్చిన వారికి సకాలంలో సేవలను అందించాలని ఎంపీడీవో వై.శంకరరావు అన్నారు. మండలంలోని పోకూరులో ఆధార్ కేంద్రం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కేంద్రంలో సమయ పాలనను పాటించాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో నారాయణరావు, తదితరులు ఉన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ సత్యసాగర్

**మార్టూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



మార్టూరు గ్రామంలోని ఎంపీపీ పాఠశాల క్వారీ గుంటలు పాఠశాలను సమగ్ర శిక్ష జిల్లా ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ వి.సత్యసాగర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్శనలో భాగంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను చతుర్విధ ప్రక్రియల ద్వారా పరీక్షించారు. పాఠశాలకు సంబంధించిన వివిధ రిజిస్టర్లు, అపార్ నంబర్ల నమోదు పురోగతి, వలస వెళ్లే కుటుంబాల వివరాలపై చర్చించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి భోజన నాణ్యతను స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న 75 రోజుల జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం పురోగతిని పర్యవేక్షించారు. అమలు,బోధనలో జాదూ పిటారా కిట్లవినియోగం,ప్రేరణ రిజిస్ట్రేషన్ల పురోగతి, గ్రాంట్లవినియోగం తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులు జి.అనురాధతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్శనలో భాగంగా ఎంఈఓ ఆఫీసుని సందర్శించి సీజనల్ హాస్టళ్ల ప్రతిపాదనలు,అలాగే రవాణా సౌకర్యాలు లేని ప్రాంతాల నుంచి పాఠశాలకు హాజరవుతున్న విద్యార్థుల కోసం రవాణా భత్యం ప్రతిపాదనలు సమర్పణపై మండల సాంకేతిక సిబ్బందితో చర్చించారు.ఈ కార్యక్రమంలో సీఆర్ఎంటీ రామారావు, రమేష్, మండల సాంకేతిక సిబ్బంది వాసు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 28లోపు ట్రేడ్ లైసెన్స్ పునరుద్ధరణకు అవకాశం

### - వడ్డీ లేకుండా వ్యాపార పన్ను చెల్లించవచ్చు - కమీషనర్ పర్వతనేని శ్రీధర్

**కనిగిరి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని పట్టణంలోని అన్ని వ్యాపార సంస్థల యజమానులకు తెలియజేయునదేమనగా, 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్స్, వ్యాపార పన్నును ఈనెల 28వ తేదీ లోపు ఎటువంటి వడ్డీ లేకుండా చెల్లించవచ్చని కనిగిరి మున్సిపాలిటీ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే 01-03-2026 నుంచి 31-03-2026 వరకు చెల్లించు వ్యాపార పన్నుపై 25 శాతం వడ్డీ, అలాగే 01-04-2026 నుంచి 01-12-2026 వరకు చెల్లించు మొత్తంపై 50శాతం వడ్డీ వర్తించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కావున పట్టణంలోని అన్ని వ్యాపార సంస్థల యజమానులు ఈ నెలాఖరు లోపు ట్రేడ్ లైసెన్స్‌ను పునరుద్ధరించుకొని, వ్యాపార పన్నును వడ్డీ లేకుండా చెల్లించి కనిగిరి పురపాలక సంఘానికి సహకరించాల్సిందిగా కమీషనర్ విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే ఉగ్ర అన్నకు జన్మదిన శుభాకాంక్షలు

### - కొల్లూరి శ్రీనివాసులు

**కనిగిరి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని విజయలక్ష్మి క్రాకర్స్ ప్రొప్రైటర్ కొల్లూరి శ్రీనివాసులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్ర అన్న నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని కనిగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా భావంతో పని చేస్తున్న ఉగ్రన్న నాయకత్వం ఆదర్శనీయమని కొల్లూరి శ్రీనివాసులు పేర్కొన్నారు.

## చిన్న ఇర్లపాడులో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

### - రీ సర్వే గ్రామ సభ



**కనిగిరి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

కనిగిరి మండలం చిన్న ఇర్లపాడు గ్రామ పంచాయతీలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం, రీ సర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, కనిగిరి తహసీల్దార్ నర్రా జయలక్ష్మి పాల్గొన్నారు. గ్రామ సభలో రీ సర్వే ప్రక్రియపై వివరాలు తెలియజేస్తూ భూ సంబంధిత అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార విధానాలపై అధికారులు సూచనలు చేశారు. అనంతరం అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండారెడ్డి కృష్ణారెడ్డి, వెలిగండ్ల మండల టీడీపీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, కనిగిరి మండల కన్వీనర్ పిచ్చుల శ్రీనివాసులురెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కమతం వెంకటేశ్వరరెడ్డి, చిన్న ఇర్లపాడు మాజీ సర్పంచ్ సిద్దవరపు వెంకట్‌రెడ్డి, సైకం మాలకొండారెడ్డి, వద్దేంపూడి శ్రీను, ఇతర నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మలినేని విద్యార్థికి బంగారు పతకం




**సింగరాయకొండ,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త**

మండలంలోని కనుమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని మలినేని గ్రూప్ ఆఫ్ కాలేజీలకు చెందిన మలినేని లక్ష్మయ్య వెటర్నరీ కళాశాల విద్యార్థి వెలిది మారుతి ప్రసన్న కుమార్ బంగారు పతకం సాధించాడని శుక్రవారం ఓ ప్రకటన లో తెలిపారు.ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన స్పెషల్ ఒలింపిక్స్ భారత్ అథ్లెటిక్స్ పోటీల్లో షాట్‌పుట్ విభాగంలో ఆయన ప్రతిభ చూపి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు.ఈ సందర్భంగా కళాశాలల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ, తమ విద్యార్థి జాతీయ స్థాయిలో ఈ ఘనత సాధించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్న మలినేని విద్యాసంస్థల దృక్పథానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ గోపాలకృష్ణమూర్తి,పి.డి.వెంకటేశ్వర్లు,కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టర్ షాలోమి, ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, ఎస్ హెచ్ హెచ్‌వో డి. వసుమతి అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని ప్రసన్న కుమార్‌ను అభినందించారు.

## మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సు



**సంతనూతలపాడు(మద్దిపాడు), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

మద్దిపాడు మండలం మహిళా సమాఖ్య కార్యాలయం నందు జండర్ మరియు ఎఫ్ఎన్‌హెచ్‌డబ్ల్యూపై వివిధ గ్రామాల్లోని సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులకు మహిళా చట్టాలపై అవగాహన శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సోషల్ ఆక్షన్ కమిటీ సభ్యులకు వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యంగా గ్రామాల్లో జనరల్ సాధికారిత సాధించాలని స్త్రీ, పురుషులు సమానమైనటువంటి అవకాశాల్ని అందిపుచ్చుకోవాలని పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేదింపులు జరగకూడదని అలాంటి జరిగితే చర్యలు సోషల్‌యాక్షన్ కమిటీ మండల స్థాయిలో చర్చించి వారిపై చర్యలు తీసుకోవాలని సదస్సులో కోరారు. అదే విధంగా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిక చట్టం గురించి తెలియజేశారు. గర్భంలో ఉన్నటువంటి శిశువు ఆడ లేదా మగవాని నిర్ధారణ చేస్తే అలాంటి డాక్టర్లపై శిక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఫోక్సో చట్టం పిల్లలపై లైంగిక వేదింపులు జరిగినట్లయితే గ్రామ స్థాయిలోనే సోషల్ యాక్షన్ కమిటీ గ్రామ సమాఖ్య మీటింగ్‌లోనే చర్చించి అలాంటి వాళపై చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. గృహ హింస నిరోధక చట్టం మహిళల హక్కులు సంరక్షణ ధ్యేయంగా అందరూ పని చేయాలని కోరారు. స్త్రీ, పురుషులు సమాన అవకాశాలు సమాన హక్కులు పొందాలని ఈ యొక్క సమావేశంలో మద్దిపాడు మండల ఏపీఎం కే.సుబ్బారావు కోరారు. బాలల న్యాయం చట్టం యొక్క ముఖ్య అంశాలు బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలు చెడు అలవాట్లు పడకుండా వారిని మంచి మార్గంలో నడిపంఆచలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మద్దిపాడు ఎస్సై జి.వెంకట సూర్య తన ప్రసంగంలో మహిళా చట్టాలపై, క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు జి.వెంకట సుబ్బయ్య, లక్ష్మి, అరుణ, మోహన్‌రావులు, ప్రేమానందం, తదితరులు వీఓఏలు, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## అక్షర కేంద్రాలను పరిశీలించి అధికారుల బృందం



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని అంబేద్కర్ నగర్, నాయి బ్రాహ్మణ బజార్ నందు గల ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన అక్షర కేంద్రాలను శుక్రవారం సాయంత్రం మండల నోడల్ ఆఫీసర్ ఎంపీడీవో డి.సురేష్‌బాబుతో కూడిన అధికారుల బృందం పరిశీలించారు.జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు అక్షర కేంద్రాల ద్వారా అభ్యసకులను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఈ ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా అభ్యాసకులకు ఇస్తున్న శిక్షణను అధికారులు బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వెలుగు ఏపీఎం టి.బాబురావు,పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులు, పంచాయతీ ప్రతినిధి మణి, వెలుగు సీసీ శ్రీనివాసులు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టాటా ఎలక్ట్రానిక్స్‌కు ఉద్యోగ సమాచార్ నుండి 14 మంది ఎంపిక

### - ఉద్యోగాలు పోంది నియామక పత్రాలు పొందిన శ్రీ సాయి చైతన్య విద్యార్థినిలు

### - ఫార్మా కంపెనీకి 28 మంది ఎంపిక




**గిద్దలూరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలో శుక్రవారం శ్రీసాయి చైతన్య డిగ్రీ కళాశాల ఆవరణలో డిగ్రీ విద్యార్థులకు శుక్రవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు.ఈ క్యాంపస్ డ్రైవ్‌లో నిర్వహించిన కో హన్స్ ఫార్మా కంపెనీకి 28మంది, ఉద్యోగ సమాచార్(ఎల్ఎంఎస్) కన్సల్టెన్సీ నుండి టాటా ఎలక్ట్రానిక్, బ్లూ స్టార్, టాటా కాపిటల్ కంపెనీలో 50 మంది పాల్గొనగా 14మంది ఉద్యోగాలు పోందారు. ఉద్యోగాలు పొందిన వారికి కాలేజీ ప్రిన్సిపాల్ గోపవరం రంగస్వామి రెడ్డి, ఉద్యోగ సమాచార్ అధినేత షేక్ సాజిద్ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది, యాజమాన్యం ఉద్యోగాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీసుల సంరక్షణలో హోమ్ నుండి పారిపోయిన బాలికలు




**వేటపాలెం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

నెల్లూరు హోమ్ నుండి పారిపోయి వేటపాలెం హైవే నందు తిరుగుతున్న ముగ్గురు బాలికలను వేటపాలెం పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై తెలిపిన వివరాలమేరకు.. నెల్లూరు జిల్లాకు చెందిన కట్ట జ్యోతి(10),గందల చందన(11), గురుశిమిథున్ (12)లు నెల్లూరులోని ఒక హోమ్ నందు ఉంటున్నారు. వీరు హోమ్ నుంచి పారిపోయి వచ్చి శుక్రవారం మధ్యాహ్నం వేటపాలెం హైవే వద్ద తిరుగుతుండగా గుర్తించిన పోలీసులు వారిని విచారించారు. వీరు ప్రస్తుతం వేటపాలెం పోలీసుల వారి సంక్షణలో ఉన్నట్లు తెలిపారు. వివరాల కోసం వేటపాలెం ఎస్సై 9121102141, చీరాల రూరల్ సీఐ 9121102143, ఎస్‌డీపీవో చీరాల 9121102140 నంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు అందజేత



**కురిచేడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

కురిచేడు మండలంలోని బోధనంపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. కురిచేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవితేజకుమార్, ప్రధానోపాధ్యాయులు జాన్ చేతుల మీదుగా 18 మంది విద్యార్థులకు కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆఫ్తాలమిక్ బీజేఎస్ హెరాల్డ్ మాట్లాడుతూ ఇటీవల మండలంలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగిందని, మండలంలో మొత్తం 120 మందిని దృష్టి లోపంతో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో నిర్వీర్యమైన మార్కాపురం జీజీహెచ్

### - తగ్గిన వైద్య సేవలు డాక్టర్లు, సిబ్బంది లేక ప్రజల ఇబ్బందులు

### - జిల్లా ప్రజల ఆవేదన - వైయస్సార్సీపి ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు



**మార్కాపురం, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త**

మార్కాపురంలో ఉన్న ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్) కూటమి పాలనలో పూర్తిగా నిర్వీర్యమైందని, వైద్య సేవలు గణనీయంగా తగ్గిపోవడంతో జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్సార్సీపి మార్కాపురం ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆరోపించారు. శుక్రవారం మార్కాపురంలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మార్కాపురం జిల్లా వైద్యశాలను 100పడకల నుంచి 350పడకలకు విస్తరించడంతో పాటు, 75మంది స్పెషలిస్ట్ డాక్టర్లు, మొత్తం 498మంది సిబ్బందితో 90శాతం పోస్టులు భర్తీ చేశారని గుర్తు చేశారు. ఆ సమయంలో రోజుకు 700 నుంచి 800 వరకు ఓపీ రోగులు వైద్యశాలకు వచ్చేవారని తెలిపారు. అదే విధంగా మార్కాపురం కేంద్రంగా రాయవరం మెడికల్ కాలేజీని కోట్ల రూపాయల నిధులతో మంజూరు చేయించి, 50శాతం కంటే ఎక్కువ పనులు పూర్తయ్యాయని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ వైద్యశాలల పరిస్థితి ప్రజలకు తెలిసిందేనని విమర్శించారు. గత ఏడాది డిసెంబరు 30న మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించినప్పటికీ, జిల్లా కేంద్రంలోని జీజీహెచ్‌లో సౌకర్యాలు మెరుగుపరచాల్సిన ప్రభుత్వం, ఉన్న వైద్య సేవలను కూడా నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం కేవలం 15మంది వైద్యులు మాత్రమే సేవలు అందిస్తుండగా, గతంలో ఉన్న 75మంది డాక్టర్లతో పోలిస్తే ఇది దయనీయ పరిస్థితి అని అన్నారు. అలాగే 65 మంది స్టాఫ్ నర్సుల్లో సుమారు 53 మందిని బదిలీ చేయడం వల్ల రోగులకు తగిన సేవలు అందడం లేదని పేర్కొన్నారు. వైద్యులను నియమించకపోవడంతో రోగులను సెక్యూరిటీ గార్డులు, శానిటేషన్ సిబ్బంది చూసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పరిధిలోని నాలుగు నియోజకవర్గాల ప్రజలు నాణ్యమైన వైద్యం కోసం గుంటూరు, ఒంగోలు, నంద్యాల, విజయవాడ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. కేవలం జిల్లా ఇచ్చినంత మాత్రాన సరిపోదని, జిల్లాలో ఉన్న వైద్య సేవలను కూడా తగ్గించడం దురదృష్టకరమని అన్నారు. ఇది రాజకీయ విమర్శలు కాదని, ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఈ ప్రాంత పరిస్థితులపై పునరాలోచించి, జీజీహెచ్‌కు పూర్తిస్థాయిలో వైద్యులు, నర్సులు, సిబ్బందిని వెంటనే నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

## నూతన ప్రైవేటు హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి , ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోని ప్రజలు వైద్యం రీత్యా ఎదుర్కొంటున్న సమస్యలు దృష్టిలో ఉంచుకొని అన్ని వసతులు సదుపాయాలతో ఆర్టీసీ బస్టాండు వద్ద నూతనంగా నిర్మించిన ఏఐఆర్ఏ(ఐరా) హాస్పిటల్‌ను విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, మార్కాపురం జిల్లా కలెక్టర్ రాజబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, డాక్టర్లు, ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని, జిల్లా కలెక్టర్ రాజబాబుని శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ నాయకులు కౌన్సిలర్లు, వార్డు నాయకులు, నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు హాస్పిటల్ ప్రారంభోత్సవంలో భారీగా పాల్గొన్నారు.

## పాకలబీచ్ ఫెస్టివల్ వాల్ పోస్టర్, ఏవి ఆడియోను ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

గిద్దలూరు రాయల్ రిసార్ట్స్‌లో పాకలబీచ్ ఫెస్టివల్ వాల్ పోస్టర్, ఏవి ఆడియోను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి రాజబాబు, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు శుక్రవారం ఆవిష్కరించారు. సింగరాయకొండ మండలం పాకల బీచ్ ఫెస్టివల్‌ను ఈనెల 14,15 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరాయకొండ మండలం పాకలలో నిర్వహించనున్న బీచ్ ఫెస్టివల్‌ను ప్రజలు విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు.



## జుబ్లీహిల్స్ రోటరీ వార్షికోత్సవ పాల్గొన్న అద్దంకి రోటరీ సభ్యులు





**అద్దంకి , ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్ రోటరీ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతోపాటు విదేశి ప్రముఖులు హాజరు అయ్యారు. మనోహరం పేరుతో నిర్వహించిన ఈ వార్షికోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అద్దంకి రోటరీక్లబ్ బాధ్యులు బాచిన శివధర పూర్ణచంద్రరరావు, అళహరి హరిబాబుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అద్దంకిలో డ్వాక్ర మహిళలతో అవగాహన ర్యాలీ





**అద్దంకి , ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**

అద్దంకిలోని ద్వాక్రమహిళలతో పట్టణ సి.ఐ. సుబ్బరాజు ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, సైబర్ క్రైమ్స్ తదితర అంశాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సి.ఐ.సుబ్బరాజు మాట్లాడుతూ మహిళలు ప్రత్యేకంగా చట్టాలపై అవగాహన కలిగివుండాలని, పలు అంశాలపై ఆయన వివరించారు.

## నేడు చింతలపూడి పర్యటన వివరాలు



**అద్దంకి , ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ శనివారం అద్దంకి పట్టణంలో 5వ వార్డులో మధ్యాహ్నం 1 గంటకు పట్టణంలోని శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం 16 వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని ఆయన కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

## రేపు కాకతీయ సేవా సమితి కార్యవర్గ సమావేశం

**అద్దంకి , ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**

సింగరకొండలోని కాకతీయ కమ్మ సేవా సమితి కార్యవర్గ సమావేశం అదివారం ఉదయం 9.30గంటలకు సేవా సమితి సత్రంలో నిర్వహించనున్నట్లు కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

## అద్దంకిలో గుర్తుతెలియని మృతదేహం



**అద్దంకి , ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

అద్దంకి పట్టణ పరిధిలోని సింగరకొండ వెళ్ళేరోడ్డులో గురుకుల పాఠశాల సమీపంలో గుర్తుతెలియని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. సమాచారం తెలిసినవారు అద్దంకి పోలీసులను సంప్రదించాలని పట్టణ సి.ఐ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు ఘంటసాల 53వ వర్ధంతి : ప్రత్యేక సంగీత విభావరి



**అద్దంకి , ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా శనివారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ఘంటసాల విగ్రహం వద్ద ప్రత్యేక సంగీత విభావరి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్ గోగులమూడి శేషగిరిరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఒంటరి మహిళపై అత్యాచారయత్నం

### - ప్రతిఘటించిన ఆమెను హత్య చేసిన నిందితుడు అరెస్టు

### - ఎట్టకేలకు వీఆర్వో ముందు లొంగిపోయిన నిందితుడు

### - కేసులో సంచలన విషయాలు వెల్లడించిన కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

పొదిలి మండలం గోగినేనివారిపాలెం గ్రామంలో ఒంటరి మహిళను హత్య చేసి ఆధారాలు దొరక్కుండా దాదాపు రెండు నెలల నుంచి తప్పించుకుని తిరుగుతూ పోలీసులు దర్యాప్తు ముమ్మరం కావడంతో ఎట్టకేలకు నిందితుడు ఎం.ఏడుకొండలు వీఆర్వో ముందు లొంగిపోయాడని కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ మీడియా సమావేశంలో తెలిపారు. నిందితుడు పలువురు మహిళలతో అక్రమ సంబంధం కొనసాగిస్తూ ఒంటరి మహిళైన పులిబుల్లెమ్మ పై కన్నేసి లైంగిక కోరిక తీర్చాలని ఆమెపై ఒత్తిడి చేశాడు. అందుకు ఆమె ఒప్పుకోకపోవడంతో ఆమెను తాడుతో గొంతుబిగించి అతి దారుణంగా చంపాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేయడంతో ఎట్టకేలకు పోలీసులు పట్టుకుంటారని గ్రహించిన నిందితుడు వీఆర్వో ముందు లొంగిపోయాడు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించి నిందితుడిని కనిపెట్టిన పొదిలి కానిస్టేబుళ్లు షాకిర్‌ని కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ అభినందించారు. ఈ సమావేశంలో పొదిలి సీఐ రాజేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## సాంబన్నే స్ఫూర్తి

### - వైసీపీ దమనకాండలోనూ వెనుకడుగు వేయని ధైర్యానికి లోకేష్ కితాబు

### - అసెంబ్లీలో చంద్రబాబును కాపాడిన పోరాట పటిమకు ప్రశంసలు

### - అలాంటి నేతలే తెలుగుదేశానికి అసలైన బలం



**మార్టూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఒక ఆసక్తికర సంభాషణ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. యువ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పోరాట పంథాపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ప్రశంసల జల్లు కురిపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్రమైన ఒత్తిళ్లు, దమనకాండ ఎదురైన వెనుకడుగు వేయకుండా పార్టీకి అండగా నిలబడ్డ నాయకత్వానికి ఇది నిదర్శనమని లోకేష్ వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో అధికార బలంతో ప్రత్యర్థులను భయపెట్టే ప్రయత్నాలు జరిగినప్పటికి, ప్రజల తరుపున నిలబడి పోరాడిన నేతగా సాంబశివరావు నిలిచారని ఆయన గుర్తు చేశారు పార్టీ బలహీనంగా ఉన్న రోజుల్లోనూ నియోజకవర్గంలో కార్యకర్తలకు ధైర్యం నింపుతూ, తెలుగుదేశం జెండాను నిలబెట్టిన తీరు ప్రశంసనీయమన్నారు.

**అసెంబ్లీలో ధైర్య పరీక్ష :**

అసెంబ్లీలో చోటు చేసుకున్న కీలక ఘట్టాన్ని లోకేష్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వైసీపీ మూకలు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై దాడి చేసేందుకు ప్రయత్నించిన వేళ, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో పాటు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఆదిరెడ్డి భవాని ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా చంద్రబాబు వద్దకు చేరారని తెలిపారు. చంద్రబాబు దగ్గరకు రావాలంటే మా మీదుగా వెళ్లాలి అన్నట్టుగా వారు నిలబడ్డ తీరు వారి పోరాట పటిమకు నిదర్శనమని లోకేష్ అన్నారు. అది కేవలం ఆవేశ కాదని, పార్టీ అధినేత పట్ల వారి అచంచలమైన విధేయతకు, తెలుగుదేశం విలువలకు ప్రతీకగా నిలిచిన ఘట్టమని పేర్కొన్నారు. అలాంటి ధైర్యం, నిబద్ధత ప్రతి తెలుగుదేశం కార్యకర్తల్లోనూ ఉండాలన్నారు.నాయకత్వమే బలం, యువ ఎమ్మెల్యే అయినప్పటికి రాజకీయంగా పరిపక్వత, స్పష్టమైన వైఖరి, పార్టీ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న నేతగా సాంబశివరావు నిలిచారని లోకేష్ ప్రశంసించారు. ఇలాంటి నాయకత్వమే పార్టీకి అసలైనబలమని,కష్టకాలంలోపార్టీని నిలబెట్టిన వారే భవిష్యత్తుకు దిశానిర్దేశకులవుతారని స్పష్టం చేశారు.

**స్ఫూర్తిగా తీసుకోవాలి :**

సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఆదిరెడ్డి భావాని చూపిన పోరాట స్ఫూర్తిని ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని లోకేష్ పిలుపునిచ్చారు. ప్రతి కూల పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయని తెలుగుదేశం సైనికులే పార్టీని గెలుపు దిశగా నడిపిస్తారని ఆయన వ్యాఖ్యానించారు.మంత్రి లోకేష్ వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.యువ ఎమ్మెల్యే సాంబశివరావు పోరాటానికి అగ్రనేతలు నుంచి వచ్చిన ఈ గుర్తింపు, రానున్న రాజకీయ పరిణామాల్లో ఆయన పాత్ర మరింత కీలకంగా మారనుందన్న సంకేతంగా కనిపిస్తోంది.

7-2Pg 9_7-2Pg5.qxd 06/Feb/26 10:34 PM Page 1



# ఇస్లామాబాద్‌లో భారీ పేలుడు

## 31 మందికిపైగా దుర్మరణం, 160 మందికి పైగా గాయాలు

## క్షతగాత్రులలో పలువురి పరిస్థితి విషమం

## ఓ ప్రార్థనామందిరం వెలుపల జరిగిన ఆత్మాహుతి దాడి

## ఇస్లామాబాద్‌లో ఎమర్జెన్సీ విధింపు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 6:** పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో భారీ పేలుడు సంభవించింది. షెహజాద్ టౌన్ ఏరియా టెర్లాయి ఇమామ్ బారగాహ్ వద్ద శుక్రవారం జరిగిన ఈ పేలుడులో సుమారు 31 మందికిపైగా మరణించగా.. 160 మందికిపైగా గాయపడినట్టు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు చెబుతున్నారు. ఇది ఆత్మాహుతి బాంబర్ దాడిగా అనుమానిస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే పెద్దఎత్తున భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని తక్షణ సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు తరలిస్తున్నారు. గాయపడిన వారిలో చాలామంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం షియా ప్రార్థనా మందిరం ప్రధాన ద్వారం వద్ద ఆత్మాహుతి దాడి జరిగినట్టు చెబుతున్నారు. భారీ దాడిలో ఇస్లామాబాద్‌లో పాకిస్థాన్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించింది. బాంబర్‌ను ముందుగా ద్వారాల వద్దే సెక్యూరిటీ అధికారులు నిలిపివేశారు. ప్రధాన మందిరంలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నారని అక్కడి అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో ఆత్మాహుతి బాంబర్ తనను తాను పేల్చుకున్నాడని చెప్పారు. ఒకవేళ ప్రధా ప్రార్థనా స్థలంలో పేలు జరిగితే భారీ సంఖ్యలో భక్తులు మరణించేవారని చెబుతున్నారు. భక్తులు బయటకు వస్తున్న సమయంలో ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది. పేలుడు తీవ్రతతో ప్రార్థనా మందిరం ప్రవేశద్వారం పూర్తిగా ధ్వంసమవ్వగా, చుట్టుపక్కల భవనాల కిటికీలు పగిలిపోయాయి. రోడ్లపై శిథిలాలు చెల్లాచెదురుగా పడిపోయాయి.

ఇది బలోచిస్థాన్ లిబరేషనన ఆర్మీ (బిఎల్ఎ) పనిగా అనుమానిస్తున్నారు. దాడి నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో అత్యవసర పరిస్థితిని అధికారులు ప్రకటించారు.

గత మూడు నెలల్లో ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడులు జరగడం ఇది రెండోసారి. గతేడాది నవంబరులో ఇస్లామాబాద్ జిల్లా జ్యుడిషియల్ కాంప్లెక్స్ వద్ద జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మరణించగా.. 27 మంది గాయపడ్డారు.

# కీలక వడ్డీరేట్లు యథాతథం

## - ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి



**ముంబయి, ఫిబ్రవరి 6:** కీలక వడ్డీరేట్లలో రిజర్వ్ బ్యాంక్ ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆర్‌బిఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమోదవుతుందని ఆబిఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9శాతం, రెండో త్రైమాసికంలో 7శాతం వృద్ధి నమోదవ్వొచ్చని సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపారు. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని అర్బీఐ అంచనా వేసినట్లు వివరించారు.

**డిజిటల్ మోసాల్లో బాధితులకు రూ.25 వేల సాయం:** సైబర్ నేరాలు ఇటీవల పెరిగిపోతున్న క్రమంలో బాధితులకు అండగా నిలిచేందుకు ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం కీలక ప్రకటన చేశారు. సైబర్ నేరాలు జరిగినప్పుడు బ్యాంకింగ్ కస్టమర్లకు పరిహారం అందేంచేలా ఆర్బీఐ కొత్త నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సైబర్ నేరాల బారిన పడ్డ బాధితులకు రూ.25 వేల వరకు పరిహారం అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. బ్యాంకింగ్ ఖాతాదారులు నష్టపోయిన సమయంలో కొంతమేర ఆర్థిక సాయం అందించేందుకు ఈ పరిహారం ఉపయోగపడుతుంది. డిజిటల్ చెల్లింపులపై వినియోగదారులకు భద్రత కల్పించడం, కస్టమర్ల ప్రయోజనాలను కాపాడటం, తక్షణ ఆర్థిక సాయం అందించే విధంగా ప్రతిపాదించినట్లు వివరించారు. త్వరలో దీనిపై మార్గదర్శకాలను రూపొందించి విడుదల చేస్తామన్నారు.

**ఖాతాదారుల భద్రతకు పెద్దపీట.. మూడు కీలక అంశాలపై కొత్త రూల్స్:** బ్యాంకు ఖాతాదారుల ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. చిన్న మొత్తంలో జరిగే మోసపూరిత లావాదేవీలకు పరిహారం, ఆర్థిక ఉత్పత్తుల మిస్‌సెల్లింగ్‌కు అడ్డుకట్ట, లోన్ రికవరీ ఏజెంట్లపై ఏకరీతి నిబంధనలు తీసుకురానున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. ఈ మూడు కీలక అంశాలపై త్వరలోనే ముసాయిదా మార్గదర్శకాలను ప్రజాభిప్రాయ సేకరణ కోసం విడుదల చేయనున్నట్లు తెలిపారు. చిన్న విలువ గల మోసపూరిత లావాదేవీలు జరిగినప్పుడు వినియోగదారులకు పరిహారం అందించేందుకు కొత్త నిబంధనలను రూపొందిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలలో కస్టమర్ల బాధ్యతను పరిమితం చేస్తూ 2017లో మార్గదర్శకాలు జారీ చేశామని, అయితే అప్పటి నుంచి సాంకేతికతలో భారీ మార్పులు వచ్చిన నేపథ్యంలో వాటిని సమీక్షిస్తున్నామని వివరించారు. అలాగే బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బిఎఫ్‌సిలు) ఆర్థిక ఉత్పత్తులను, సేవలను తప్పుదోవ పట్టించేలా విక్రయించడాన్ని (మిస్ సెల్లింగ్) అరికట్టేందుకు నిబంధనలను కఠినతరం చేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారుల అవసరాలకు, వారి రిస్క్ సామర్థ్యానికి సరిపోని ఉత్పత్తులను విక్రయించడం వల్ల ఇరు వర్గాలకూ నష్టమని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఆర్థిక ఉత్పత్తుల ప్రకటనలు, మార్కెటింగ్, విక్రయాలపై సమగ్ర మార్గదర్శకాలను తీసుకురానున్నారు. ఇక, లోన్ రికవరీకి సంబంధించి రికవరీ ఏజెంట్ల నియామకం, వారి ప్రవర్తనపై ప్రస్తుతం బ్యాంకులకు, ఎన్‌బిఎఫ్‌సిలకు వేర్వేరు నిబంధనలు అమలవుతున్నాయని గవర్నర్ గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో అన్ని నియంత్రిత సంస్థలకు ఒకే రకమైన, ఏకీకృత నిబంధనలను తీసుకురావాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ అంశంపైనా ముసాయిదా మార్గదర్శకాలను త్వరలో ప్రజాభిప్రాయ సేకరణకు అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

**రూ.20 లక్షల వరకు పూచీకత్తు లేకుండా రుణం:** చిన్న వ్యాపారాలు చేసుకునేవారికి రిజర్వ్ బ్యాంక్ శుభవార్త అందించింది. వీరికి ఇప్పటివరకు పూచీకత్తు లేకుండా అందిస్తున్న బ్యాంకు రుణాల పరిమితిని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. శుక్రవారం నుంచి మొదలైన ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమావేశంలో ఈ ప్రకటన చేశారు. ఇప్పటివరకు మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ వ్యాపారాలకు రూ.10 లక్షల వరకు పూచీకత్తు లేని రుణం అందిస్తున్నారు. దీనిని ఇప్పుడు రూ.20 లక్షలకు పెంచుతూ ఆర్బీఐ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో చిన్న వ్యాపారులు చేసేవారికి ఎలాంటి హామీ లేకుండా రూ.20 లక్షల వరకు లోన్ పొందే అవకాశం లభించనుంది. కొత్తగా లోన్ తీసుకునేవారితో పాటు వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేసుకునేవారికి కూడా రూ.20 లక్షల వరకు పూచీకత్తు ఉండదు. 2026 ఏప్రిల్ 1 నుంచి ఈ నిర్ణయాన్ని అమలు చేయనున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. చిన్న వ్యాపారాలు, స్టార్టప్స్ కంపెనీలకు ఈ నిర్ణయంతో ఎంతో ప్రయోజనం కలగనుంది.

## వెండికోసం వృద్ధురాలిని పడుకున్న మంచం సహా ఎత్తుకెళ్లిన దొంగలు

### రాజస్థాన్‌లో ఘటన!

**జైపూర్, ఫిబ్రవరి 6:** వెండి ధరలు ఆకాశాన్నంటుతున్న వేళ, దొంగలు దారుణంగా ప్రవర్తిస్తున్నారు. రాజస్థాన్‌లోని భిల్వారా జిల్లాలో జరిగిన ఓ ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. సుమారు కిలోన్నర బరువున్న వెండి ఆభరణాల కోసం 90 ఏళ్ల వృద్ధురాలిని ఆమె పడుకున్న మంచంతో సహా ఎత్తుకెళ్లారు. ఈ షాకింగ్ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే భిల్వారా జిల్లా అర్వాడ్ ప్రాంతంలోని కోఠియా గ్రామంలో మాజీ సర్పంచ్ నత్తి దేవి మాలి ఇంట్లోకి రాత్రి సమయంలో దొంగలు చొరబడ్డారు. ముందుగా ఇంట్లోని వారిని గదుల్లో బంధించి బయట గడియ పెట్టారు. వరండాలో మం చంపై నిద్రిస్తున్న నత్తిదేవి అత్తగారైన 90 ఏళ్ల ఛోటీ దేవిని గమనించారు. ఆమె ఒంటిపై భారీగా వెండి ఆభరణాలు ఉండటంతో నోరు నొక్కి మంచంతో పాటు సమీపంలోని పొలంలోకి ఎత్తుకెళ్లారు.

## చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద తల్లీ బిడ్డల ఆత్మహత్యలపై వీడని మిస్టరీ

### విజయశాంతి రెడ్డి సహచర ఉద్యోగులు, కుటుంబ సభ్యులను విచారిస్తున్న పోలీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఘట్‌కేసర్ మార్గంలో గత నెల 30వ తేదీన అర్థరాత్రి 12.40 గంటల సమయం లో బోడుప్పల్‌కు చెందిన విజయశాంతి రెడ్డి (38) ఆమె కుమార్తె చేతనా రెడ్డి (18), కుమారుడు విశాల్ రెడ్డి (16)లు గూడ్సు రైలు కిందపడి ఆత్మ హత్య చేసుకున్న ఘటనపై మిస్టరీ కొనసాగుతోంది. ఈ ఉదంతంపై అటు ఆమె భర్త సురేందర్ రెడ్డి సహా ఇతర కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి అనుమానాలు వ్యక్తం కాకపోవడం, అటు విజయశాంతి రెడ్డి పనిచేసే కార్యాలయంలోని సిబ్బంది సైతం నోరుమెదపక పోవడంతో దీనిపై ముందు కు సాగేందుకు పోలీసులకు క్లిష్టంగా మారింది. ఈ ఘటన జరిగిన రోజున దుబాయ్‌లో వున్న విజయశాంతి రెడ్డి భర్త సురేందర్ రెడ్డి మరుసటి రో జు హైదరాబాద్‌కు వచ్చి ముగ్గురి అంత్యక్రియలు నిర్వహించారు. రెండు రోజుల అనంతరం ఆయన పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. తమ కుటు ంబంలో ఎలాంటి గొడవలు లేవని, తన భార్య విజయశాంతి రెడ్డి చాలా ధైర్యవంతురాలని, ఇద్దరు పిల్లలంటే ఆమెకు ప్రాణమని, తన భార్య ఇద్దరు పిల్లలతో కలిసి ఎందుకు ఆత్మహత్య చేసుకుందో తనకు ఇప్పటికీ అర్థం కావడం లేదని సురేందర్ రెడ్డి చెప్పారు. మరోవైపు విజయశాంతి రెడ్డి సోద రుడు చిరంజీవి రెడ్డి కూడా ఇదే విధంగా వాంగ్మూలం ఇచ్చారు. అయితే చివరగా విజయశాంతి రెడ్డి తన సోదరుడితోనే ఫోన్‌లో మాట్లాడడంతో అ తనితో వున్న లావాదేవీల గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. చిరంజీవి రెడ్డి బ్యాంకు స్టేట్ మెంట్లను, వ్యాపార లావాదేవీలను పోలీసులు పరిశీలిం చారు. ఆయన ఇంట్లో సోదాలు చేశారని తెలిసింది. ఇదే సమయంలో విజయ శాంతి రెడ్డి ఇంట్లోనూ పోలీసులు సోదాలు చేశారు. ఆమె బ్యాంకు లా వాదేవీలను పరిశీలించారు. పాస్ పుస్తకాన్ని, చెక్ పుస్తకాన్ని, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. విజయ శాంతి రెడ్డి దంపతుల మధ్య ఎలాంటి త గాదాలు లేవని స్థానికులు చెబుతున్నారు. వారుండే బోడుప్పల్‌లోని అపార్ట్‌మెంట్లో సహచరులు వారి గురించి సదాభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. వా రి సొంతవూరైన మోత్కూరులోనూ వీరికి మంచి పేరే వుందని పోలీసుల విచారణలో తేలింది. ఈ దంపతులకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు లేవని పోలీసుల విచారణలో నిర్ధారణ అయ్యింది. అటువంటి సమయంలో విజయశాంతి రెడ్డి తాను ఆత్మహత్య చేసుకోవడంతో పాటు తనతో పా టు ఇద్దరు పిల్లలను కూడా ఆత్మహత్యలకు పురిగొల్పడం పోలీసులకు అంతు చిక్కడం లేదు. మరోవైపు వీరిది హత్యగా జరుగుతున్న ప్రచారాన్ని పో లీసులు ఖండించారు. వీరిది ఆత్మహత్యేనని స్వయంగా గూడ్స్ రైలు డ్రైవర్ చెప్పడం ఇందుకు బలమైన సాక్ష్యంగా పోలీసులు నమోదు చేశారు. ఈ కేసులో విజయశాంతి రెడ్డి గత నెల 30వ తేదీన సాయంత్రం నుంచి అర్థరాత్రి వరకు ఎక్కడెక్కడ తిరిగింది...? ఆత్మహత్య చేసుకునే వరకు వున్న సిసి ఫుటేజిలను పోలీసులు స్వాధీనం చేసుకుని వాటిని పరిశీలిస్తున్నారు. ఈ కేసులో చర్లపల్లి రైల్వే స్టేషన్ అధికారులు, ఆర్‌పిఎఫ్ పోలీసుల వైఫల్య ంపైనా పోలీసులు విచారిస్తున్నారు.

## మీకు ఏది కరెక్టయితే అదే చేయండి

### - ప్రధాని మోడీపై రాహుల్‌గాంధీ సెటైర్లు - ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోంది - ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** పార్లమెంట్‌లో ప్రతిపక్ష సభ్యులను మాట్లాడనివ్వరు. కానీ, విపక్షాలపై ఆరోపణలు గుప్పిస్తారంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని మోడీ ప్రసంగంపై విపక్ష నేత విమర్శలు గుప్పించారు. జో ఉచిత్ సమో... వహీ కరో (మీరు సరైనది అనుకున్నది చేయండి) అంటూ వ్యంగ్యంగా విమర్శించారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం ఉదయం చేపట్టిన నిరసనలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు పలు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఉదయం పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన కొనసాగించారు. భారత్, అమెరికా డీల్‌ను ట్రాప్ డీల్‌గా వర్ణిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఆ సమయంలో వారితోపాటు రాహుల్ గాంధీ కూడా పాల్గొని నినాదాలు చేశారు. అప్పుడే మీడియాతో మాట్లాడుతూ, జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ విమర్శించారు. అదే సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మోడీ ప్రసంగం తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని, ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారని ఆరోపించారు. ప్రధాని ప్రసంగ సమయంలో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ వాకౌట్ చేసిన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, చైనా అంశాలపై తమ ఆందోళనలకు సరైన సమాధానం రాలేదనే కారణంతో సభను బహిష్కరించామని ఖర్గే తెలిపారు. ప్రధాని ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటీ లేదని విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీలో, కాంగ్రెస్ పార్టీలో సిక్కుమతంపై ద్వేషం ఉందని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై ఖర్గే తీవ్రంగా స్పందించారు. ప్రధానమంత్రి వ్యాఖ్యలను ఆయన ఖండించారు.



## క్షయ వ్యాధిని గుర్తించేలా ఎఐ స్టెతస్కోప్‌లు

### రూపొందించిన జర్మనీ వైద్య బృందం

### వైద్య రంగంలో సరికొత్త ఆవిష్కరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ప్రపంచవ్యాప్తంగా మరణాలకు అత్యంత ప్రాణాంతకమైన క్షయవ్యాధి (టిబి) కొనసాగుతున్నందున, కృత్రిమ మేధస్సు (ఎఐ) ఆధారిత డిజిటల్ స్టెతస్కోప్‌లు క్లిష్టమైన స్క్రీనింగ్ అంతరాలను పూరించడంలో సహాయపడతాయని ఒక కొత్త అధ్యయనం చూపించింది, ముఖ్యంగా చేరుకోవడానికి కష్టతరమైన మారుమూల ప్రాంతాల్లో టిబి స్క్రీనింగ్‌లో ఉన్న లోపాలను ఈ టెక్నాలజీతో అధిగమించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జర్నల్ మెడ్ (సెల్ ప్రెస్)లో ప్రచురించబడిన కథనం ప్రకారం... డిజిటల్ టెక్నాలజీ, ఎఐతో కలిపి స్టెతస్కోప్‌లు స్క్రీనింగ్ కార్యక్రమాలలో ఎదురయ్యే సవాళ్లైన అండర్‌డిటెక్షన్, అధిక ధర, అసమాన యాక్సెస్ వంటి వాటికి వ్యతిరేకంగా మెరుగైన ఎంపికగా ఉండవచ్చని ప్రపంచ నిపుణులు అభిప్రాయపడ్డారు. ఎఐ ఆధారిత డిజిటల్ స్టెతస్కోప్‌లు ఊపిరితిత్తుల, హృదయ సంబంధ అసాధారణతలను గుర్తించడానికి ఆశాజనకమైన ఖచ్చితత్వం, సాధ్యతను ప్రదర్శించాయి, తొలి అధ్యయనాలలో ఆశాజనకమైన ఫలితాలు వచ్చాయి. ఈ సాధనం సామర్థ్యాన్ని మరింత అన్వేషించడానికి విభిన్నమైన, అధికభారం ఉన్న సెట్టింగ్‌లలో శిక్షణ, ధ్రువీకరణ చాలా అవసరం" అని కెనడాలోని మెక్‌గిల్ విశ్వవిద్యాలయ పరిశోధకుడు మధుకర్ పాయ్ బృందం పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (జూబీవీ) నివేదిక ప్రకారం, ప్రస్తుత స్క్రీనింగ్ విధానాల ద్వారా ఏటా సుమారు 27 లక్షల టీబీ కేసులను గుర్తించలేకపోతున్నారు. లక్షణాలు లేని వారిని గుర్తించడం, ఎక్స్‌రే వంటి పరీక్షల అధిక ఖర్చు, రేడియేషన్ భయాలు వంటివి ఇందుకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఈ సవాళ్లకు ఏఐ ఆధారిత డిజిటల్ స్టెతస్కోప్‌లు సరైన పరిష్కారం చూపగలవని మెడ్ (సెల్ ప్రెస్) జర్నల్‌లో ప్రచురితమైన కథనంలో అంతర్జాతీయ నిపుణులు పేర్కొన్నారు కెనడాలోని మెక్‌గిల్ యూనివర్సిటీ పరిశోధకుడు మధుకర్ పాయ్ నేతృత్వంలోని బృందం ఈ అధ్యయనం చేసింది.



# చర్చలు విఫలమైతే బలప్రయోగమే

## ఇరాన్‌కు అమెరికా హెచ్చరిక

**వాషింగ్టన్, ఫిబ్రవరి 6:** ఒమన్ వేదికగా ఇరాన్-అమెరికాల మధ్య అణుచర్చలు ప్రారంభం కానున్నాయి. ఈ చర్చల్లో ఇరు దేశాలు ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నాయా అని అంతా ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కీలక వ్యాఖ్యలు చేశారు. చర్చలు విఫలమైతే బలప్రయోగానికి కూడా తమ దేశ అధ్యక్షుడు ట్రంప్ వెనుకాడబోరన్నారు. గురువారం (అమెరికా కాలమానం ప్రకారం) విలేకరులతో మాట్లాడుతూ లీవిట్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒమన్ చర్చల్లో ఇరాన్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకోవడం కోసం ట్రంప్ ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. అణురహిత ఇరాన్ డిమాండ్‌కు తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ క్రమంలో దౌత్యం సాధ్యం కాకపోతే.. ట్రంప్‌నకు మరిన్ని ఎంపికలు ఉన్నాయని హెచ్చరించారు. చర్చల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీకి ట్రంప్ గట్టి హెచ్చరికలు చేశారు 'ఖమేనీ కలత చెందక తప్పదు' అని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. రివల్యూషనరీ గార్డ్స్ స్థావరంలోని అండర్ గ్రౌండ్‌లో టెహ్రాన్ దీర్ఘశ్రేణి ఖొర్రామ్‌షహర్-4 క్షిపణులను మోహరించిందని స్థానిక మీడియా పేర్కొంది. అమెరికాకు చెందిన విమాన వాహక నౌకలు, యుద్ధనౌకలు, నిఘా విమానాలతోపాటు అనేకమంది అదనపు దళాలు ఈ ప్రాంతంలో ఇప్పటికే మొహరించిన సంగతి తెలిసిందే. ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో వేలాది మంది ఆందోళనకారులు ప్రాణాలు కోల్పోయారు. దీనిపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళనకారులకు ఏమైనా జరిగితే తాము జోక్యం చేసుకుంటామని టెహ్రాన్‌ను హెచ్చరించారు. ఈ క్రమంలో అమెరికా యుద్ధనౌకలను ఆ దేశం దిశగా పంపించడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఆ తర్వాత అణు చర్చలకు ఇరు దేశాలు అంగీకరించాయి. శుక్రవారం ఒమర్ వేదికగా ఇది జరగనున్నాయి. ఇందులో అణు చర్చలతోపాటు మరికొన్ని విషయాలపై కూడా సమాలోచనలు జరపాలని టెహ్రానన భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ

### ఐటి జరిమానా రూ.1.5 కోట్లు చెల్లించాల్సిందేనంటూ తీర్పు

**చెన్నై, ఫిబ్రవరి 6:** ప్రముఖ తమిళ హీరో, టివికె అధినేత విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురైంది. ఆదాయపు పన్ను శాఖ విధించిన ట్యాక్స్ పెనాల్టీని రద్దు చేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. రూ.1.5 కోట్ల పెనాల్టీని చెల్లించాల్సిందేనని శుక్రవారం తీర్పు వెలువరించింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ తన ఆదాయాన్ని ఉద్దేశపూర్వకంగా తక్కువగా చూపించారని ఆదాయపు పన్ను శాఖ ఆరోపించింది. అప్పట్లో విడుదలైన పులి సినిమాకు తీసుకున్న పారితోషికాన్ని తగ్గించి చూపారని పేర్కొంది.

ఆ సినిమాకు రూ.15 కోట్లు పారితోషికంగా విజయ్ అందుకున్నారని, అందులో రూ.5 కోట్లను నగదు రూపంలో తీసుకున్నారని అధికారులు తెలిపారు. ఈ మొత్తాన్ని లెక్కల్లో చూపకుండా ఆదాయపు పన్ను ఎగ్గొట్టారని ఆరోపించారు. శాఖాపరమైన దర్యాప్తులో ఈ విషయం తేలడంతో విజయ్‌కు ఆదాయపు పన్ను శాఖ రూ.1.5 కోట్ల పెనాల్టీ విధించింది. ఈ పెనాల్టీని రద్దు చేయాలంటూ విజయ్ మద్రాస్ హైకోర్టులో అప్పీల్ చేసుకున్నారు. దీనిపై సుదీర్ఘ విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టు గత నెల 23న తీర్పు రిజర్వు చేసింది. శుక్రవారం తీర్పు వెలువరిస్తూ.. ఆదాయపు పన్ను శాఖ విధించిన రూ.1.5 కోట్ల పెనాల్టీని చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది.

# సంక్షిప్తంగా..

## నేపాల్‌లో బస్సులోయలో పడి 13 మంది మృతి

**ఖాట్మండ్, ఫిబ్రవరి 6:** నేపాల్ బైతాడి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. గురువారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో 13 మంది అక్కడికక్కడే మృతి చెందగా.. 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటన ఉత్తరాఖండ్ సరిహద్దు సమీపంలో జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో ఎక్కువ మంది బజాంగ్ జిల్లాకు చెందిన వారని కఠ్మాండు పోలీసులు తెలిపారు. బస్సు కొండపై ప్రయాణిస్తున్న సమయంలో బ్రేక్ పైపు పగిలిపోవడంతో, డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో బస్సు లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## స్కిడ్ గేమ్ చూసాడని మరణదండన



**ప్యాంగ్‌యాంగ్, ఫిబ్రవరి 6:** స్కిడ్ గేమ్ వంటి దక్షిణ కొరియా టివి షోలను వీక్షించినా, కే-పాప్‌ను ఆలకించినా ఉత్తరకొరియా ప్రభుత్వం తన ప్రజలకు మరణశిక్ష విధిస్తున్నదని మానవ హక్కుల సంస్థ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తాజాగా వెల్లడించింది. దక్షిన కొరియాకు చెందిన మీడియాను వినియోగించినా స్కూలు పిల్లలను సైతం ఉత్తర కొరియా ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తున్నదని ఆమ్నెస్టీ తెలిపింది. విదేశీ కంటెంట్ వాడకంపై యువజనులను హెచ్చరించడానికి బహిరంగ మరణశిక్షలను బలవంతంగా వారికి చూపిస్తున్నదని ఉత్తరకొరియా నుంచి తప్పించుకుని పారిపోయిన పౌరుల వాంగ్మూలాన్ని ఉటంకిస్తూ ఆమ్నెస్టీ వెల్లడించింది. ఆరోగ్యం, సామాజిక హోదాపై శిక్షలు ఆధారపడి ఉంటాయని, పేద ప్రజలు మరణం సహా కఠిన శిక్షలను ఎదుర్కోవలసి ఉంటుందని, పలుకుబడి ఉన్న కుటుంబాల వారు అధికారులకు లంచాలు ఇచ్చి మరణశిక్షలను తప్పించుకుంటారని హక్కుల సంస్థ వివరించింది.

## 'ఘుష్ఖోర్ పండిట్' సినిమా నిలిపేయండి: మాయావతి




**లక్నో, ఫిబ్రవరి 6:** 'ఘుష్ఖోర్ పండిట్ ' సినిమా ఉత్తరప్రదేశ్‌లో తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. ఈ సినిమాపై సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. సినిమా టైటిల్ కుల తత్వానికి సంబంధించినదిగా, అవమానకరమైందిగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తక్షణమే సినిమాపై నిషేధం విధించాలని డిమాండ్ పెరుగుతోంది. ఇక ఈ వ్యవహారంపై బిఎస్పీ అధినేత్రి మాయావతి స్పందించారు. ఘుష్ఖోర్ పండిట్ సినిమాను నెట్‌ఫ్లిక్స్‌లో నిలిపివేయాలని కేంద్రాన్ని మాయావతి కోరారు. సినిమాలో పండిట్ అనే పదాన్ని ప్రతికూలంగా ఉపయోగించడం వల్ల బ్రాహ్మణ సమాజంలో ఆగ్రహావేశాలు ఉన్నాయని తెలిపారు. మాయావతి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా చిత్రం ద్వారా బ్రాహ్మణ సమాజాన్ని అగౌరపరుస్తున్నారని తెలిపారు. సమాజంలోని పెద్ద వర్గం మనోభావాలను దెబ్బతీస్తున్నందున అటువంటి సినిమాను నిలిపివేయాలని కేంద్రాన్ని మాయావతి కోరారు.

## చైనా వెళుతున్న ఓడలో ఒడిశా నేవీ అధికారి మిస్సింగ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** మారిషస్ సమీపంలో ఓ నౌకలో విధుల్లో ఉన్న భారత్‌కు చెందిన మర్చంట్ నేవీ అధికారి అదృశ్యమయ్యారు. ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఆ అధికారిని ఒడిశాకు చెందిన సార్థక్ మహాపాత్రోగా గుర్తించారు. బాధితుడి కుటుంబ సభ్యులు పేర్కొన్న వివరాల ప్రకారం గతేడాది జులైలో ఒక ప్రైవేట్ షిప్పింగ్ కంపెనీలో సార్థక్ ఉద్యోగంలో చేరారు. అతడు ప్రయాణిస్తున్న నౌక సింగపూర్ నుంచి చైనాకు తిరిగివస్తోంది. ఫిబ్రవరి 2న తల్లిదండ్రులు, స్నేహితులతో అతడు వీడియో కాల్‌లో మాట్లాడాడు. తర్వాత రోజు అతడిని సంప్రదించేందుకు బాధితుడి తల్లి ప్రయత్నించగా సాధ్యపడలేదు. సార్థక్ కనిపించడంలేదని ఆ తర్వాత షిప్పింగ్ కంపెనీ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చింది. అతడి కోసం గాలింపు చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించింది.

7-2Pg6exHMNWJQE 10 ONG_7-2Pg6exHMNWJQE.qxd 06/Feb/26 10:32 PM Page 1



# తిరుమల సమాచారం



## ఎన్ఆర్ఐలకు విఐపి బ్రేక్ దర్శనం

● ప్రతిరోజూ తల్లిదండ్రులతో వందమందికి అవకాశం

తిరుమల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్తప్రతినిధి: విదేశాల్లో స్థిరపడిన ప్రవాసభారతీయులు కలియుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం అవకాశం కల్పించింది. గతంలోనే ఈ సదుపాయం ఉన్నా ఇప్పుడు మరింత మెరుగు పరచి సౌలభ్యంగా తిరుమలకు చేరుకునేలా ముందుగానే ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే సదుపాయం ఉంది. ఇందుకు ఎన్ఆర్ఐ భక్తులకు వందమందికి ఈ విఐపి బ్రేక్ దర్శన భాగ్యం కలిగింది. ఎన్ఆర్ఐలు వారి తల్లిదండ్రులతో కలసి వచ్చినా వారికి అవకాశం కల్పిస్తోంది. గతంలో ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి (పొలిటికల్)నుండి అందిన లేఖమేరకు టిటిడి పాలకమండలిలో చర్చించి ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ఎన్ఆర్ఐలు ఆయారోజుల్లో తిరుమలకు చేరుకుని ముందురోజు ఆధారాలతో ఫారమ్ పూర్తిచేసి దాఖలుచేస్తే విఐపి బ్రేక్ దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ సానుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఈ మేరకు ఏపిఎన్ఆర్ఐలు బ్రేక్ టిక్కెట్లు కొనుగోలుచేసి ఈ సదవకాశం వినియోగించుకోవచ్చు.



## వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

తిరుమల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని, స్వామివారిని దర్శించుకోవడంతో మనసు సంతోషంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం స్వామివారి సుప్రభాతసేవలో సినీనటి మీనాక్షిచౌదరి, డాట్ శాఖ ఉద్యోగులు రామమనోహర్, తేజస్విని తదితరులు విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గాజుసీసాలో ఆలయాల గోపురం



తిరుమల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్తప్రతినిధి: దేశంలోని అనేక పుణ్యక్షేత్రాల ఆలయాల మహా ద్వార గోపురాలను గాజుసీసాలో అద్భుతంగా చిత్రీకరించి తనదైన అద్భుత చిత్ర కారుడిని వెలికిచూపాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన మహేశ్ భూపాల్ చిన్నప్పటినుండి భక్తి భావంతో ఉండే వాడని, ఆలయాల గోపురాలను అద్భుతంగా సీసాలో చిత్రీకరించడం జరిగిందన్నారు.

## వేదనారాయణస్వామి ఆలయవిమాన అష్టబంధన మహాసంప్రోక్షణ

● గోడపత్రికల ఆవిష్కరణలో నూతన టిటిడి ఇఒ రవిచంద్ర

తిరుమల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుపతి జిల్లా నాగలాపురం వేదనారాయణస్వామి ఆలయంలో ఈనెల 17నుండి చేపట్టే ఆలయ విమాన అష్టబంధన మహా సంప్రోక్షణ కార్యక్రమాల గోడపత్రికలను శుక్రవారం టిటిడి నూతన ఇఒ ముద్దాడ రవిచంద్ర ఆవిష్కరించారు. ఈ వైదిక కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈనెల 17వతేదీ నుండి 22వరకు జరగనున్న రాజగోపుర, అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. తొలుత 17న ఉదయం 5.30గంటలకు ఆచార్య రుత్విక్‌వరణం, పుణ్యాహం, మృత్సంగ్రహణం, అంకురార్పణం జరగనుంది. 18న ఉదయం అష్టబంధన సమర్పణ, సాయంత్రం పుణ్యాహం, పంచాగ్ని ప్రతిష్ట, కుంభ వాహనం, ఆరాధన, హోమం, మహాపూర్ణాహుతి, 19న పంచగవ్యాదివాసం, నవకలశస్నపనం నిర్వహించనున్నారు. 20,21న యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుగుతాయి. 22న ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం వరకు విమాన రాజగోపుర సంప్రోక్షణం, 11.30గంటల నుండి గర్భాలయ మూలవర్లు మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు. ఆ తరువాత భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. ఈ పోస్టర్లు ఆవిష్కరణలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు వీరబ్రహ్మం, డాక్టర్ శరత్, డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఆలయ సూపరింటెండెంట్ ధర్మయ్య పాల్గొన్నారు.

# గుడికొచ్చే ప్రతి మహిళకు పసుపు కుంకుమ, జాకెట్



● ఎవరైనా ఆలయం బయటే ● ఆలయం లోపల ఆగమశాస్త్ర ప్రకారమే ● మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: రాబోవు రోజుల్లో రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో ఆలయానికి వచ్చే ప్రతి మహిళకు నిత్యం జాకెట్, పసుపు, కుంకుమ ప్రసాదంగా అంది స్తామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇక్కడి ఆలయ ఆవరణలోని బ్రహ్మగుడి వద్ద జరిపిన సమీక్ష తరువాత మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను శ్రీకాళ హస్తి నుంచి శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి ప్రకటించారు. ఏ కార్యక్రమం అయినా శ్రీకాళ హస్తి నుంచి ప్రారంభిస్తారని అలాగే శ్రీకాళహస్తి నుంచి ప్రారంభించనున్నట్లు వివరించారు. ఇందుకు తాను, తన కుమార్తె, కోడలు చెరి రూ.1.8లక్షలు విరాళం అందించినట్లు మంత్రి ప్రకటించారు.

రాష్ట్రంలోని 495 ఆలయాల జీర్ణోద్ధారణకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 605 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. ఐదేళ్ళ వైకాపా ఒక్క ఆలయానికి సంబంధించి నిధులు కేటాయించారా? ఈ ఆల యాలు 18 నెలల్లో పూర్తి చేయుటకు ఆదేశించి నట్లు మంత్రి నారాయణరెడ్డి వివరించారు.

### శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు రూ.6 కోట్లు

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో 13రోజుల పాటు నిర్వహించే శివరాత్రి బ్రహ్మోత్సవాలను రూ.6కోట్ల బడ్జెట్‌లో నిర్వహిస్తున్నట్లు మంత్రి ఆనం నారాయణరెడ్డి వివరించారు. శివరాత్రి పర్వదినాన నాయకులు, అధికారులు, ఇతరులు ఆలయం బయటే పర్యవేక్షించాలి. ఆలయం లోపల ఆగమశాస్త్రానికి, హిందూ ధర్మ, సనాతన ధర్మాలకే ప్రాధాన్యత అన్నారు. ఆలయం లోపల నిలబడి క్యూలైన్లలో పలుకుబడి చేయటం తగదన్నారు. లోపల వేదపండితుల నిర్ణయం మేరకు పూజలు జరుగుతుందన్నారు.

### రూ.50ల టిక్కెట్లు రద్దు

మహాశివరాత్రి సందర్భంగా రూ.50ల దర్శనం టిక్కెట్లును రద్దు చేసినట్లు మంత్రి నారాయణ రెడ్డి ప్రకటించారు. మిగిలిన వారందరూ క్యూలైన్లలో ఫ్రీ దర్శనం అన్నారు. స్థానికులకు ఒక రోజు ఉచిత దర్శనం ఏర్పాటు చేయ నున్నట్లు వివరించారు. ఆలయాల్లో ఆధ్యాత్మి కతతో పాటు టూరిజంతో భక్తుల్లో భక్తి భావాన్ని పెంచుటకు కారిడార్‌ను ఆమలుకు పరిశీలిస్తున్నామని మంత్రి ఆనం నారాయణ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో శాసన సభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర, దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి హరిజవహర్ లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, ఎస్‌పి సుబ్బరాయుడు, ఎఎస్‌పి రవిమనోహరాచారి, జాయింట్ కలెక్టర్ సందీప్ రఘువంశీ, ఆలయ చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, ఇఓ డి.బాపిరెడ్డి పాల్గొన్నారు.

# బోధనాసుపత్రుల్లో హెర్బల్ గార్డెన్స్



● రోగులు, వారి సహాయకులకు ఆహ్లాదాన్ని పంచేలా ఏర్పాటు
● వాకింగ్ ట్రాక్ తోపాటు ఇతర సౌకర్యాలు
● స్థలాల గుర్తింపు ప్రక్రియ ప్రారంభం
● రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో ఔషధ మొక్కల తోటల (హెర్బల్ గార్డెన్స్) ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రోగులు, వారి సహాయకులకు ఆహ్లాదాన్ని పంచేలా ఈ తోటల్లో పూలు, ఔషధ మొక్కలను నాటతారు అలాగే వాకింగ్ ట్రాక్, బెంచీలు, మంచినీటి సదుపాయాన్ని కల్పించేందుకు అనువైన స్థలాలను అధికారులు పరిశీలిస్తున్నారు. తొలివిడతలో డైరెక్టరేటు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిధిలో ఉన్న అన్ని బోధనాసుపత్రులు, ప్రత్యేక స్పెషాలిటీ ఆసుపత్రు ల్లో పూల, ఔషధ మొక్కలతో కూడిన తోటలను ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. డీఎంఈ పరిధిలో ఉన్న అన్ని బోధనాసుపత్రులు, విశాఖలోని స్విమ్స్, ఈఎన్టి, తిరుపతిలోని మెటర్నటీ ఆసుపత్రి, పలాసలోని కిడ్నీ రీసెర్చి ఇన్స్టిట్యూటు, ఇతర ప్రత్యేక ఆసుపత్రుల్లో ఔషధ మొక్కల తోటల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ కూడా ఈ తోటల ఏర్పాటులో భాగస్వామ్యం కానుంది.

### తులసి, ఆమ్లా, ఇతర ఔషధ మొక్కలు

ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సలాల లభ్యత అనుసరించి తులసి, ఆమ్లా, బిల్వపత్ర, మునగ, ఆశ్వగంధ, రోస్మేరి, రణపాల, కలబంధ (ఆలోవెరా), అశోక, పసుపు, బ్రహ్మి వంటి ఔషధ మొక్కలను నాటతారు కనిష్ఠంగా 15 నుంచి 40 రకాల మొక్కలను తోటల్లో పెంచేందుకు వీలుంది కనీసం అర ఎకరా వరకు స్థలం అందుబాటులో ఉంటే దానిని తోటగా తీర్చిదిద్దుతారు. వీటిల్లో రోగులు నడిచేందుకు వాకింగ్ ట్రాకింగులను ఏర్పాటుచేస్తారు. ఇన్పేషంట్లుగా ఉన్న వారితో ఉండే సహాయకులు కాసేపు ఈ తోటల్లో సేదదీరే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు. వైద్య విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని కూడా ఈ తోటల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఔషధ, సుగంధ మొక్కల బోర్డు ముఖ్య కార్య నిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ తెలిపారు ఈ తోటల ఏర్పాటుకు దాతల నుంచి ఆర్థిక సహకారం కూడా తీసుకోనున్నారు. ఇటీవల జరిగిన డిపార్ట్మెంట్ రివ్యూలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఔషధ మొక్కల తోటల ఏర్పాటు పై ఆదేశాలు ఇచ్చారు.

# ఉచిత నిర్బంధ విద్య

## 1వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విజయవాడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలల్లో 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించి 1వ తరగతిలో పేద పిల్లల ప్రవేశాలకు ఈ నెల 6 నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న, బలహీన వర్గాల పిల్లలకు రాష్ట్రంలో వారి నివాస సమీప ప్రాంతంలో అన్ని ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో 25శాతం సీట్లు కేటాయిస్తామని సమగ్రశిక్ష డైరెక్టర్ బి.శ్రీనివాస రావు గురువారం పేర్కొన్నారు. ఈ నెల 20 నుంచి మార్చి 10 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. వివరాలకు సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులను సంప్రదించవ చ్చని, టోల్‌ఫ్రీ నెంబర్ 18004258599 ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలు ఆన్‌లైన్ పోర్టల్‌లో ఈ నెల 7 నుంచి 16వ తేది వరకు నమోదు చేయాలని, దరఖాస్తులను బట్టి విద్యార్థుల ప్రవేశానికి అర్హతను నిర్ణయిస్తారని తెలిపారు. ప్రస్తుత చిరునామా ధ్రువీకరణకు తల్లిదండ్రుల ఆధార్, ఓటరు, రేషన్ కార్డులు, భూమి హక్కుల పత్రం, ఉపాధి హామీ జాబ్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, విద్యుత్తు బిల్లు, అద్దె ఒప్పంద కాపీని ప్రామాణికంగా తీసుకుంటారు. పిల్లల వయసు ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ పాఠశాలల్లో ప్రవేశాలకు 2020 ఏప్రిల్ 2 నుంచి 2021 మార్చి 31లోపు జన్మించి, ఐదేళ్ల వయసు నిండిన ఉండాలి. రాష్ట్ర సిలబస్ పాఠశాలల్లో ప్రవేశాలకు 2020 జూన్ 2 నుంచి 2021 మే 31 మధ్య జన్మించి ఉండాలి. ప్రవేశాలకు శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 7 నుంచి 16 వరకు ప్రైవేటు పాఠశాలలు వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి. 20 నుంచి మార్చి 10 వరకు విద్యార్థుల ఆన్‌లైన్ వివరాల నమోదు జరుగుతుంది. మార్చి 17న గ్రామ, వార్డు సచివాలయాల డేటా ఆధారంగా ప్రవేశాలకు విద్యార్థుల అర్హత నిర్ధారిస్తారు.

## ఏ డిగ్రీ అయినా చదివించండి పిల్లలకు సమయం కేటాయించండి

### దేవ్‌బన్ యూనివర్శిటి గురువు ముఫ్తి ఆషరఫ్ అబ్బాస్



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: పిల్లలను డాక్టర్లు చేయండి, ఇంజనీర్లు చేయండి కానీ వారి మనస్సుల్లో మన సంప్రదాయాలు, సంస్కృతిని జొప్పించాలని దేవబన్ యూనివర్శిటి మత గురువు ముఫ్తి అషరఫ్ అబ్బాస్ సాహెబ్ ఖాస్మీ అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తిలోని జామియా దారుల్ ఉలుమ్ ముహమ్మదీయా పాఠశాలలు నలుగురు విద్యార్థులు 'హాఫీజే ఖుర్ అన్' అయిన సందర్భంగా వారికి డిగ్రీలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆషరఫ్ అబ్బాస్ మాట్లాడుతూ నేడు సమాజంలో నైతిక విలువలు కొరవడ్డాయన్నారు. మనం సంపాదనే ముఖ్యధ్యేయంగా పిల్లల ప్రవర్తనను విస్మరిస్తున్నామన్నారు. నేటి సమాజంలో డాక్టర్లు, లాయర్ల అవసరం ఎంతైనా ఉంది అయితే వారి మనస్సుల్లో ఇస్లాం మతం, ఈమాన్‌కు సంబందించి అవగాహన కల్పించాలన్నారు. మన పిల్లల ప్రవర్తన తల్లిదండ్రుల ప్రవర్తన మీద కూడా ఆధారపడి ఉంటుందన్నారు. మనం సంపాదించిన సంపాదన మనతో రాదని మనం సంపాదించుకున్న మంచి మాత్రమే మరణం తరువాత నిలిచి ఉంటుందన్నారు.

ఈ సభలో మత గురువులు హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్, హాఫీజే ఖుర్‌ఆన్ అబ్దుల్ మతీన్ అల్లాఫ్, మౌలానా సుహేఫ్, షేహాజాద, ఆలం, మున్షి ఖాదర్ అన్వర్ అలి తదితరులు పాల్గొని దివ్యఖుర్ ఆన్‌లోని అంశాలను మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని గురించి వివరించారు.

# డాక్టర్ దీపిక మృతిపై అన్ని కోణాల్లో వైద్యపరంగా వాస్తవ నిర్ధారణకు చర్యలు



● సిద్దార్థ ప్రభుత్వ వైద్యకాలేజీ ప్రిన్సిపల్ ఏడుకొండలరావు

విజయవాడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: సిద్ధార్థ మెడికల్ కాలేజీలో మూడో సంవత్సరం పీజీ చదువుతున్న దీపిక మృతి చెందటం చాలా బాధాకరమని సిద్దార్థ ప్రభుత్వ వైద్యకాలేజీ ప్రిన్సిపల్ ఏ.ఏడుకొండలరావు అన్నారు. ఆమె మృతిపై అన్ని కోణాల్లోను వైద్యపరంగా వాస్తవ నిర్ధారణకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. అనంతపురంకి చెందిన స్టూడెంట్ డాక్టర్ దీపిక అనస్థీషియా డిపార్ట్మెంట్లో పీజీ చేస్తుందని తెలిపారు. దీపికా బుధవారం రాత్రి భోజనం బయట నుంచీ తెప్పించుకున్నారన్నారు. ఆమె ఆ భోజనం చేసింది. పీజీ చేస్తున్న దీపిక జూనియర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఇద్దరు కలిసి ఈవినింగ్ సమయంలో రెండు కేసులు కూడా కలిసి చేశారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో బయట నుంచి భోజనం తెచ్చుకోవడం జరిగింది. రాత్రి 1.10 గంటల ప్రాంతంలో సీనియర్ పిజి దీపికను జూనియర్ పిజి ఒక కేసు సర్జరీ గురించి అడిగారు. నాకు హెల్త్ బాగోలేదు మీరు వెళ్ళండి అని దీపిక సలహా ఇవ్వటం జరిగింది. ఆ సమయంలో తనకు వాంతుల సమస్య ఉందని ఇంజక్షన్ చేయమని జూనియర్ పిజీని అడగటం జరిగిందన్నారు. తర్వాత దీపికకు కాల్ చేసినప్పుడు కాల్ లిఫ్ట్ చెయ్యలేదు. డాక్టర్ దీపికా రూములో కనిపించలేదు. ఎమెర్జెన్సీ వార్డ్‌లో స్పృహ తప్పి పడిపోయి ఉన్న స్థితిలో కనిపించగా జూనియర్ పీజీ హాస్పిటల్లో ఉన్న అనస్తేషియా డాక్టర్స్‌ను హెచ్ఓడిలను పిలిపించి సీపీఆర్ మొదలు పెట్టారు. గురువారం ఉదయం 2:10 హెచ్ఓడి ఇతర డాక్టర్ల బృందం వచ్చి ఆమెను రక్షించే ప్రయత్నం చేశారు. తర్వాత సిటీ స్కాన్ ఇతర పరీక్షలను నిర్వహించారు. అపస్మారక స్థితిలోకి వెళ్లి పోయిన నేపథ్యంలో ఆమె తల్లిదండ్రులకు.. హైదరాబాదులో ఉన్నటువంటి వాళ్ళ అక్కకు సమాచారం అందించాము. గత మూడు రోజుల నుండి తాను సెలవులో ఉన్నట్లు ఏడుకొండలు తెలిపారు. గురువారం తెల్లవారుజామున 3:36 నిమిషాలకు తనకు కాల్ చేయడం జరిగిందన్నారు. తనకు విషయం తెలిసిన వెంటనే డీఎంఈకి సమాచారం అందించానన్నారు. ఈసీజీ సిటీ స్కాన్ పలు రకాల టెస్టులు చేయడం జరిగిందన్నారు. వాటిలో ఎలాంటి మార్పు కనపడలేదు. 5 గంటల ప్రాంతంలో ఆమె మృతి చెందడం జరిగింది. పోస్టుమార్టం అనంతరం మరికొన్ని వివరాలు తెలిసే అవకాశం ఉందని డాక్టర్ ఏడుకొండలు వివరించారు.

## ఉపాధి హామీని భ్రష్టు పట్టించారు

### ప్రధాని మోడీపై పిసిసి చీఫ్ షర్మిల ఆరోపణలు

గంగవరం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: కేంద్రంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో కాంగ్రెస్ అధికారంలో వున్న పదేళ్ళ పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అద్భుతంగా నడిచిందని, ప్రధాని నరేంద్రమోడి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ పథకంను భ్రష్టు పట్టిస్తున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మన్రేగ పరిరక్షణ యాత్రలో భాగంగా పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలంలో ఏర్పాటు చేసిన రచ్చబండలో ఆమె మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఉపాధి హామీ పథకం అద్భుతంగా నడిచిందన్నారు. మోడి బాధ్యతలు స్వీకరించిన అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంను భ్రష్టు పట్టించి, ఉపాధికి గ్రహణం పట్టించారని ధ్వజమెత్తారు. ఉపాధి హామీ రక్షణకు పేద కూలీలు ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పరిరక్షణ పోరాటంలో ఉపాధి కూలీలు భాగస్వామ్యులు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

# నిజాయితీ, అంకితభావంతో సేవలందిద్దాం

● అవసరాలకు అనుగుణంగా పనితీరు మెరుగుపరచుకోవాలి ● టిటిడి నూతన ఇఒ ముద్దాడ



తిరుమల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రపంచ ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసేలా ప్రతి అధికారి, ఉద్యోగి నిజాయితీ, అంకితభావంతో సేవ లందించాలని నూతన టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర నిర్మొహమాటంగా వెల్లడించారు. తిరుమలక్షేత్ర ప్రాధా న్యతను, ఆలయ పవిత్రతను ముఖ్య మంత్రి ఆశయాల కనుగుణంగా కాపాడటంలో అందరూ కలసి పనిచేద్దా మని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుండి, సిఎం సూచించే ఆదేశాలతో శ్రీవారి సామాన్యభక్తులకు మరింత మెరుగ్గా సేవలందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

టిటిడిలో సాంకేతికతను మరింతగా ఉపయోగించు కునేలా ప్రణాళికలు రూపొందించు కుందామన్నారు. వేంకటేశ్వరస్వామి ఆశీర్వాదబలం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కల్పించిన అవకాశంతోనే ధార్మిక సంస్థ టిటిడిఇఒగా బాధ్యతలు చేపట్టే అవకాశం కలిగిందని ఆయన అధికారులతో విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ అవకాశం తనలో మరింత బాధ్యతను పెంచిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

టిటిడి ఇఒగా శుక్రవారం ఉదయం శ్రీవారి ఆలయంలో బాధ్యతలు చేపట్టిన తరువాత అన్నమయ్య భవనంలో, తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో అన్ని విభాగాధిపతులు, ముఖ్యమైన అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. భక్తుల నుండి అభిప్రాయ సేకరణతో సేవల నాణ్యతను పెంచేందుకు నిర్ణయాలు తీసుకుందామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలసిన సమయంలో టిటిడిలో పారదర్శకత, నిజాయితీ నాణ్యమైన సేవలందించేలా సూచనలు, సలహాలు ఇచ్చారన్నారు. దేవుని లడ్డూ ప్రసాదం, అన్నప్రసాదాల నాణ్యత మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దేశంలోని అన్నిరాష్ట్రాల రాజధానుల్లో కూడా శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించేందుకు అందరి సహకారం తీసుకుందామన్నారు.

భక్తులకు సేవ చేసే అవకాశం కల్పించిన సిఎం ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దామని అధికారులకు నిర్దేశం చేశారు. టిటిడి అధికారులు, ఉద్యోగులు కూడా అంకితభావంతో అశేషసంఖ్యలో వస్తున్న భక్తులకు సంతృప్తికరంగా సేవలందిస్తుండటం అభినందనీయమన్నారు.

భక్తుల సూచనలు, అభిప్రాయాలు తీసుకుని టిటిడి సేవలు మెరుగుపరుస్తామని చెప్పారు. టిటిడి ఇన్‌ఛార్జి, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, జెఇఒలు వీరబ్రహ్మం, డాక్టర్ శరత్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, డిప్యూటీ ఇఒలు భాస్కర్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, డిఎఫ్ఒ ఫణికుమార్ నాయుడు, ధర్మగిరి వేద పాఠశాల ప్రిన్సిపాల్ కుప్పా శివ సుబ్రహ్మణ్యం అవధాని, డిప్యూటీ ఇఒలు సోమన్నారాయణ, ప్రశాంతి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ ఉన్నారు.



## ఆలయం ఎదుట లక్కీడ్రా రీల్స్ ప్రధాన నిందితుడు అరెస్ట్

తిరుమల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల ఆలయ పవిత్రతకు భంగం కలిగించేలా, ఎలాంటి అనుమతి లేకుండా గోవిందుని ఆలయం ముందు లక్కీడ్రా పేరుతో రీల్స్‌వీడియో చేసి సామాజిక మాధ్యమంలో పోస్ట్‌చేసిన ప్రధాన నిందితుడు హైదరాబాద్‌కు చెందిన గోలి అనిల్‌ను తిరుమల పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి కారును స్వాధీనం చేసుకున్నారు.

ఈ సామాజిక మాధ్యమం మోసంకేసుపై తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో తిరుమల పవిత్రతను కాపాడటంలో, పుణ్యక్షేత్రం ప్రాధాన్యత దృష్ట్యా కొండపై, ఆలయం పరిసరాల్లో ఎటువంటి రీల్స్, వీడియోలు తీయడం నిషేధం అన్నారు. దీన్ని ఖాతరుచేసి ఇద్దరు యువకులు హైదరాబాద్‌వాసి అనిల్, సిద్ధమోని నరేందర్ ఇద్దరూ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా "లక్కీడ్రా" పేరున ప్రజలను నమ్మించేందుకు తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట వీడియో చిత్రీకరించి వాటిని సామాజిక మధ్యమంలో పోస్టుచేశారు. ఇదే లక్కీడ్రా వ్యవహారంలో భాగస్వామి నరేందర్‌పై హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయడంతో జైల్లో ఉన్నాడని తెలిపారు. ప్రతి భక్తుడు తిరుమల పవిత్రతను కాపాడాలని, ఇందుకు భక్తుడు ప్రవర్తించాలన్నారు. స్వలాభం కోసం పవిత్రస్థలాల గౌరవాన్ని భంగం కలిగించే పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తిరుమల పోలీసులు హెచ్చరించారు.

## ఉన్నత విద్యలో నాణ్యత ప్రమాణాలు పెంపు

### - యుజిసి కార్యదర్శి ఆచార్య మనీష్ జోషి



తిరుపతి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: ఉన్నత విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంపొందించడం, వికసిత్ భారత్ లక్ష్య సాధన వైపు యువతను నడిపించటం ముఖ్య ఉద్దేశ్యంగా వికాస్ 2026 సదస్సు నిర్వహించడం జరిగిందని యుజిసి కార్యదర్శి ఆచార్య మనీష్ జోషి తెలిపారు. అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాం గైడ్లెన్స్ అమలు చేసిన విద్యా సంస్థలు మరొకరితో దాని ఉపయోగాలను, అది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించటంలో ఎలా ఉపయోగపడుతుందో పరస్పరం పంచుకోవటానికి ఇదీ ఒక వేదికగా ఉంటుందన్నారు.

తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వికాస్ 2026 పై యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ జోనల్ సదస్సు, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూజీసీ కార్యదర్శి ఆచార్య మనీష్ జోషి పాల్గొని మాట్లాడుతూ ప్రయోగాత్మక అమలులో వచ్చే ఛాలెంజస్‌ని, విద్యార్థుల అభిప్రాయాలను అనుసరించి పాలసీ డెవలప్మెంట్‌ను రూపొందించడం జరుగుతుందన్నారు. ఇండస్ట్రీ అకాడమియా అనుసంధానం, బ్రెయిన్ స్ట్రామింగ్ సెషన్స్ ఒక పాలసీ మాత్రమే రూపకల్పన చేసి అలా వదిలేయడమే కాకుండా దానిని ఉన్నత విద్యా సంస్థలలో అమలు చేయటం ముఖ్యమన్నారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఉన్నత విద్యామండలి వైస్ చైర్‌పర్సన్ ఆచార్య ఎస్.విజయభాస్కరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు కొత్త ప్రణాళికలను, ఎంట్రప్రెన్యూర్స్ అభివృద్ధి చేయడంలో వ్యవస్థాపన రూపకల్పన చేస్తోందని తెలిపారు. పారిశ్రామికవేత్తలుగా తయారై ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని, స్టార్ట్ అప్స్‌ని ఇంకా ఎక్కువగా చేయాలని ఆంధ్రప్రదేశ్‌కి అవసరమైన స్కిల్డ్ ఫోర్స్ని త్వరితగతిన తయారు చేసుకుని వచ్చే అవకాశాలని అందిపుచ్చుకోవాలని అన్నారు.

మహిళ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమా మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఎన్ఈపి ట్వంటీ ట్వంటీ రిఫార్మ్స్‌ను అమలు చేయటం ఇండస్ట్రీ అకడమియ అనుసంధానం స్వయంప్లస్ మాడ్యూల్స్ రూపకల్పన, కో క్రియేషన్ ఆఫ్ కరికులం వంటి ముఖ్య అంశాలపైన ఉపయోగకరమైన అర్థవంతమైన చర్చలు జరిపిందన్నారు. ఈఏఈడిపి ప్రోగ్రాంను అమలు చేయడంలో సఫలీకృతం అవటం కోసం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం అన్నారు. మహిళా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఆర్.ఉష, సదస్సు కోఆర్డినేటర్స్ ఆచార్య విద్యావతి, ఆచార్య శోభారాణి, పరిపాలనాధికారులు పాల్గొన్నారు.



## ఎర్రచందనం నిందితులపై పిడి యాక్ట్

తిరుపతి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: శేషాచలం అడవుల్లో నుండి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న నిందితులను పట్టుకుంటున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ, టాస్క్‌ఫోర్స్ చీఫ్ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారు. పలు కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న కర్నాటకకు చెందిన నారాయణస్వామి(48), తమిళనాడుకు చెందిన సయ్యద్ అబ్దుల్ లతీఫ్, ఎలియాస్ సేటు ఎలియాస్ సేటు బాయ్ (49)లపై టాస్క్‌ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ చీఫ్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ అములులో ఎస్పీ పి.శ్రీనివాస్, ఏఎస్పీ జె.కులశేఖర్ ఎక్కువ కేసుల్లో ఎర్ర చందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్‌లు అమలు చేస్తున్నారు. వీరిద్దరూ ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. పీడీ యాక్ట్ అమలులో భాగంగా నిందితులను కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని ఎస్పీ పీ.శ్రీనివాస్ హెచ్చరించారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

## మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి

విజయనగరం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. గ్రంథాలయాలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా డొంకాడ రామకృష్ణ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రాంగణంలోని గురజాడ కళాభారతిలో ఘనంగా జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రులు శ్రీనివాస్, సంధ్యారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రంథాలయాలు విజ్ఞాన గనులని, వాటి అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పుస్తకాలను చదవడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగడంతోపాటు, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవచ్చునని సూచించారు. పార్టీలో కష్టపడేవారికి పదవులు దక్కుతాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతీఒక్కరూ దీనిని దృష్టిలో ఉంచుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ, అన్ని ధనాల్లో కంటే విద్యాధనం శాశ్వతమని పేర్కొన్నారు. పార్వతీపురం జిల్లా కేంద్రంలో కూడా ఒక కేంద్ర గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి మంత్రిగా తమవంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఎన్నో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వాటిని వినియోగించుకొని పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గా బాధ్యతలను స్వీకరించిన రామకృష్ణ మాట్లాడుతూ, జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. గ్రంథాలయాలను దేవాలయాలుగా తీర్చిదిద్దుతానని చెప్పారు. మంచి పుస్తకాలను అందుబాటులోకి ఉంచేందుకు, మండల స్థాయిలో కూడా



గ్రంథాలయ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. శాసన సభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, బేబీ నాయన, తోయక జగదీశ్వరి మాట్లాడుతూ, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రామకృష్ణను అభినందించారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి తమవంతుగా సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్లు రొంగలి పోతన్న, దత్తి లక్ష్మణరావు, బొద్దుల నర్సింగరావుతోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కులాలు, ప్రాంతాలుగా విడిపోయినా.. హిందూ ధర్మం ఒక్కటే భక్తులు మౌనం వీడాలి



- సామాజిక మాధ్యమాల వేదికలపై డిసిఎం పవన్ కల్యాణ్ పిలుపు
- ధర్మ రక్షణ అంటే ఇతర మతాలకు వ్యతిరేకంగా ఉండటం కాదని వ్యాఖ్య

విజయవాడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: హిందూ ధర్మ పరిరక్షణ కోసం భక్తులు మౌనం వీడాలని పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమాల వేదికలపై పిలుపునిచ్చారు. తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రం కావడం మొదలుకొని హిందూ దేవాలయాల పవిత్రతపై జరుగుతున్న దాడులను ఉదహరిస్తూ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భక్తులు స్పందించాలన్నారు. ప్రతి భక్తుడికీ ఒక ధార్మిక బాధ్యత ఉంటుందని, దేవుడిపై కేవలం భక్తి ఉంటే సరిపోదని, ఆ భక్తికి రక్షణ కవచంగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు. మన ఆరాధ్య దైవాలను లేదా ధర్మాన్ని ఎవరైనా అవహేళన చేసినప్పుడు బాధపడుతూ మౌనంగా ఉండిపోవడం ఇకపై సరికాదని..తమ ఆగ్రహాన్ని గళమెత్తి చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియా "ఎక్స్"లో ఇంగ్లీష్‌లో, హిందీలో పోస్టులు పెట్టారు. దేవుడిపై కేవలం భక్తి ఉంటే సరిపోదని, ఆ భక్తికి రక్షణ కవచంగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మనం కులాలు, భాషలు, ప్రాంతాలు లేదా వివిధ పద్ధతులతో విడిపోయి ఉండవచ్చు, కానీ మన ధర్మం, మన ఆరాధ్య దైవాలు ఒక్కటేనని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా హిందూ ధర్మాన్ని, భక్తుల విశ్వాసాలను అవమానించినప్పుడు భక్తులు తమ ఆగ్రహాన్ని బహిరంగంగా నిరసించడం అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. మౌనంగా ఉండటం వల్ల హిందూ ధర్మం గొంతు బలహీనపడుతుందని, అందుకే ప్రతి భక్తుడు కేవలం ఆరాధకుడిగానే కాకుండా తన విశ్వాసానికి రక్షకుడు కావాలని ఆయన ఆకాంక్షించారు. ధర్మ రక్షణ అంటే ఇతర మతాలకు వ్యతిరేకంగా ఉండటం కాదని పవన్ కల్యాణ్ చాలా స్పష్టంగా వివరించారు. ఎవరినీ అవమానించడం లేదా ఎవరిపైనో ద్వేషం పెంచుకోవడం హిందూ ధర్మం ఉద్దేశం కాదని, కేవలం మన ధర్మం గౌరవాన్ని, మర్యాదను కాపాడుకోవడం మాత్రమేనని ఆయన నొక్కి చెబుతున్నారు. సనాతన ధర్మం వసుధైవ కుటుంబం అని బోధిస్తుందని, అయితే ఆ ధర్మాన్ని అగౌరవపరిచే వారి పట్ల మౌనంగా ఉండటం చేతకానితనం అవుతుందని హెచ్చరించారు.

# నేటి నుంచి గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్టు ఇన్ ఇంజినీరింగ్ పరీక్షలు

## రాష్ట్రంలో 19 గేట్ పరీక్షా కేంద్రాలు

విజయవాడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: దేశవ్యాప్తంగా గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్టు ఇన్ ఇంజినీరింగ్ (గేట్)2026 ఆన్‌లైన్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఐఐటీ గువాహటి ఆధ్వర్యంలో ఈ నెల 7, 8, 14, 15 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నాయి. మొత్తం 30 సబ్జెక్టుల్లో ఈ పరీక్షలు నిర్వహించనుండగా, గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి అభ్యర్థుల సంఖ్య 10 లక్షలు దాటినట్లు సమాచారం. గత ఏడాది ఈ సంఖ్య 9.36 లక్షలుగా ఉంది. బీటెక్‌తో పాటు బీఎస్సీ, బీకాం విద్యార్థులు ఈ పరీక్ష రాస్తారు. తెలుగు రాష్ట్రాల నుంచి లక్ష మందికి పైగా దరఖాస్తు చేసినట్లు అంచనా. పరీక్షలో సాధించిన స్కోర్‌కు 3 ఏళ్ల పాటు విలువ ఉంటుంది. గేట్ స్కోర్‌తో ఎంటెక్‌లో చేరితే ఏఐసీటీఈ నుంచి కోర్సు పూర్తయ్యే 2 ఏళ్ల పాటు ప్రతినెలా రూ.12,400 చొప్పున స్టైపెండ్ అందుతుంది. అదే స్కోర్‌తో ఓఎన్‌జీసీ, ఎన్‌టీపీసీ, బీహెచ్‌ఈఎల్, ఈసీఐఎల్, ఇండియన్ ఆయిల్, గెయిల్ ఇండియా, డీఆర్‌డీఓ, సెంట్రల్ సిల్క్ బోర్డు తదితర పలు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయి. ఈ గేట్ స్కోర్ ఆధారంగా ఇంటర్వ్యూకు ఆహ్వానించి ఉద్యోగాలకు ఎంపిక చేస్తాయి. కొన్ని సంస్థలు పీహెచ్‌డీలోనూ చేరేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. ఐటీ రంగంలో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగాల వైపు చూస్తుండటంతో గేట్‌కు పోటీ పెరుగుతోందని భావిస్తున్నారు. గేట్‌లో కొద్ది సంవత్సరాలుగా మార్పులు, చేర్పులు చోటు చేసుకున్నాయి. కొత్త పేపర్లను ప్రవేశ పెట్టడం, సిలబస్‌లో మార్పులు, బీఎస్సీ, ఎంబీబీఎస్, బీడీఎస్ విద్యార్థులకు కూడా పరీక్షను రాసే అవకాశం కల్పించడం వంటివి చూశాం. ఈసారి ఇంజినీరింగ్ సైన్సెస్ (ఎక్స్ఈ) పేపర్‌లో ఎనర్జీ సైన్స్ (ఎక్స్ఈ1) కొత్త సెక్షనల్ పేపర్‌ను ప్రవేశపెడుతున్నారు. గేట్2026ను అభ్యర్థులు 2 పేపర్లలో రాసే అవకాశం ఉంటుంది. అభ్యర్థులు వారి ఇష్ట ప్రకారం ఒకటి లేదా రెండు పేపర్లు ఎంచుకోవచ్చు. 2వ పేపర్ ఎంపిక, మొదటి పేపర్ ఎంపికపై ఆధారపడి ఉంటుంది. గేట్ స్కోరు పీజీ ప్రవేశానికి 3 సంవత్సరాలు, పీఎస్‌యూల్లో నియామకానికి ఒకటి లేదా 2 ఏళ్లు చెల్లుతుంది.

రాష్ట్రంలో చీరాల, బాపట్ల, చిత్తూరు, గుంటూరు, కడప, నంద్యాల, నెల్లూరు, ఒంగోలు, తిరుపతి, భీమవరం, ఏలూరు, కాకినాడ సూరంపాలెం, రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, విజయవాడ, విశాఖ పట్టణం, విజయనగరం, అనంతపురం, కర్నూలు తదితర 19 నగరాలలో గేట్ పరీక్షా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి.



# సినీ ఫక్కీలో క్రిమినల్‌ను ఛేజ్ చేసిన పోలీసులు

- సిఐ, కానిస్టేబుల్ పై కత్తితో దాడి
- సిఐ కాల్పులు.. క్రిమినల్ పట్టివేత
- శ్రీ సత్యసాయి జిల్లాలో కలకలం

హిందూపురం, ఫిబ్రవరి 6 ప్రభాత వార్త: రాష్ట్రవ్యాప్తంగా సంచలము కలిగించిన అత్తా కోడళ్ళ గ్యాంగ్ రేప్ కేసులో ప్రధాన నిందితుడు, ఆంధ్ర, కర్ణాటకలో 70 పోలీస్ కేసుల్లో పేరు మోసిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ఎరుకల కావడి నాగేంద్రను ఎంతో సాహసోపేతంగా హిందూపురం పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. ఎదురు తిరిగిన క్రిమినల్ పోలీసులపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన కలకలం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం పట్టణానికి చెందిన వాంటెడ్ క్రిమినల్ కొంతకాలంగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్న నాగేంద్ర కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. అప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు, రూరల్ సీఐ జనార్దన్, చిలమత్తూరు ఎస్సై, పోలీసులు వేరువేరుగా రంగంలో దిగారు. చిలమత్తూరు మండలం కనుమ అటవీ ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజామున 6 గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనంలో నేరస్తుడు వెళ్తుండగా కానిస్టేబుల్ రవి శివ ద్విచక్ర వాహనంలో వెంబడించి పట్టుకునే ప్రయత్నం చేశారు. తిరగబడిన క్రిమినల్ నాగేంద్ర కత్తితో రవిపై దాడి చేయగా ఎడమ చేయకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల నుంచి తప్పించుకుని అటవీ ప్రాంతంలో ద్విచక్ర వాహనం వదిలేసి పారిపోయాడు. ఇవి జరిగిన కొద్దిసేపటికి సిఐ ఆంజనేయులు అతని కదలికలు గుర్తించి వెంటాడగా దట్టంగా అడవి ఉన్న ప్రదేశంలో పొదలమాటున దాక్కున్న నాగేంద్ర ఉన్నట్టుండి సిఐ ఆంజనేయులుపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. మెడ కోసేందుకు ప్రయత్నించగా చాకచక్యంగా సీఐ చేయి అడ్డం పెట్టడంతో ఎడమవైపు ఎదపై, చేతికి తీవ్ర గాయాలయి ఆంజనేయులు కింద పడిపోయాడు. మరోసారి సీఐపై కత్తితో దాడి చేసేందుకు ప్రయత్నించగా వెంటనే అప్రమత్తమైన సీఐ నిందితుడి మోకాలికి కాల్పులు జరిపాడు. ఆ వెంటనే పోలీసులు నేరస్తున్న అదుపులోకి తీసుకొన్నారు.



క్రిమినల్ నాగేంద్రను ఆసుపత్రికి తెస్తున్న పోలీసులు



గాయపడిన సిఐ ఆంజనేయులు

తీవ్రంగా గాయపడిన సిఐ కానిస్టేబుల్‌తో పాటు క్రిమినల్‌ను కూడా హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డి.ఎస్.పి మహేష్ ఘటనస్థలికి చేరుకొని సమీక్షించారు. ఎవరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. ఎస్పీ సతీష్ కుమార్ హుటాహుటిన చిలమత్తూరు మండలం వచ్చి ఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. తదుపరి హిందూపురం చేరుకొని గాయపడిన పోలీసులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చట్ట ప్రకారం క్రిమినల్ కావడి నాగేంద్రకు శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. టేకులోడు లో అత్తా కోడళ్ళ గ్యాంగ్ రేప్ సంఘటనతో పాటు అనేక క్రిమినల్ కేసుల్లో ఇతను మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ గా ఉన్నాడని ఎస్పీ వివరించారు. కాగా ఎమ్మెల్యే బాలకృష్ణ గాయపడిన పోలీసులను ఫోన్లో పరామర్శించారు. అదేవిధంగా పలువురు రాజకీయ నాయకులు, పట్టణ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి తరలివచ్చారు.

### మద్యం కుంభకోణం కేసులో

# బాలాజీ యాదవ్ ఆస్తుల అటాచ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ

విజయవాడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: వైసీపీ పాలనలో జరిగిన మద్యం కుంభకోణంలో నిందితుడు బాలాజీ యాదవ్ ఆస్తుల అటాచ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంలో చట్ట ప్రకారం.. తదుపరి చర్యలు చేపట్టి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని డీజీపీని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్‌లు. ఈ ఆస్తులపై తదుపరి లావాదేవీలు, రిజిస్ట్రేషన్లు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఆయన తండ్రి కుల్లాయప్ప పేరిట ఉన్న ఆస్తులనూ అటాచ్ చేయాలని సర్కార్ ఆదేశించింది. ఏపీఎస్‌బీసీఎల్‌లో 2019-24 మధ్య కాలంలో జరిగిన అక్రమాలకు సంబంధించి ఈ ఆస్తులను అటాచ్ చేయాలని నిర్ణయించింది. తిరుపతి సమీపంలోని రేణిగుంట, మంగళం, సెట్టిపల్లి గ్రామాల పరిధిలో విలువైన భూములను కుల్లాయప్ప పేరిట నిందితులు రిజిస్టర్ చేయించారు. వసుప్రాధ ఎన్‌క్లేవ్ లేఅవుట్‌లో ఉన్న ప్లాట్లనూ కొనుగోలు చేసినట్టు గుర్తించారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి వైకుంఠపురంలోని ఓ నివాస భవనాన్ని కుల్లాయప్ప పేరిట రిజిస్టర్ చేయించారు నిందితులు. బాలాజీ యాదవ్‌కు గిఫ్ట్ డీడ్‌ల పేరిట రిజిస్టరైన ఆస్తులకూ అక్రమ మద్యం ఆదాయం నుంచే సొమ్ములు చెల్లించినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా.. తిమ్మాయగుంట, వెంకటాపురం గ్రామాల్లోని ఓపెన్ ప్లాట్‌ను మద్యం అక్రమ నగదుతో కొనుగోలు చేశారని సమాచారం. అలాగే గాంధీపురం పంచాయతీ పరిధిలో గల ఓ ఇంటినీ 2021లో అక్రమార్జనతోనే కొనుగోలు చేసినట్టు అధికారులు గుర్తించారు. తదనుగుణంగా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్‌లు. ఈ ఆస్తులపై తదుపరి లావాదేవీలు, రిజిస్ట్రేషన్లు జరగకుండా చర్యలను తీసుకోవాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.

# రూఫ్ టాప్ సోలార్ పై విస్తృత అవగాహన

## ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్



తిరుపతి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన (పిఎంఎస్ జియంబివై) పథకంలో భాగంగా యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ (యుఎల్ఎ) మోడల్ ద్వారా సోలార్ రూఫ్ టాప్ అమలు అంశంపై వినియోగదారులకు విస్తృత అవగాహక కల్పిస్తున్నామని ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. తిరుపతిలోని ఓ హోటల్లో నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ ,ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఎడిబి), నాబార్డ్, నెడ్క్యాప్,ఎస్పిడిసిఎల్ సంయుక్త ఆధ్వర్యంలో పిఎంసూర్య ఘర్ పథకంపై విద్యుత్ పంపిణీ సంస్థల అధికారులు, గుత్తేదారుల్లో అవగాహన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ మాట్లాడుతూ పిఎంసూర్యఘర్ పథకం ద్వారా గృహాల్లో స్వచ్ఛ ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా 2024లో కేంద్ర ప్రభుత్వం, ఎంఎన్ఆర్ఇ ద్వారా ప్రారంభించిన జాతీయ రూఫ్ టాప్ సోలార్ పథకం ప్రపంచంలో అతిపెద్ద గృహ రూఫ్ టాప్ సోలార్ పథకంగా ఏర్పాటైందని తెలిపారు. ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ద్వారా కోటి గృహాలకు సోలార్ విద్యుత్తును అందించడమే లక్ష్యంగా ఈ పథకం తీర్చిదిద్దుతోందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును పొందేందుకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ మోడల్ ద్వారా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని, సంస్థ పరిధిలో 7.48 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల్లో 2.07 లక్షల వినియోగదారులకు ఈ పథకం కింద రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో 415.66 మెగావాట్ల సోలార్ సిస్టమ్స్ సామర్థ్యానికిగానూ నెడ్క్యాప్ టెండర్ ప్రక్రియను పూర్తి చేసి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు 17 ఇంజనీరింగ్, ప్రొక్యూర్మెంట్ ,కన్స్ట్రక్షన్(ఇపిసి) గుత్తేదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ పథకం కింద 25 యేళ్ళపాటు ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు అందుబాటు ధరతో విద్యుత్తును సరఫరా చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సబ్సిడీ భారాన్ని తగ్గించడమే లక్ష్యమన్నారు. ప్రతి లబ్దిదారునికి 2 కిలోవాట్ల సామర్థంతో రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. సోలార్ సిస్టమ్స్ నిర్వహణపై వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# జగన్ గుంటూరు పర్యటనలో నిబంధనల ఉల్లంఘనపై 5 కేసులు నమోదు

విజయవాడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: జగన్ గుంటూరు పర్యటనలో నిబంధనల ఉల్లంఘనపై 5 కేసులు నమోదయ్యాయి. తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో వైఎస్సార్సీపీ నేత దొంతిరెడ్డి వేమారెడ్డిపై, పెదకాకాని పీఎస్ లో నూనె ఉమామహేశ్వరరెడ్డిపై కేసులు పెట్టారు. నగరపాలెం స్టేషన్‌లో నూరి ఫాతిమాపై, నల్లపాడు సేష్టన్‌లో బలసాని కిరణ్‌కుమార్‌పై, పట్టాభిపురం స్టేషన్‌లో అంబటి మురళీకృష్ణపై పోలీసులు కేసులు కట్టారు. పోలీస్ యాక్ట్30 అమల్లో ఉండగా రాజకీయ ర్యాలీలకు అనుమతి లేదని ముందుగానే స్పష్టంచేశామని పోలీసులు తెలిపారు. అయినా పట్టించుకోకుండా వైఎస్సార్సీపీ నాయకులు నిబంధనలు ఉల్లంఘించి ప్రదర్శన చేశారన్నారు. దీనివల్ల జాతీయ రహదారితో పాటు గుంటూరు నగరంలోని పలు కూడళ్లలో ట్రాఫిక్ స్తంభించింది. జనం తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఈ అంశాలను తీవ్రంగా పరిగణనలోకి తీసుకుని అయిదు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

# 13, 14, 15 తేదీల్లో సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

## - అన్ని ఏర్పాట్లు చేపట్టాలి
## - జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

అనంతపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త బ్యూరో: శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 13, 14, 15వ తేదీలలో గుత్తి మండలం సేవాగఢ్‌లో నిర్వహించే శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను సజావుగా నిర్వహించాలన్నారు. వేడుకల కోసం పోలీస్ వారు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు, ట్రాఫిక్, బ్యారికేడ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్టీసీ నుంచి బస్సులు ఏర్పాటు చేయాలని, గుత్తి గుంతకల్లు మధ్యలో సేవాగఢ్ వద్ద స్టాపింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు బస్సులను కేటాయించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సేవాలాల్‌కు వెళ్లే రోడ్‌లో జంగిల్ క్లియరెన్స్ చేయాలని, గుంతలు పూడ్చాలని, పార్కింగ్ ప్రాంతాలను శుభ్రం చేయాలని, అవసరమైనచోట బ్యారికేడింగ్ చేయాలని, శానిటేషన్ జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఎస్పిడిసిఎల్ ఆధ్వర్యంలో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని, ఆర్డబ్ల్యుఎస్ శాఖ నుంచి తాగునీటిని అందుబాటులో ఉంచాలని, టాయ్ లెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ పాటిస్తూ స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ నుంచి మూడు రోజులపాటు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, 104, 108 వాహనాలను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారులతో డిటిడబ్ల్యుఓ సమన్వయం చేసుకోవాలని, జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్పి శ్రీనివాస్, గుంతకల్లు డిఎస్పీ శ్రీనివాస్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, శ్రీ సేవాలాల్ మహరాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు కేశవనాయక్, ట్రస్ట్ నుంచి అశ్వత్థనాయక్, బాలానాయక్, డీఎల్డిఓ విజయలక్ష్మి, ఆర్డబ్ల్యుఎస్ ఈఈ శ్రీనివాసులు, ఆర్.అండ్.బి డిఈఈ సత్యనారాయణ, గుత్తి, గుంతకల్లు తహసీల్దార్లు పుణ్యవతి, రమాదేవి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, ఆర్అండ్బి ఎస్ఈ మురళీకృష్ణ, ఏపీఎస్ఆర్టీసీ డిఎం ఖాజావలి, గుత్తి పిఎస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామారావు, ఎంపీడీవో ప్రభాకర్, పీఆర్ ఏఈఈ మల్లేష్ నాయక్, ఎస్పిడిసిఎల్ డిఈ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమరావతి పనుల్లో వేగం పెంచాం

- మార్చి నాటికి ప్రభుత్వ భవనాలు పూర్తి
- పురపాలక శాఖ మంత్రి నారాయణ



సచివాలయం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: రాజధాని అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, నిర్ధేశించిన గడువులోగా ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం పకడ్బందీగా ముందుకు వెళ్తుందని పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. శుక్రవారం రాజధాని ప్రాంతంలో పర్యటించిన ఆయన మంత్రుల బంగ్లాలు, జీఏడి టవర్ డయాగ్రిడ్ ఫ్యాబ్రికేషన్ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజధానిలో ప్రభుత్వ అధికారుల కోసం నిర్మిస్తున్న నివాస సముదాయాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు. మొత్తం 4,026 ఇళ్ళల్లో, 3500 ఇళ్ళను వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి అందుబాటులోనికి తీసుకొస్తామని స్పష్టం చేశారు. రాజధానిలో కేవలం రోడ్లే కాకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మంత్రి వివరించారు. 350కిమీ మేర ట్రంక్‌రోడ్లు, 1500కిమీ లేఅవుట్ రోడ్ల పనులు కొనసాగుతున్నాయి.

రోడ్లతో పాటే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్, సీవరేజ్, విద్యుత్ లైన్ల పనులు ఒకేసారి జరుగుతున్నాయి. దీని వల్ల భవిష్యత్తులో రోడ్లను తవ్వాల్సిన అవసరం ఉండదని ఆయన తెలిపారు.

### స్పోర్ట్స్ సిటీ అండ్ ఎయిర్ పోర్టు నిర్మాణం

అమరావతిలో నిర్మించబోయే స్పోర్ట్స్ సిటి ఎయిర్ పోర్టు ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ఇందుకోసం ఖతార్ లండన్ నగరాల్లో పర్యటించి, అక్కడి అత్యాధునిక సాంకేతికత, నమూనాలను అధ్యాయనం చేశామన్నారు. ల్యాండ్ పూలింగ్ విషయంలో రైతులకు ఉన్న ఇబ్బందులను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి నారాయణ చెప్పారు. గ్రామాల వారీగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ పనులను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. అమరావతి రైల్వే స్టేషన్ నిర్మాణానికి ఎంత భూమి అవసరమనే విషయంపై రైల్వే శాఖ నుండి ఇంకా స్పష్టత రావాల్సి ఉందని ఆయన వివరించారు. మంత్రుల బంగ్లాలు, జీఏడి టవర్ పనులు పరిశీలన, మార్చి నాటికి పూర్తిస్థాయిలో ప్రభుత్వ అధికారుల భవనాలు పూర్తి కానున్నాయి. 1850కిమీ మేర రోడ్ల నిర్మాణంతో పాటు ఖతార్, లండన్ తరహాలో స్పోర్ట్స్ సిటీ, ఎయిర్ పోర్టు ప్లానింగ్ చేస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు.



మిల్క్ ప్రొడక్ట్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న సిఎం సతీమణి నారా భువనేశ్వరి

# మహిళలు ధైర్యంతో ముందడుగు వేయాలి

## - సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

శాంతిపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: మహిళలు ధైర్యంతో ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ముందడుగు వేయాలని సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజి ంగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని గుండిశెట్టిపల్లిలో రెస్కో డైరెక్టర్ అనసూయ ఏర్పాటుచేసిన ఛరిష్మా మిల్క్ ప్రొడక్ట్స్ యూనిట్‌ను నారా భువనమ్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మహిళలను ఉద్దేశించి ప్రస ంగించారు. సిఎం చంద్రబాబునాయుడు మహిళల అభ్యున్నతికై ఎన్నో కార్యక్రమాలకు కుప్పంలో శ్రీకారం చుట్టారన్నారు. వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనసూయ యాభై లక్షల రుణం తీసుకుని మిల్క్ ప్రొడక్ట్ యూనిట్ ప్రారంభించారని ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహిళలు బ్యాంకుల ద్వారా పొందే రుణాలు సద్వినియోగం చేసుకుని వాటిని తిరిగి స క్రమంగా చెల్లిస్తే మరింత రుణాలు అందిస్తారన్నారు. తాను గతంలో సాధారణ గృహిణిగా ఉండేదానినని అనంతరం సిఎం చంద్రబాబు చొరవతో హెరిటేజ్ బాధ్యతలు తీసుకుని తాను ముందడుగు వేసినట్లు పేర్కొన్నారు.

మార్చి నెలలో తాను కుప్పంలో పర్యటిస్తానన్నారు. కార్యక్రమాల్లో ప్రభుత్వవిప్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్‌బాబు, టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, నేతలు జనార్థనరెడ్డి, మణి, రాజేంద్ర, చంద్ర, బాల మురుగన్, శ్రీనివాసులు, అనసూయ, చంద్రకళ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

07-02pg10exHMNWJQETLK 12 ONG_07-02pg10exHMNWJQETLK.qxd 07/Feb/26 12:13 AM Page 1





# బాక్సమ్ ఎలైట్‌లో దూసుకుపోయిన నీతు, ప్రీతి

**న్యూఢిల్లీ:** భారత బృందం బాక్సమ్ ఎలైట్ ఇంటర్నేషనల్ 2026లో తన అద్భుతమైన ప్రదర్శనను కొనసాగించి మొత్తం 19 పతకాలను నిర్ధారించింది. శుక్రవారం జరిగిన టోర్నమెంట్ 3వ రోజునీతు (51 కిలోలు), ప్రీతి (54 కిలోలు) వారి వారి వెయిట్ కేటగిరీలలో సెమీఫైనల్లోకి దూసుకెళ్లారు. పురుషుల పోటీలో జదుమణి సింగ్ (55 కిలోలు) మరోసారి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ప్రధాన కోచ్ శాంటియాగో నీవా నేతృత్వంలోని భారత మహిళల బృందం 12 పతకాలను ఖాయం చేయగా, పురుషుల జట్టు 7 పోడియం ఫినిషింగ్‌లను సెమీఫైనల్ దశకు చేరుకుందని నిర్ధారించింది. నీతు అద్భుతమైన ఫామ్‌లో కెనడాకు చెందిన మెకెంజీ రైట్‌ను 5:0 తేడాతో ఓడించింది. ప్రీతి స్పెయిన్‌కు చెందిన మరియా గొంజాలెజ్‌తో జరిగిన మ్యాచ్‌లో క్లినికల్ ప్రదర్శనతో, నిరంతర ఒత్తిడితో పోటీని నిర్దేశించిన తర్వాత రౌండ్ 3లో నిష్క్రమించవలసి వచ్చింది. పూనమ్ (54 కిలోలు) థాయిలాండ్‌కు చెందిన నట్నిచా చోంగ్‌ప్రోంగ్‌క్లాంగ్‌పై 5:0 తేడాతో మరో అద్భుతమైన విజయాన్ని నమోదు చేయగా, ప్రియా (60 కిలోలు) మరియు ప్రాంజల్ (65 కిలోలు) వరుసగా స్పెయిన్‌కు చెందిన లారా గలా మరియు చెక్ బాక్సర్ విక్టోరీ జిల్కోవాపై ఏకగ్రీవ విజయాలు నమోదు చేశారు. హోరాహోరీగా జరిగిన పోరులో కాజల్ (65 కిలోలు) కజకిస్తాన్‌కు చెందిన అక్బర్ ఇషనోవాను 4:1 తేడాతో ఓడించింది. పురుషుల పోటీలో, జదుమణి సింగ్ 55 కిలోల విభాగంలో చైనీస్ తైపీకి చెందిన పెంగ్ చియాఫెంగ్‌ను 5:0 తేడాతో ఓడించాడు. మహమ్మద్ హుస్సామ్ ఉద్దీన్ (60 కిలోలు) ఉక్రెయిన్‌కు చెందిన అలీ డాలీపై ఆధిపత్యం సంపాదించాడు.

# టీ20ల్లో మోస్ట్ డేంజర్ బౌలర్స్, బ్యాటర్లను తారెత్తించే వికెట్ టేకర్లు
















**న్యూఢిల్లీ:** ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు తీయడం అనేది ఏ బౌలర్ కైనా గొప్ప విషయం. ఈ క్రికెట్‌లో ఒక్క వికెట్ అయినా మ్యాచ్ ఫలితాన్ని మార్చేయగలదు. అందుకే ఈ వికెట్ టేకర్లు ప్రపంచ కప్‌లలో అంత ప్రాముఖ్యతను కలిగి ఉంటారు. బ్యాటర్లు మొదటి బంతి నుంచే దాడికి దిగే ఈ పొట్టి ఫార్మాట్‌లో, వరుసగా ప్రపంచ కప్‌లలో క్రమంగా వికెట్లు తీయడం అనేది క్రికెట్‌లో అత్యంత కష్టం. కానీ ఈ మోస్ట్ డేంజరస్ బౌలర్ల ఎలైట్ జాబితాలో టాప్ 5లో ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా బంగ్లాదేకు చెందిన షకీబ్ అల్ హసన్ అగ్రస్థానంలో నిలిచాడు. వేగం లేదా స్పిన్ కంటే తన నియంత్రణ, సమతుల్యత, తెలివైన ఆలోచనలతో ఆయన ఈ విజయాన్ని అందుకున్నాడు. అయితే, 2026 ప్రపంచ కప్ నుంచి బంగ్లాదేశ్ తప్పుకోవడంతో, ఆయన ఈ మెగా ఈవెంట్‌లో కనిపించడు. దాదాపు 20 ఏళ్ల కెరీర్‌లో ఆయన సగటు 20కి పైగా ఉండగా, ఎకానమీ రేటు 7 కంటే తక్కువగా ఉంది. ఈ జాబితాలో పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది రెండో స్థానంలో ఉన్నాడు. అఫ్రిది ఎప్పుడూ బ్యాటర్లపై దాడి చేయడానికి భయపడలేదు. గాలిలోకి బంతిని విసిరి, భారీ షాట్లు ఆడేలా బ్యాటర్లను ప్రేరేపించి వికెట్లు పడగొట్టేవాడు. ప్రత్యర్థి జట్టు పటిష్టంగా ఉన్న సమయంలో కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపు తిప్పడంలో ఆయన దిట్ట. అలాగే ఒత్తిడిలో బౌలింగ్ చేయడంలో శ్రీలంకు చెందిన లసిత్ మలింగ సిద్ధహస్తుడు. 38 వికెట్లతో ఆయన ఇప్పటికీ టీ20 ప్రపంచ కప్ చరిత్రలో అత్యంత భయంకరమైన బౌలర్లలో ఒకరిగా కొనసాగుతున్నాడు. ఆయన విలక్షణమైన బౌలింగ్ యాక్షన్, ప్రాణాంతకమైన యార్కర్లు ఎంతటి మేటి ఫినిషర్లనైనా ఇబ్బంది పెట్టేవి. ప్రపంచ కప్‌లో ఆయన ఒకే మ్యాచ్‌లో 5 వికెట్లు తీయడం అత్యంత మరపురాని ప్రదర్శనలలో ఒకటిగా నిలిచింది. ఈ జాబితాలో అత్యంత వేగంగా పైకి ఎదుగుతున్న శ్రీలంకు చెందిన బౌలర్ వానిందు హసరంగా.

కేవలం 19 మ్యాచ్‌లలోనే 37 వికెట్లు తీయడం ఆయన దూకుడుకు నిదర్శనం. 2026 ప్రపంచ కప్ పాక్షి కంగా శ్రీలంకలో జరగనుండటంతో, ఆయన ఈ జాబితాలో అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉంది. రషీద్ ఖాన్ మాదిరిగానే, ఈయన కూడా అగ్రస్థానానికి చేరుకోవడానికి ఇంకా 14 వికెట్ల దూరంలో ఉన్నారు. చివరిగా అంతర్జాతీయ వేదికపై ఆఫ్ఘనిస్తాన్ తరఫున రషీద్ ఖాన్ ఒక గేమ్‌ఛేంజర్‌గా నిలిచారు. హసరంగాతో సమానంగా 37 వికెట్లతో ఆయన టాప్ 5లో కొనసాగుతున్నాడు. ఒత్తిడి సమయాల్లో బ్యాటర్లు ఆయన్ని ఎదుర్కోవడానికి చాలా ఇబ్బంది పడతారు.










ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో..

# ఆదర్శ్ రామ్‌కు కాంస్యం ప్రవీణ్, మణికంఠ విఫలం

**న్యూఢిల్లీ:** 2026 ఆసియా ఇండోర్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెటిక్స్ బృందం నిరాశపరిచింది. అయితే భారతదేశపు మొట్టమొదటి పురుషుల హైజంప్‌లో కాంస్య పతకాన్ని జె ఆదర్శ్ రామ్ గెలుచుకున్నాడు. శుక్రవారం చైనాలోని టియాంజిన్‌లో జరిగిన పోటీలో 28 ఏళ్ల ఆదర్శ్ ఫైనల్లో 2.19 మీటర్లు దూకి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకంతో చైనాలో భారత్ పతకాల ఖాతాను తెరిచాడు. అతడు 2.23 మీటర్ల మార్కును దాటడానికి ప్రయత్నించినా మూడు ప్రయత్నాలలోనూ విఫలమై కాంస్యంతో సరిపెట్టుకున్నాడు. ఇక ప్రవీణ్ చిత్రవేల్ నాల్గవ స్థానంలో నిలవగా, మణికంఠ హోబ్లిధర్‌పై అనర్హత వేటు పడింది. ఈ సీజన్‌లో ప్రవీణ్‌కి మంచి ఆరంభం లభించలేదు. అతను పురుషుల ట్రిపుల్ జంప్ పోడియంను 16.22 మీటర్లు జంప్ చేసి, ముగ్గురు చైనా అథ్లెట్ల కంటే 4వ స్థానంలో నిలిచాడు. తొలుత ప్రవీణ్ 15.66 మీటర్ల జంప్‌తో ప్రారంభించి తరువాతి జంప్‌లలో అతను దానిని స్వల్పంగా పెంచాడు. చివరి ప్రయత్నంలో 16.22 మీటర్లు దూకాడు. మరోవైపు భారతదేశపు అగ్రశ్రేణి స్ప్రింటర్ మణికంఠ హోబ్లిధర్ పురుషుల 60మీటర్ల ప్రాథమికరౌండ్‌లో తప్పుడు ప్రారంభం కారణంగా అనర్హతను ఎదుర్కొన్నాడు. అధికారులు హీట్3లో పునఃప్రారంభించాలని పిలుపునిచ్చిన తర్వాత అతను నేరుగా రెడ్ కార్డ్ అందుకున్నాడు. దీనితో చైనాలో అతని ప్రచారం ఒక్క రేసు కూడా నడపకుండానే ముగిసింది.

# బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్.. భారత్ మహిళల, పురుషుల జట్లు ఓటమి




**న్యూఢిల్లీ:** 2026 బ్యాడ్మింటన్ ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ మహిళల, పురుషుల జట్లు క్వార్టర్ ఫైనల్‌లో నిష్క్రమించాయి. కింగ్‌డావోలో శుక్రవారం జరిగిన టైలో ఆతిథ్య చైనా చేతిలో భారత్ మహిళల జట్టు ఓటమిపాలైంది. మొదటి మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన తర్వాత డిఫెండింగ్ ఛాంపియన్లు 0-3 తేడాతో పరాజయాన్ని ఎదుర్కొన్నారు. ప్రపంచ 10వ ర్యాంకర్ గావో ఫాంగ్ జీతో సహ అగ్రశ్రేణి ఆటగాళ్లు లైనప్‌లో ఉండటంతో, చైనా భారతదేశానికి గట్టి ప్రత్యర్థిగా నిలిచింది. 17 ఏళ్ల తన్వి శర్మపై 21-9, 21-9 తేడాతో ఘన విజయం సాధించి చైనా తరఫున గావో మ్యాచ్‌ను ప్రారంభించింది. తద్వారా ఆతిథ్య జట్టుకు ఈ టైకు బలమైన ఆరంభం లభించింది. ఆ తర్వాత, ప్రపంచ నంబర్ 4 జోడీ జియా యి ఫ్యాన్-జాంగ్ షు జియాన్ 24-22, 21-17తో అగ్రస్థానంలో ఉన్న భారత ద్వయం ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్‌లను ఓడించారు. తొలి గేమ్‌లో అదనపు పాయింట్లు సాధించడానికి 7 పాయింట్ల లోటు నుండి తిరిగి రావడానికి, ఉన్నత ర్యాంక్‌లో ఉన్న జంటపై యువ భారత జంట ధైర్యంగా పోరాడినా 22-24 తేడాతో దగ్గరగా ఓడి మ్యాచ్‌ను ముగించారు. మూడవ మ్యాచ్‌లో, రక్షిత శ్రీ సానుకూలంగా ప్రారంభించి, వెన్ జింగ్ జుతో జరిగిన తొలి గేమ్‌ను గెలుచుకుంది.

కానీ తరువాతి రెండు గేమ్‌లను 21-14, 15 -21, 17-21 తేడాతో ఓడిపోయింది. అలాగే పురుషుల విభాగంలో కిదాంబి తన మ్యాచ్ గెలిచాడు. కానీ డబుల్స్ మరియు సింగిల్స్ లో ఆయుష్ శెట్టి తమ తమ మ్యాచ్ లలో ఓడిపోవడంతో భారత జట్టు 13 తేడాతో ఓటమిని ఎదుర్కొంది.

# జాగ్రెబ్ ఓపెన్..నీలం సిరోహికి రజతం



**న్యూఢిల్లీ:** జాగ్రెబ్ ఓపెన్ ర్యాంకింగ్ సిరీస్-2026, మహిళల 50 కిలోల విభాగంలో భారత్ అథ్లెట్ నీలం సిరోహి రజత పతకం గెలుచుకుంది. క్రొయేషియాలో జరుగుతున్న జాగ్రెబ్ ఓపెన్ ర్యాంకింగ్ సిరీస్‌లో భాగంగా శుక్రవారం జరిగిన ఫ్రీస్టైల్ రెజ్లింగ్‌లో భారత రెజ్లర్లు 4 పతకాలు గెలుచుకుని పతకాల పరుగును కొనసాగించారు. మహిళల 50 కిలోల విభాగంలో భారత్ డబుల్ పోడియంను కైవసం చేసుకుంది, అనుభ వజ్ఞురాలైన నీలం సిరోహి రజత పతకాన్ని గెలుచుకోగా, ముస్కా న్ కాంస్య పతకాన్ని గెలుచుకుంది. కాంస్య పతక పోరు లో ముస్కాన్ పోలాండ్‌కు చెందిన అగాటా వాలెర్జాక్‌పై టెక్నికల్ సుపీరియారిటీ విజయాన్ని నమోదు చేయగా, నీలం ఫైనల్‌లో జపాన్‌కు చెందిన అండర్ 23 ప్రపంచ ఛాంపియన్ హరునా మోరికావా చేతిలో 2-5 తేడాతో ఓడిపోయింది. నీలం అంతకుముందు ఆల్‌ఇండియన్ సెమీఫైనల్‌లో ముస్కాన్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది.

# ఆర్‌బిఐ నిర్ణయాలతో మార్కెట్లలో జోష్..

## లాభాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

## సెన్సెక్స్ 266, నిఫ్టీ 50 పాయింట్ల లాభం




**ముంబై, ఫిబ్రవరి 6:** రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరపతి విధాన సమావేశం నుంచి సానుకూల సంకేతాలు అందడంతో, భారత ఈక్విటీ మార్కెట్లు శుక్రవారం లాభాలతో ముగిశాయి. 2027 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థానికి వృద్ధి అంచనాలను ఆర్‌బిఐ పెంచడం మార్కెట్‌కు కలిసొచ్చింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 266 పాయింట్లు లాభపడి 83,580 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 50 పాయింట్లు పెరిగి 25,693 వద్ద ముగిసింది.

వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచాలన్న ఆర్‌బిఐ నిర్ణయంతో పాటు, స్థిరత్వానికి ప్రాధాన్యం ఇస్తామన్న సంకేతాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. అయితే, బెంచ్‌మార్క్ సూచీలకు భిన్నంగా బ్రాడర్ మార్కెట్లు మిశ్రమంగా స్పందించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.02శాతం, స్మాల్ క్యాప్ 100 ఇండెక్స్ 0.27శాతం మేర నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే ఎఫ్ఎంసిజి సూచీ 2.27 శాతం మేర భారీగా లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ప్రైవేట్ బ్యాంకులు, రియల్టీ రంగాలు కూడా లాభపడ్డాయి. మరోవైపు, నిఫ్టీ ఐటీ 1.47 శాతం, ఫార్మా 0.72 శాతం మేర నష్టపోయాయి. రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లకు (ఆర్ఇఐటి) రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులకు అనుమతిస్తామని ఆర్‌బిఐ సూచించడం మార్కెట్‌కు మరింత మద్దతునిచ్చింది.

# గరిష్ట స్థాయికి విదేశీ మారక నిల్వలు

## 723.77 బిలియన్ డాలర్లకు చేరిక




**ముంబై, ఫిబ్రవరి 6:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా గణాంకాల ప్రకారం, జనవరి 23తో ముగిసిన వారంలో భారతదేశ విదేశీ మారక నిల్వలు కొత్త చారిత్రాత్మక గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. బంగారు నిల్వలు, విదేశీ కరెన్సీ ఆస్తులు రెండింటిలోనూ పెరుగుదల కారణంగా, ఈ వారంలో విదేశీ మారక నిల్వలు 8.053 బిలియన్ డాలర్లు పెరిగి 709.433 బిలియన్ డాలర్లకు చేరాయి. గత కొన్ని వారాలుగా, విదేశీ మారక నిల్వలు ఎక్కువగా పెరుగుదల ధోరణిలోనే ఉన్నాయి. దీనికి ముందు సెప్టెంబర్ 2024లో 704.89 బిలియన్ డాలర్ల గరిష్ట స్థాయిని తాకింది. జనవరి 23తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలలో అతిపెద్ద భాగమైన భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు (ఎఫ్‌సిఎ) 2.367 బిలియన్ డాలర్లు పెరిగి 562.885 బిలియన్ డాలర్లకు చేరాయి. ఆర్‌బిఐ డేటా ప్రకారం, బంగారు నిల్వలు ప్రస్తుతం 123.088 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి, ఇది గత వారం కంటే 5.635 బిలియన్ డాలర్లు ఎక్కువ. డిసెంబర్ ప్రారంభంలో జరిగిన తాజా ద్రవ్య విధాన సమీక్ష సమావేశం తర్వాత, దేశ విదేశీ మారక నిల్వలు 11 నెలలకు పైగా వాణిజ్య దిగుమతులకు సరిపోతాయని ఆర్‌బిఐ పేర్కొంది. మొత్తంమీద, భారతదేశ బాహ్య రంగం పటిష్టంగా ఉంది. బాహ్య ఆర్థిక అవసరాలను సులభంగా తీర్చగలమని ఆర్‌బిఐ విశ్వాసంతో ఉంది. గణాంకాల ప్రకారం, 2025లో విదేశీ మారక నిల్వలు సుమారు 56 బిలియన్ డాలర్లు పెరిగాయి. 2024లో, నిల్వలు 20 బిలియన్ డాలర్లకు పైగా పెరిగాయి. 2023లో, భారతదేశం తన విదేశీ మారక నిల్వలకు సుమారు 50 బిలియన్ డాలర్లను జోడించింది, అయితే 2022లో మొత్తం 71 బిలియన్ డాలర్ల క్షీణత నమోదైంది. విదేశీ మారక నిల్వలు అనేవి ఒక దేశపు కేంద్ర బ్యాంకు లేదా ద్రవ్య అథారిటీ వద్ద ఉండే ఆస్తులు. వీటిని ప్రధానంగా అమెరికన్ డాలర్ వంటి రిజర్వ్ కరెన్సీలలో, మరియు తక్కువ మొత్తంలో యూరో, జపనీస్ యెన్, మరియు పౌండ్ స్టెర్లింగ్‌లలో ఉంచుతారు. రూపాయి విలువ తీవ్రంగా పడిపోకుండా నిరోధించడానికి ఆర్‌బిఐ తరచుగా ద్రవ్య లభ్యతను నిర్వహించడం ద్వారా, డాలర్లను అమ్మడం వంటి చర్యలతో జోక్యం చేసుకుంటుంది. రూపాయి బలంగా ఉన్నప్పుడు ఆర్‌బిఐ వ్యూహాత్మకంగా డాలర్లను కొనుగోలు చేస్తుంది మరియు బలహీనపడినప్పుడు విక్రయిస్తుంది.

# తగ్గిన బంగారం, వెండి ధరలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు శుక్రవారం భారీగా కుప్పకూలాయి. రెండు రోజులుగా కొనసాగుతున్న లాభాలకు బ్రేక్ పడింది. ఇండియా బులియన్స్ వెబ్‌సైట్ ప్రకారం కిలో వెండి ధర రూ.2.47 లక్షలకు పడిపోగా, 10 గ్రాముల బంగారం ధర స్వల్పంగా తగ్గి రూ.1.52 లక్షల వద్దకు చేరింది. అంతర్జాతీ యంగా ప్రతికూల సంకేతాలు, డాలర్ బలపడటం వంటి కారణాలతో ఈ పతనం చోటు చేసుకుంది. గత రెండు రోజులుగా లాభాల్లో పయనించిన వెండి, గురు వారం నాటి మార్కెట్ క్రాష్ తర్వాత కోలుకోలేకపోయింది. స్పాట్ మార్కెట్లో వెండి ధర ఏకంగా 20శాతం పతనమై ఔన్సుకు 71 డాలర్ల దిగువకు చేరింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్)లో మార్చి నెల వెండి ఫ్యూచర్స్ ఏకంగా రూ.26,850 (10శాతం) తగ్గి కిలో రూ.2,42,000 వద్ద ట్రేడ్ అయింది. అంతకుముందు సెషన్‌లో దీని ధర రూ. 2,68,850గా ఉంది. బంగారం ఫ్యూచర్స్‌లోనూ ఇదే ధోరణి కనిపించింది. ఏప్రిల్ కాంట్రాక్ట్ రూ.2,310 (1.51శాతం)తగ్గి 10గ్రాములు రూ.1,50,736 వద్ద ముగి సింది. గత నెలలో స్పెక్యులేటివ్ ట్రేడింగ్, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు వంటి కారణాలతో బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. అయితే, ఈ పెరుగుదల ఎక్కువ కాలం నిల వదని, ధరలు చాలా వేగంగా పెరిగాయని విశ్లేష కులుహెచ్చరించారు. వారి అంచనాలకు అను గుణంగానే గతవారం నుంచిమార్కెట్లలో భారీ దిద్దుబాటు మొదలైంది.

**ప్రధాన నగరాల్లో ధరలు:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగా రంధర రూ.1,52,180గా ఉండగా, ఢిల్లీలో రూ.1,51,910గాఉంది. దక్షిణ భారతనగరాల్లో ధరలు అత్యధికంగా ఉన్నా యి. చెన్నైలో తులం బంగారం ధర రూ.1,52,620 కాగా, హైదరాబాద్‌లో రూ.1,52,420, బెంగళూరులో రూ.1,52,300గా నమోదైంది. వెండి విషయానికొస్తే, చెన్నైలో కిలో వెండి ధర అత్యధికంగా రూ.2,47,590గా ఉంది. హైదరాబాద్‌లోరూ.2,47,260, బెంగళూరులో రూ.2,47,060 వద్ద ట్రేడ్‌అయ్యింది. ముంబైలో కిలోవెండి ధర రూ.2,46,870గా, ఢిల్లీలో రూ.2,46,440గాఉంది. కోల్‌కతాలో రూ. 2,46,540 వద్ద కొనసాగింది.

# ఫెడ్ భయం.. బిట్‌కాయిన్ డభేల్

## క్రిప్టో ప్రపంచంలో మహా పతనం

## కనిష్టానికి పడిపోయిన బిట్‌కాయిన్

## ఒక్కరోజులోనే ఇన్వెస్టర్ల సంపద 100కోట్ల డాలర్ల ఆవిరి

## టెక్ షేర్ల అమ్మకాలతో క్రిప్టో విలవిల



**ముంబై, ఫిబ్రవరి 6:** డిజిటల్ బంగారంలా వెలిగిపోతుందనుకున్న క్రిప్టో మార్కెట్ ఒక్కసారిగా కుప్పకూలింది. ట్రేడింగ్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ విలువ 13 శాతం మేర క్షీణించి, సుమారు 63,295 డాలర్ల వద్ద 15 నెలల కనిష్ఠ స్థాయిని తాకింది. 2024 నవంబర్‌లో అమెరికాధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలిచినప్పటి నుంచి కొనసాగుతున్న జోష్‌ను ఈతాజా పతనం పూర్తిగా తుడిచిపెట్టేసింది. గత అక్టోబర్‌లో 1.26 లక్షల డాలర్ల రికార్డు స్థాయిని తాకిన బిట్‌కాయిన్, ఇప్పుడు ఆ గరిష్ఠాల నుంచి సగానికి పైగా విలు వను కోల్పోవడం గమనార్హం. కేవలం 24 గం టల వ్యవధిలోనే క్రిప్టో మార్కెట్లో సుమారు బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,300 కోట్లు) విలువైన పొజిషన్లు లిక్విడేట్ అయ్యాయి. అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు ప్రపంచ క్రిప్టో మార్కెట్ ఏకంగా 2 ట్రిలియన్ డాలర్ల సంపదను కోల్పోయింది. రెండో అతిపెద్ద కరెన్సీ అయిన 'ఇథీరియం' కూడా 13 శాతానికి పైగా నష్టపోయి 1,854 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బిట్‌కాయిన్ మైనింగ్ చేసే కంపెనీలు సైతం తమ వద్ద ఉన్న నిల్వలను అమ్మకానికి పెట్టవచ్చనే వార్తలు ఇన్వెస్టర్లలో మరింత గుబులు రేపుతున్నాయి.

క్రిప్టో పతనానికి కేవలం ఒక్క కారణం మాత్రమే కాదు, అంతర్జాతీయంగా చోటుచేసుకున్న పరిణామాలు తోడయ్యాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తదుపరి చైర్మన్‌గా కెవిన్ వార్ష్‌ను ట్రంప్ నామినేట్ చేయడం మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది. ఆయన కఠినమైన ద్రవ్య విధానాలను అనుసరిస్తారనే భయం ఇన్వెస్టర్లలో మొద లైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంపై అంచనాలు తగ్గడంతో నాస్‌డాక్ వంటి అంతర్జాతీయ టెక్ ఇండెక్స్‌లు కుప్పకూలాయి. బిట్‌కాయిన్ కదలికలు టెక్ షేర్లతో ముడిపడి ఉండటంతో ఈ సెగ క్రిప్టోకు తగిలింది. బంగారం, వెండి ధరల్లో కనిపిస్తున్న విపరీతమైన అస్థిరత కూడా ఇన్వెస్టర్లను రిస్క్ అసెట్స్ నుంచి వెనక్కి తగ్గేలా చేసింది. ప్రస్తుత పతనం స్వల్పకాలిక సర్దుబాటు కాదని, మార్కెట్ పూర్తిగా గడ్డు కాలంలోకి ప్రవేశించిందని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సంస్థాగత పెట్టుబడిదారులు క్రిప్టో ఇటిఎఫ్‌ల నుంచి బిలియన్ల కొద్దీ నిధులను వెనక్కి తీసుకుంటుండటం మార్కెట్ బలహీనతను స్పష్టం చేస్తోంది. బిట్‌కాయిన్ 60 వేల డాలర్ల స్థాయిని నిలబెట్టుకోకపోతే, అది మరింత దిగువకు జారుకునే ప్రమాదం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఎఐ పెనుముప్పు: అమెరికా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం

## భారత్ టెట్ కంపెనీలపై ప్రభావం చూపే అవకాశం: యుఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ హెచ్చరిక



**వాషింగ్టన్, ఫిబ్రవరి 6:** అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఒకముప్పుగా పరిణమించిందని, ఈ టెక్నాలజీ వినియోగంపై రెగ్యు లేటర్లు నిఘాను కఠినతరం చేస్తున్నారని యుఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ వెల్లడించారు. సెనెట్ బ్యాంకింగ్ కమిటీ ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఫైనాన్షియల్ స్టెబిలిటీ ఓవర్‌సైట్ కౌన్సిల్ (ఎఫ్ ఎస్ఓసి) 2025 వార్షిక నివేదికలో ఏఐని నాలుగు ప్రధాన దృష్టి సారించాల్సిన అం శాల్లో ఒకటిగా చేర్చినట్లు బెస్సెంట్ తెలిపారు. "ఆర్థిక స్థిర త్వాన్ని బలో పేతం చేసేందుకు ఏఐని బాధ్యతాయుతంగా వినియోగించడానికి కౌన్సిల్ ప్రాధాన్యత ఇస్తోంది. ఏఐ అనేది ఒక గొప్ప సాధనం, కానీ అదే సమ యంలో ప్రభుత్వ, ప్రభుత్వేతర శక్తుల ద్వారా ప్రమాదకరంగా కూడా మా రగలదు" అని ఆయన హెచ్చరించారు. ఫ్రాడ్ గుర్తింపు, రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి వాటిలో ఏఐ వినియోగం పెరుగుతోందని చెప్పారు. పెరుగుతున్న ముప్పులను పర్యవేక్షించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వాములతో పాటు అంతర్జాతీయ సంస్థలతో కలిసి ఎఫ్ఎస్ఓసి పని చేస్తోందని బెస్సెంట్ వివ రించారు. ఏఐతో పాటు సైబర్ సెక్యూరిటీ కూడా ఆర్థిక సంస్థలకు, కీలక మౌలిక సదు పాయాలకు పెను సవాల్‌గా మారిందని పేర్కొన్నారు. ఈ విచారణలో రిపబ్లికన్లు ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతించగా, డెమొక్రాట్లు మాత్రం తగిన రక్షణ చర్యలు లేకుం డా ఆర్థిక ఆవిష్కరణలు ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్‌లో బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు రుణాల జారీ, కస్టమర్ సర్వీస్ కోసం ఏఐని వేగంగా వినియో గిస్తున్న తరుణంలో అమెరికా రెగ్యులేటరీ సంకేతాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈపరిణామాలు సరిహద్దు కార్యకలా పా లున్న భారత టెక్ కంపెనీలు, ఆర్థిక సంస్థలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps